ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ సోమవారం 18-03-2024 సంపుటి: 17 సంచిక: 08 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

నేడు జగిత్యాలలో ప్రధాని మోదీ సభ..

1,600 మంది పోలీసుల బందోబస్తు

జగిత్యాలలో ప్రధాని నరేంద్ర మోదీ సభకు సర్వం సన్నద్ధమైంది. ప్రధాని టూర్ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే రెండు రోజుల నుంచి పోలీస్ పహారాలో జగిత్యాల మిగతా 2లో..

కేజ్రీవాల్‌కు 9వసారి సమన్లు

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కష్టాలు ఆగడం లేదు. ఢిల్లీలోని ఆరోపించిన మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి మనీలాండరింగ్ కేసులో ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు నుండి శనివారం నాడు ఆయనకు ఉపశమనం లభించింది. అదే సమయంలో ఇప్పుడు మరోసారి మిగతా 2లో..

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

గేట్లు ఓపెన్ చేశా..

ఇన్నాళ్లు సీఎంగా చూశారు.. ఇవాల్టి నుంచి పీసీసీ చీఫ్ గా నేనేంటో చూస్తారు..!

- దూలం లెక్క పెరగడం కాదు..
- దూడకు ఉన్నంత బుద్ధి అయినా ఉండాలి
- ఫోన్ ట్యాపింగ్ పై ఈటెల విచారణకు ఆదేశాలు ఇవ్వాలి
- చిల్లర మల్లరా ఆరోపణలుతో సరికాదు
- మీ మోడీ నే కదా ప్రభుత్వంలో ఉన్నది
- మాకు ఫోన్ లు ట్యాపింగ్ చేయాల్సిన అవసరం లేదు
- ఆర్ఎస్ మీద నాకు గౌరవం ఉంది
- కేసీఆర్ గంజాయి మొక్కలు నాటారు..
- గంజాయి మొక్కలను పీకి పడేస్తా: సిఎం రేవంత్ రెడ్డి

ఇన్నాళ్లు సీఎం గా చూశారూ.. ఇవాల్టి నుండి పీసీసీ చీఫ్‌గా నేనేం చేస్తానో చుస్తారు అంటూ సిఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. పీసీసీ చీఫ్ గా పని మొదలు పెట్టిన.. గంటలో మీకు సమాచారం వస్తుందని హెచ్చరించారు. పేపర్లు అమ్ముకున్నప్పుడు మాకేం సంబంధం అన్నాడు.. ఉద్యోగాలు ఇస్తే.. మేమే ఇచ్చాం అంటున్నాడు హరీష్..దూలం లెక్క పెరగడం కాదు.. దూడకు ఉన్నంత బుద్ధి అయినా ఉండాలని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ పై ఈటెల విచారణకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. చిల్లర మల్లరా ఆరోపణలుతో సరికాదన్నారు. మీ మోడీ నే కదా ప్రభుత్వంలో ఉన్నది.. విచారణ చేయించండన్నారు. మాకు ఫోన్ లు ట్యాపింగ్ చేయాల్సిన అవసరం లేదన్నారు. ఆర్ఎస్ మీద నాకు గౌరవం ఉందని అన్నారు. ఉద్యోగంలో ఉంటే ప్రవీణ్ డీజీపీ అయ్యేవారు%్రా% టీఎస్పీఎస్సీ చైర్మన్ పదవిని ప్రవీణ్‌కు ఆఫర్ చేశా.. కానీ ఆయన ఒప్పుకోలేదన్నారు. ఆయన కేసీఆర్ తో మిగతా స్టేట్ రౌండప్ లో

ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కావాలి

ప్రధాని మోదీ పిలుపు

ప్రజల సంక్షేమం, అభివృద్ధే మా అజెండా

టీడీపీ అధినేత చంద్రబాబు

ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కావాలని ప్రధాని మోదీ పిలుపినిచ్చారు. చిలుకలూరిపేట ప్రజాగళం సభలో పాల్గొన్న ప్రధాని నా ఆంధ్ర కుటుంబ సభ్యులందరికీ నమస్కారం అంటూ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. శనివారం ఎన్నికల శంఖారావం మోగిందని.. ఆ తర్వాత తను పాల్గొంటున్న మొదటి సభ ఇదేనని మోదీ పేర్కొన్నారు. దేశంలో ఎన్డీఏకు 400 సీట్లు వస్తాయని.. ఏపీలో కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కావాలని తెలిపారు. అభివృద్ధి చెందిన ఏపీ కావాలంటే ఎన్డీఏ గెలవాలని ప్రధాని మోదీ అన్నారు. ప్రాంతీయ ఆకాంక్షలు, జాతీయ ప్రగతి రెండూ అవసరమని.. ఈ రెండింటినీ ఎన్డీఏ సమన్వయం చేస్తుందనో పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ రాత్రింబవళ్లు పని చేస్తున్నారని మోదీ అన్నారు.ఎన్డీఏ సర్కారు పేదల గురించి

మిగతా 2లో..

పార్లమెంట్ ఎన్నికల వేళ బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

కాంగ్రెస్ లో చేరిన చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి

చేవెళ్ల మార్చి 17(ప్రజా జ్యోతి):

పార్లమెంట్ ఎన్నికల సమయంలో చేవెళ్ల టిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. చేవెళ్ల పార్లమెంట్ సిట్టింగ్ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఇంచార్జ్ హిమదాసు మున్షీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి రంజిత్ రెడ్డిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రంజిత్ రెడ్డి పేరు వినిపిస్తుంది. పార్లమెంట్ ఎంపీ స్థానం కొరకు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరాలని ప్రజలు అనుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఇప్పటికే చాలామంది టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కానీ ఎక్కడో కరీంనగర్ నుంచి పార్టీలో చేరిన రంజిత్ రెడ్డిని కెసిఆర్ చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని ఇచ్చి గెలిపించిన పార్టీకి రాజీనామా చేయడంతో టిఆర్ఎస్ కార్యకర్తలు రంజిత్ రెడ్డి పై ధ్వజమెత్తారు. పదవి వ్యామోహంతో కాంగ్రెస్ పార్టీలో చేరాలని రంజిత్ రెడ్డి పై సేటైర్లు వేస్తున్నారు.

మేము "శక్తి"కి వ్యతిరేకంగా పోరాడుతున్నాం

రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

ముంబై వేదికగా ఇండియా కూటమి బలప్రదర్శన ముగింపు సభకు హాజరైన కీలక నేతలు

భారత్ జోడో న్యాయ్ యాత్ర ముగింపు సభ ముంబైలో జరిగింది. లోక్‌సభ ఎన్నికల ముందు ఇండియా కూటమి నేతలు బలప్రదర్శనకు వేదికగా నిలిచింది. ముంబైలోని శివాజీ పార్కులో ఈ సమావేశం జరిగింది. మల్లికార్జున ఖర్గే, శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే, తేజస్వీ యాదవ్, మెహబూబా ముఫ్తీ, స్టాలిన్, ఫరూఖ్ అబ్దుల్లా వంటి నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "హిందూ మతంలో 'శక్తి' అనే పదం ఉంటుంది. మేము ఒక శక్తికి వ్యతిరేకంగా పోరాడుతున్నాము. ప్రశ్న ఏంటంటే, ఆ శక్తి ఏమిటి. ఈవీఎంలలో రాజు ఆత్మ ఉంది. ఇది నిజం. దేశంలోని ప్రతి సంస్థలో ఈడీ, సీబీఐ, ఐటీ డిపార్ట్‌మెంట్లలో రాజుగారి ఆత్మ ఉంది. మహారాష్ట్రకు చెందిన ఓ సీనియర్ నాయకుడు కాంగ్రెస్‌ని వీడి మా అమ్మవద్ద ఏడ్చాడు. వారి పేరు నేను చెప్పదలుచుకోలేదు. సోనియాజీ, ఈ శక్తితో పోరాడే శక్తి నాకు లేనందుకు సిగ్గుపడుతున్నాను. నేను జైలుకు వెళ్లడం ఇష్టం లేదు. ఇలా వందలాది మంది భయపడ్డారు" అని అన్నారు.రాహుల్ గాంధీ తర్వాత కాంగ్రెస్ మిగతా 2లో..

పార్లమెంటు ఎన్నికలవేళ బిఆర్ఎస్ ఖాళీ!

బిఆర్ఎస్ నుండి బిజెపి కాంగ్రెస్లోకి వలస పోతున్న నాయకులు

- పీసీసీ అధ్యక్షునిగా ఇప్పటినుండి గేట్లు తెరుస్తాను అని సీఎం ప్రకటన
- మరింత మంది భారీ సంఖ్యలో కాంగ్రెస్లోకి వలస బాట పట్టనున్న బీ ఆర్ఎస్, బిజెపి నాయకులు
- పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు రాని బిఆర్ ఎస్ నాయకులు
- ఎమ్మెల్సీ కవిత అరెస్టుతో తీవ్ర చిక్కుల్లో పడ్డ బీ ఆర్ఎస్ పార్టీ

పార్లమెంటు ఎన్నికలకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించింది. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయింది. రాష్ట్రంలో నాలుగో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రధాన పార్టీలో నుండి నాయకులు, ప్రజాప్రతినిధులు ఒక పార్టీ నుండి మరొక పార్టీకి వలస బాట పడుతున్నారు. అందులో ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమైన ప్రతిపక్ష పార్టీ అయినా బీ ఆర్ఎస్ నుండి భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు నాయకులు జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ లోకి వలస పోతున్నారు. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలు టిఆర్ఎస్ నుండి బిజేపీలోకి బిజెపి నుండి బీ ఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి టిక్కెట్ల కోసం ఆశిస్తూ వస్తున్నారు. ప్రధానంగా బీ ఆర్ఎస్ నుండి ఎక్కువ సంఖ్యలో కాంగ్రెస్లోకి వలస వెళ్తున్నారు.

ఉత్తర తెలంగాణ బ్యూరో చీఫ్
బందెల రాజశేఖర్
ప్రజా జ్యోతి, మార్చి 17

ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత ఆదివారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు నేను ముఖ్యమంత్రిగా వ్యవహరించాను ఈరోజు నుండి పీసీసీ అధ్యక్షునిగా ఎన్నికల్లో పాల్గొంటాను కాంగ్రెస్ గేట్లు తెరుస్తాను అని ప్రకటన చేశారు. దీంతో ఇటు టిఆర్ఎస్ నుండిగాని బిజెపి నుండిగాని పెద్ద సంఖ్యలో కాంగ్రెస్లోకి వలస వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో నాయకులు వలస పోతుండడంతో టిఆర్ఎస్ ఖాళీ అయ్యే అవకాశం కనిపిస్తుంది. ఇదే నేపథ్యంలో ఇటీవల 15 తారీకున టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కామ్ లో అరెస్టు కావడంతో గతంలో ఎన్నడు లేని విధంగా బి ఆర్ ఎస్ గడ్డు పరిస్థితిని మిగతా 2లో..

నేటినుండి తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలు

తెలుగు రాష్ట్రాల్లో నేటినుండి పదో తరగతి 2024 పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో టెన్త్ పరీక్షలు కొనసాగనున్నాయి. ఏడు సబ్జెక్ట్‌లకు టెన్త్ పరీక్షలు జరుగుతాయి. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3,473 ఎగ్జామ్ సెంటర్లను విద్యాశాఖ సిద్ధం చేసింది. ప్రధాన పరీక్షలు 28వ తేదీతో ముగియనుండగా.. మిగతా రెండు రోజులు ఓరియంటల్, ఒకేషనల్ పరీక్షలు జరుగుతాయి. ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి 12.45 వరకు పరీక్షలు జరపనున్నారు. పేపర్ లీకేజీ వంటి అవాంచిత సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఇన్విజలేటర్లతోపాటు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు కూడా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తీసుకురాకుండా నిషేధించారు. 130 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలకు 7, 25,620 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

మిగతా 2లో..

అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం ఎన్నికల కౌంటింగ్ తేదీ మార్పు

అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో ఎన్నికల కౌంటింగ్ తేదీని మారుస్తూ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రెండు రాష్ట్రాల్లో జూన్ 2న కౌంటింగ్ నిర్వహిస్తామని ఈసీ వెల్లడించింది. శనివారం విడుదల చేసిన షెడ్యూల్‌లో తొలుత జూన్ 4న కౌంటింగ్ ఉండగా.. ఆ రాష్ట్రాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు కౌంటింగ్ తేదీని మారుస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 19న

మిగతా 2లో..

నేను అధికారంలోకి రాకపోతే దేశంలో రక్తపాతం మొదలవుతుంది

డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తనని అధ్యక్షుడిగా గెలిపించకపోతే రక్తపాతం మొదలవుతుందని అన్నారు. అయితే ఈ ఎన్నికల్లో అమెరికా అధ్యక్ష పీఠం కోసం జో బైడెన్‌తో పోటీకి డొనాల్డ్ ట్రంప్ సిద్ధమయ్యారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రస్తుతం దేశంలో బైడెన్ అనుసరిస్తున్న విధానాలను విమర్శించారు. వచ్చే నవంబర్ 5న అమెరికాలో జరగబోయే ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయనని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. తాను తిరిగి అమెరికా అధ్యక్ష పీఠంలోకి

మిగతా 2లో..

ఎమ్మెల్సీ కవితను కలిసిన కేటీఆర్, హరీశ్‌రావు

ఈడీ కార్యాలయంలో కవిత మొదటి రోజు విచారణ పూర్తి

ఈడీ అరెస్ట్‌ను ఛాలెంజ్ చేస్తూ సుప్రీంలో కవిత భర్త పిటిషన్

దిల్లీ: దిల్లీలోని ఈడీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కవితను భర్త అనిల్‌తో పాటు భారాస ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు కలిశారు. ఆమె అరెస్ట్‌ను సవాల్ చేస్తూ అనిల్ సోమవారం సుప్రీంకోర్టులో పిటిషన్ వేయనున్నట్టు సమాచారం. దిల్లీ మద్యం కేసులో శుక్రవారం అరెస్ట్ అయిన భారాస ఎమ్మెల్సీ కవితకు రౌజ్‌ఎవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఈనెల 23వరకు ఈడీ కస్టడీ విధించిన విషయం తెలిసిందే. ఢిల్లీ ఈడీ కార్యాలయంలో కవిత మొదటి రోజు విచారణ పూర్తి అయింది. విచారణ సందర్భంగా ఈడీ అధికారులు వీడియో రికార్డింగ్ చేశారు. మరోవైపు.. తొలిరోజు కవితపై ఈడీ ప్రశ్నల వర్షం మిగతా స్టేట్ రౌండప్ లో

పది సంవత్సరాలు కేసీఆర్ చేతిలో తెలంగాణ బంది

కేసీఆర్ అరాచకాలకు తెలంగాణ సమాజం ఇబ్బంది పడింది

కవిత అరెస్టుతో భాజపాకు సంబంధం లేదు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు

భాజపాలో చేరిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ భాజపాలో చేరారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆయనకు కాషాయ కండువా కప్పి ఆహ్వానించారు.భారాస వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రమేశ్.. శనివారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. భారాసను వీడనున్నారనే మిగతా స్టేట్ రౌండప్ లో

సంపాదకీయం

భరోసా సైతం కల్పించకపోవడం అన్యాయం

ఎన్నికల్లో హామీలు ఇవ్వడం..గెలిచిన తరవాత నాలుక మడతేయడం నాయకులకు అలవాటుగా మారింది. రైతుల ఆదాయం రెండింతలు చేస్తామన్న మోడీ హామీ పదేళ్లయినా నెరవేరలేదు. నిజానికి దేశంలో పుష్కలంగా నీటివనరులు, సారవంతమైన భూములు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకునే ఇంజనీరింగ్ నైపుణ్యాలను పాలకులు ప్రదర్శించడం లేదు. నదీజలాలు సముద్రం పాలుకాకుండా...ఏటా వరదలతో అతలాకుతలం కాకుండా...ఆనకట్టలు కట్టాలన్న స్పృహలేకుండా పోతోంది. డబ్బుల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు పనికారాకుండా పోతున్నాయి. నదుల అనుసంధానం అన్న మాటే మోడీ ఎత్తడం లేదు. దేశంలో అన్నిరకాల పంటలకు అనువైన నేలలు ఉన్నా, సమగ్ర పంటల విధానం రావడం లేదు. దీంతో రైతులకు పంటలను పండించడం ఎంత కష్టంగా మారిందో..అమ్ముకోవడం అంతకుమించిన భారంగా మారుతోంది. పంటల కొనుగోళ్లు,బీమాల విషయంలో ప్రభుత్వాలు స్పష్టమైన జాతీయ విధానాల ను అవలంబించడం లేదు. దీంతో పంటలు చేతికి వచ్చినప్పుడు ధరలు లేక పోవడం..పంటలు నష్టపోయి నప్పుడు బీమా సొమ్ము అందక పోవడం షరామామూలుగా మారింది. ప్రధానంగా వాణిజ్యపంటల విషయంలో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. దీనిని సవాల్‌గా తీసుకుని రైతులకు అండగా నిలవాల్సిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా సరైన బీమా విధానం లేదు. ఉన్నా రైతులకు అవగాహన లేదు. దీనిని జాతీయ విధానంగా తీసుకుని రవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా పంటలు నష్టపోతున్నరైతులకు సరైన బీమా సౌకర్యం అందడం లేదు. గ్రామాల వారీగా కాకుండా పంట వారీగా బీమా సౌకర్యం రావాల్సి ఉంది. వ్యవసాయం చుక్కాని లేని నావలా తయారవగా వాణిజ్య పంటల సాగు జూదాన్ని తలదన్నింది. మునుపటి ఏడాది మిర్చికి కాస్త రేటు పడటంతో ఖరీఫ్‌లో రైతులు అటు మళ్లారు. రికార్డు స్థాయిలో ఎపిలో లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఎకరానికి రూ.లక్ష పెట్టుబడి అయింది. కౌలు రైతులకైతే లక్షన్నర. పెట్టుబడులు పూర్తిగా నష్టపోయిన రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో మిర్చికి తామర తెగులు పలు రాష్ట్రాల్లో వ్యాపించినందున జాతీయ విపత్తుగా ప్రకటించి సాయం చేయాల్సిన కేంద్రం చేతు లెత్తేసింది. రాష్ట్రం కేంద్రాన్ని నిలదీయకుండా లేఖలతో సరిపెట్టింది. వీరిద్దరి మధ్య రైతులు సమిధలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వమైనా మిర్చి రైతులను ఆదుకుందా అంటే అదీ లేదు. అధ్యయన కమిటీల పేరుతో కాలక్షేపం చేసింది. అలాగే గతంలో వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు స్వల్ప విస్తీర్ణానికి పదో పరకో ఇచ్చి చేతులు దులిపేసుకుంది. ఎంత మందికి ఎంత మొత్తంలో ఎప్పటికి ఇన్సూరెన్స్ వస్తుందో పెద్ద పజిల్‌గామారింది. ఒక వైపు అంతుబట్టని తెగుళ్లు, వైరస్‌లు ఇంకో వైపు నకిలీ, కల్తీ విత్తనాల కారణంగా విపరీతంగా నష్ట పోతున్నారు. వీటిని తట్టుకోలేని రైతులు ఉసురు తీసుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆదుకోవడానికి సమగ్ర పంటల బీమా ఉండాల్సిందే. రైతులు ఏ రకంగా పంటలు నష్టపోయినా అండగా ఉండేలా బీమా సౌకర్యం రావాల్సి ఉంది.పట్టెడన్నం పెట్టే రైతులు తమకు చిన్నబాధ వచ్చినా తట్టుకోలేని దైన్య స్థితిలో ఉన్నారు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పత్తి,మిర్చి పంటలతో పాటు,పసుసు రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రధానంగా మిర్చి రైతులు తెగుళ్ల కారణంగా లక్షలాది రూపాయాల నస్టాన్ని మూటగట్టుకున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో సాగయ్యే రెండు ప్రధాన వాణిజ్య పంటలు మిరప, పత్తి రైతాంగం ఆసాంతం పెట్టిన పెట్టుబడులు కోల్పోయి ప్రభుత్వ పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. మిర్చికి ఇటీవల రికార్డు ధరలు పెరిగాయి. కానీ ధరలు పలికిన సమయానికి మిర్చి బాగా దెబ్బతింటోంది. ఎపిలో ఎప్పటి నష్టాలకు అప్పుడే పరిహారం అంటున్న సర్కారు మిర్చి, పత్తి విషయంలో నాన్చుడు దారి పట్టి రైతులను క్షోభకు గురి చేస్తోంది. తామర తెగులు సోకి మిర్చి, నకిలీ విత్తనాల వలన పత్తికి నష్టం వాటిల్లగా, ఈ నష్టాలకు ప్రభుత్వ పూచీ ఏమిటో ఇప్పటికైతే స్పష్టత లేదు. వివిధ కారణాలతో పంట నష్ట పోయిన రైతులకు తక్షణం పరిహారం అందించి ఆసరా కల్పించాల్సిన సర్కారే సాకులు చెప్పి పరిహాసం ఆడటం అమానవీయం. పరిహారంపై రైతులకు కనీసం భరోసా సైతం కల్పించకపోవడం అన్యాయం. ప్రభుత్వ తీరుపై ఆగ్రహించిన మిర్చి, పత్తి రైతులు రోడ్డెక్కుతున్నారు. పత్తి రైతుల గోడు చెప్పనలవి కాదు. నకిలీ, కల్తీ, నాసిరకం విత్తనాల వలన పంట నష్టపో యిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించేందుకు 2011లో ప్రభుత్వం ఇచ్చిన జీవో పైనా ఇలాగే కంపెనీలు కోర్టుకెళ్లాయి. ఇక్కడా ప్రభుత్వ స్పందన లేదు. దాంతో ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా ఉందనే భావన కలుగుతోంది. గతంలోనూ నకిలీ మిర్చి నారు, మిర్చి విత్తనాలతో రైతులు నష్టపోయారు. ఇంతా జరుగుతున్నా ఆర్‌బికెలు, గ్రామ సచివాలయాలు, ఇంటెలిజెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖలు ఏం చేస్తున్నాయో తెలీదు. నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. నష్టపోయిన మిర్చి, పత్తి రైతులను సత్వరం ఆదుకోవాలి. వారికి జాతీయస్థాయిలో పంటల బీమాను తీసుకుని రావాలి. అప్పుడే వారికి న్యాయం జరుగుతుంది. ఈ వైపుగా ఆలోచనలు చేసి సమగ్ర పంటల బీమా అమల్లోకి తీసుకుని రావాల్సి ఉంది. అలాగే నకిలీ విత్తనాలు అంటగట్టే వ్యాపారులపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి.

నేను అధికారంలోకి రాకపోతే దేశంలో రక్తపాతం మొదలవుతుంది

మొదటిపేజీ తరువాయి..

రాకపోతే దేశంలో రక్తపాతం మొదలయ్యే అవకాశం ఉందని ఒహైయోలో జరిగిన ఎన్నికల ర్యాలీలో వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో తాను గెలవకపోతే.. బహుశా అమెరికాలో ఇవే చివరి ఎన్నికలు అవుతాయన్నారు. ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ అనుసరిస్తున్న విధానాలను ఆయన తీవ్రంగా విమర్శించారు. మెక్సికోలో వైనా ప్రభుత్వం కార్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలనుంటుందని అది సరికాదని విమర్శించారు. తాను అధికారంలోకి రాగానే అక్కడ ఉత్పత్తి అయ్యే కార్లను దేశంలో విక్రయించడానికి అనుమతులు రద్దు చేస్తానని, వాటిపై 100 శాతం దిగుమతి సుంకాలు విధిస్తాని తెలిపారు. ప్రస్తుతం బైడెన్ అనుసరిస్తున్న వాహన పరిశ్రమను లక్ష్యంగా చేసుకుని ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. గత అధ్యక్ష ఎన్నికల సమయంలో క్యాపిటల్ హిల్‌పై దాడి ఘటనలో అరెస్టై బందీలుగా ఉన్నవారిని ట్రంప్ దేశభక్తులుగా అభివర్ణించారు. అయితే ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత ఎదురైంది. దీంతో ఆయన ఎన్నికల ప్రచార బృందం అధికార ప్రతినిధి కారోలిన్ లీవిట్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. బైడెన్ అనుసరిస్తున్న విధానాల వల్ల అమెరికా వాహన పరిశ్రమలో 'ఆర్థిక రక్తపాతం' మొదలవుతుందనే కోణంలో ఆయన ఈ వ్యాఖ్యలపై చేశారని తెలిపింది. దీన్ని బైడెన్ ప్రచార బృందం తప్పుబట్టింది. గతంలో ఘోర ఓటమి చవిచూసిన ట్రంప్ ఈ ఎన్నికల్లో రాజకీయ హింసకు ప్రేరేపించేలా మాట్లాడుతున్నారని ఆరోపించింది. ట్రంప్ కు మరోసారి ఓటమి తప్పదని వెల్లడించింది.ట్రంప్ హయాంలో పెన్స్ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన కీలక నేత మైక్ పెన్స్ అతనికి షాక్ ఇచ్చారు. ట్రంప్ అభర్థిత్వానికి తాను మద్దతివ్వడం లేదని తెలిపారు. గతంలో ట్రంప్ అధికారంలో ఉన్నప్పుడు అనేక సార్లు పార్టీ విధానాలకు విరుద్ధంగా ప్రవర్తించారని వెల్లడించారు. తాను ఉపాధ్యక్షుడిగా ఉన్నప్పుడు ప్రలోబాలకు లొంగకుండా పనిచేశానని.. ట్రంప్ కి తనకు మధ్య చాలా వ్యత్యాసం ఉందన్నారు.

పార్లమెంటు ఎన్నికలవేళ బిఆర్ఎస్ ఖాళీ!

మొదటిపేజీ తరువాయి..

ఎదుర్కొంటుంది. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు కనీసం ముఖ్య నాయకులు ఎవరు ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది.

జంపు జిలానీలు..

పార్లమెంటు ఎన్నికలు వస్తున్న తరుణంలో టిక్కెట్లు ఆశించిన వారు వివిధ పార్టీల నుండి ముఖ్యంగా ప్రధాన పార్టీలైన టిఆర్ఎస్ బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి ఒక పార్టీ నుండి మరొక పార్టీలోకి నాయకులు జంప్ అవుతున్నారు. అందులో ప్రధానంగా టిఆర్ఎస్ నుండి ఇప్పటికే ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు పి రాములు, బీబీ పటేల్ టిఆర్ఎస్ లోకి వెళ్లిపోయారు. బిజెపికి చెందిన ముఖ్యమైన నాయకులు మాజీ ఎంపీ టిక్కెట్టు ఆశించి బంగపడి జితేందర్ రెడ్డి కాంగ్రెస్ లోకి వెళ్లిపోయారు. రాష్ట్రంలో సంచలనంగా మారిన బీఎస్పీ నుండి మొదటగా పొత్తు కోసం టిఆర్ఎస్ తో కలిసిన బీ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ లోకి వెళ్తున్నట్టు ప్రకటించారు. బీ ఆర్ఎస్, బిజెపి నుండి ముఖ్యమైన నాయకులు కాంగ్రెస్లోకి వస్తున్నారు. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో పార్లమెంటు ఎన్నికల వాతావరణం వేడెక్కింది.

బీ ఆర్ఎస్ ఖాళీ..

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ అయినా బీ ఆర్ఎస్ ఖాళీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఇతర పార్టీలోకి వలస పోతున్నారు. ఎక్కువ సంఖ్యలో కాంగ్రెస్లోకి వలస బాట పట్టారు. బీ ఆర్ఎస్ కు చెందిన మొదటగా పెద్ద పెల్లి సిట్టింగ్ ఎమ్మెల్యే బోర్లకుంట వెంకటేష్ నేతతో మొదలై ఖమ్మం జిల్లాకు చెందిన ఒకే ఒక టిఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ఇప్పటికే కాంగ్రెస్లోకి చేరగా, వరంగల్ లో సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, హైదరాబాద్ కు చెందిన బీ ఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పార్టీలో చేరేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అంతకన్నా ముందే ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఆయన భార్య జెడ్పి చైర్మన్ సునీత రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తోపాటు డిప్యూటీ మేయర్ కాంగ్రెస్ లో ఇప్పటికే చేరిపోగా ప్రస్తుతం ప్రస్తుత మేయర్, డిప్యూటీ పేర్లు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి చర్చించారు. సిర్పూర్ కాగజ్నగర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఆయన సోదరుడు వైస్ జెడ్పీ చైర్మన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పార్టీ కండువా కప్పుకునేందుకు సిద్ధం చేసుకున్నారు. గత వారం రోజుల క్రితం మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆయన కొడుకు కలిసి కాంగ్రెస్లో చేరేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకునే ప్రయత్నం చేయగా అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరక నిరాకరించడంతో ఆయనకు అతి సన్నితంగా ఉండే కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను కలిసి కాంగ్రెస్లో కలిసేందుకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీతో చర్చలు జరుపుతున్నారు . ఇప్పటికే సగం మంది ముఖ్య నాయకులు సిట్టింగ్ ఎంపీలు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ బిజెపిలోకి వలస పోవడంతో బీ ఆర్ఎస్ సగం ఖాళీ అయింది.

పీసీసీ అధ్యక్షునిగా పార్టీ గేట్లు తెరుస్తా సీఎం ప్రకటనతో మరింత వలస బాట

కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయడంతో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన చేపట్టిన 100 రోజుల పాలనలో ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి పనులు చేసిన పనులపై ప్రకటించగా ఇదే తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామని ప్రతిపక్ష పార్టీ అయినా టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు దీటుగా ఇప్పటివరకు నేను ఒక ముఖ్యమంత్రిగా పని చేశానని ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది కాబట్టి ఈ ఎన్నికల్లో పిసిసి అధ్యక్షుడిగా ప్రచారం చేస్తానని ప్రకటించారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు వలసలను ప్రోత్సహించలేని ఈ ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరుస్తామని ఇకనుండి టిఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి ఎంతమంది కాంగ్రెస్లోకి వలస వస్తారు మీరే చూడండి ప్రకటించారు. దీంతో ఇప్పటికే సగం ఖాళీ అయిన బీ ఆర్ఎస్ పార్టీ మరోవైపు బిజెపి పార్టీలో ఆందోళన మొదలైంది. ఇదే జరుగుతే గనుక ప్రధాన ప్రతిపక్షమైన బీ ఆర్ఎస్ ఖాళీ అయ్యే అవకాశం కనిపిస్తుంది.బీ ఆర్ఎస్ లో పార్లమెంటు ఎన్నికల పోటీకి ముందుకు రాని నాయకులు

బీ ఆర్ఎస్ పార్టీ గతంలో ఎన్నడు లేని విధంగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంది. ప్రధానంగా ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ నుండి పోటీ చేసేందుకు ముఖ్యమైన నాయకులు ఎవరూ ముందుకు రావడం లేదు. బీ ఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలు ఉండగా ఇప్పటివరకు కేవలం 9 మందిని మాత్రమే ప్రకటించారు. ఇదే నేపథ్యంలో ఆయన కూతురు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కాం కేసులో అరెస్టు కావడం ఆ పార్టీ మరింత చిక్కుల్లో పడింది. ఈ నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికలు పోటీ చేసేందుకు నాయకులు ఎవరు ముందుకు రాకపోవడంతో పాటు ఉన్న కాస్త ముఖ్యమైన నాయకులైన ఎమ్మెల్యేలు సిట్టింగ్ ఎంపీలతో సహా కాంగ్రెస్ లోకి బిజెపిలోకి వలస పోవడం ఆ పార్టీ పరిస్థితి మరింత గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంది.

ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కావాలి

మొదటిపేజీ తరువాయి..

ఆలోచిస్తుందని, పేదల కోసం పని చేస్తుందని మోదీ స్పష్టం చేశారు. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కారు వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఏపీకి 10 లక్షల ఇళ్లు ఇచ్చామని గుర్తుచేశారు. పల్నాడు జిల్లాలో 5 వేల ఇళ్లు ఇచ్చామని తెలిపారు. అటు జలజీవన్ మిషన్ కింద కోటి ఇళ్లకు నీరు ఇచ్చామని, ఆయుష్మాన్ భారత్‌తో ఏపీలో కోటీ 25 లక్షల మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధితో పల్నాడు ప్రజలకు రూ. 700 కోట్లిచ్చామని తెలిపారు. ఏపీని ఎడ్యూకేషన్ హబ్‌గా మార్చామని ప్రధాని మోదీ తెలిపారు. తిరుపతిలో ఐఐటీ, ఐఐఎస్ఈఆర్ నిర్మించామన్నారు.

విశాఖపట్నంలో ఐఐఎం, ఐఐపీఈ ఏర్పాటు చేశామని మోదీ పేర్కొన్నారు. తెలుగు వారికి కాంగ్రెస్ పార్టీ అవమానం చేస్తేనే తెలుగుదేశం పార్టీ పుట్టిందని మోదీ అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా రూ.100 వెండి నాణెం విడుదల చేశామని పేర్కొన్నారు. తెలుగువారి ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు ఎన్డీఏ ప్రభుత్వం భారతరత్న ఇచ్చిందని అన్నారు. ఇక ఏపీలో వైసీపీకి చమరగీతం పాడాల్సిందేనని అన్నారు. ఏపీ మంత్రులు అక్రమాల్లో, అవినీతి చేయడంలో ఒకరినొకరు మించిపోతున్నారని అన్నారు. వైసీపీ, కాంగ్రెస్ ఒక్కటేనని అందుకే ఎన్డీఏకి ఓటు వెయ్యాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని రావణకాష్ఠం చేసిన జగన్ మోహన్ రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమేయాలని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.ప్రజాగళం సభలో ప్రసంగించిన పవన్ కళ్యాణ్ ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వాన్ని స్థాపించనున్నట్లు తెలిపారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఉన్నాయిని.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తీరుతాం అని పేర్కొన్నారు. ఇక ఏపీ సీఎం జగన్‌పై విమర్శల వర్షం గుప్పించారు. సీఎం జగన్ ఒక సారా వ్యాపారి అని అన్నారు. ఏపీకి రావాల్సిన కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయని వాపోయారు.అమర్ రాజా, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఏపీ నుంచి వెళ్లిపోయాయని తెలిపారు. అమరావతికి అండగా ఉంటానని చెప్పడానికే ప్రధాని మోదీ వచ్చారని జనసేనాని పేర్కొన్నారు. అమరావతి దేదీప్యమానంగా వెలగబోతోందని పవన్ తెలిపారు. ఏపీలో గెలుపు ఎన్డీయేదేనని ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు పేర్కన్నారు. కూటమికి మోడీ అండ ఉందన్నారు. మోడీ క్రమశిక్షణను చూసి అందరూ నేర్చుకోవాలన్నారు. మూడు పార్టీల జెండాలు వేరు కానీ, మా అజెండా ఒకటేనన్నారు. ఏపీ కోసం మూడు పార్టీలు జట్టు కట్టాయన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే మా అజెండా అని పేర్కొన్నారు. ఇది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సభ అని ఆయన తెలిపారు. మోడీ అంటే భవిష్యత్, మోడీ అంటే ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసమని వెల్లడించారు. మోడీ భారత దేశాన్ని విశ్వ గురుగా మారుస్తున్నారన్నారు. ఎన్నో పథకాలతో ప్రధాని మోడీ సంక్షేమం అందించారని చంద్రబాబు తెలిపారు. మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటివి చేస్తున్నారని చెప్పారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అనే లక్ష్యంతో మోడీ పని చేస్తున్నారన్నారు. ప్రపంచంలో భారత్‌ను బలమైన ఆర్థిక శక్తిగా మార్చారన్నారు.వికసిత్ భారత్ మోడీ కల.. వికసిత్ ఏపీ మనందరి కల కావాలని చంద్రబాబు అన్నారు. దేశాభివృద్ధికి కృషి చేస్తున్న మోడీకి మేం అండగా ఉంటామన్నారు. దేశాన్ని జీరో పావర్టీ నేషన్‌గా చేయడం మోడీ వల్లే సాధ్యమన్నారు. 2014-19 మధ్య కాలంలో ఏపీలో 11 కేంద్ర సంస్థలను తెచ్చామన్నారు. మోడీ చేతుల మీదుగా రాజధాని శంకుస్థాపన జరిగిందన్నారు. ఐదేళ్లల్లో ప్రజల జీవితాల్లో ఆనందమే లేదన్నారు. గంజాయి సరఫరా, వినియోగం పెరిగిందని విమర్శించారు. విధ్వంసమే జగన్ విధానంగా ఉందని విమర్శించారు.

ఏపీ పోలీస్ శాఖను జేబు సంస్థగా మార్చుకున్నారని ఆరోపించారు. ఇద్దరు చెల్లెళ్లను కూడా జగన్ మోసం చేశారని ఆరోపణలు చేశారు. వైసీపీ పునాదులు రక్తంతో తడిచాయని.. జగనుకు ఓటేయొద్దని జగన్ చెల్లెళ్లే చెప్పారన్నారు. బ్యాడ్ గవర్నెన్స్ వల్ల ఏపీ నష్టపోయిందన్నారు. లిక్కర్ ఆదాయాన్ని తాకట్టు పెట్టారని, ప్రభుత్వ ఆస్తులని తాకట్టు పెట్టేశారని.. ప్రధాని దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. కేంద్రంలో ఎన్డీఏకు 400ం స్థానాలు రావడం ఖాయమన్నారు. ఏపీలో 25 ఎంపీ స్థానాలను గెలవాలని.. గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

మేము "శక్తి"కి వ్యతిరేకంగా పోరాడుతున్నాం

మొదటిపేజీ తరువాయి..

చీఫ్ మల్లికార్జున ఖర్గే మాట్లాడారు. రాహుల్ గాంధీ చెప్పినట్లు శక్తి, మోడీజీకి ఆర్ఎస్ఎస్, మనువాదం రూపంలో ఉందని నేను చెబుతున్నానని, ఈ శక్తిని ఉపయోగించ మనల్ని కొట్టాలని చూస్తున్నారని ఖర్గే అన్నారు. వారు(బీజేపీ) ప్రతీ సారి 400 సీట్లు ఇవ్వాలని అడుగుతున్నారని, కర్ణాటకలో ఓ ఎంపీ తమకు మూడోంతుల మెజారిటీ ఇవ్వాలని కోరుతున్నారని, వారు దేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు కోరుతున్నారని, వారు దేశాన్ని రక్షించేందుకు కాదని, పేదలకు వ్యతిరేకండా, అంబేద్కర్ రాజ్యాంగాన్ని కతం చేసేందుకు బీజేపీ చూస్తోదని ఆయన విమర్శించారు.

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రెండో రోజు ఇండియా కూటమి బలప్రదర్శన నిర్వహించింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 'భారత్ జోడో న్యాయ యాత్ర' ముంబైలో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. 63 రోజుల పాటు జరిగిన ఈ యాత్ర ముగింపు వేడుకలు ముంబైలోని శివాజీ పార్క్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి

తేజస్వీ యాదవ్, ఎంకే స్టాలిన్, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్, ప్రియాంక గాంధీ వాద్రా, ఉద్ధవ్ థాకరే, మెహబూబా ముఫ్తీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు హాజరయ్యారు. ఎన్నికల తేదీలు వచ్చాయి, మేమంతా రాహుల్ గాంధీ ఆహ్వానం మేరు ముంబై వచ్చామని తేజస్వీ యాదవ్ అన్నారు. రాజ్యాంగాన్ని మర్చేందుకు బీజేపీ 400కు పైగా లోక్ సభ స్థానాలను గెలుస్తామని మాట్లాడుతుందని, రాహుల్ గాంధీలో 'గాంధీ' పేరుకు బీజేపీ భయపడుతోందని జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ అన్నారు. ఇండియా కూటమి పోరాటం ప్రధాని మోడీ, అమిత్ షాలపై కాదని వారి ద్వేషభావజాలానికి వ్యతిరేకమని తేజస్వీ యాదవ్ అన్నారు. మహాత్మా గాంధీ ముంబై నుంచి 'క్విట్ ఇండియా' పిలుపునిచ్చారని, కాబట్టి ఇండియా కూటమి నాయకులు ముంబై నుంచి బీజేపీని అధికారం నుంచి గద్దె దించాలని శరత్ పవార్ పిలుపునిచ్చారు. ప్రజలంతా ఏకమైతే నియంతృత్వం అంతమవుతుందని ఉద్ధవ్ ఠాక్రే అన్నారు. ప్రజలు మీ ఓట్లను కాపాడుకోవాలి, ఎందుకంటే ఈవీఎం యంత్రం దొంగ, కూటమి అధికారంలోకి వస్తుంది, ఈ యంత్రం పని ముగుస్తుందని, ఎన్నికల సంఘం స్వతంత్రమవుతుందని ఫరూఖ్ అబ్దుల్లా అన్నారు.

కేజ్రీవాల్‌కు 9వసారి సమన్లు

మొదటిపేజీ తరువాయి..

ఆయన పై కొత్త కేసు తెరకెక్కిందన్న టాక్ బయటికి వస్తోంది. వాటర్ బోర్డు కేసులో కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు పంపిందని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది. మద్యం కుంభకోణం కేసులో ఆయనకు 9వ సమన్లు పంపారు. దీని ప్రకారం మార్చి 21వ తేదీ గురువారం నాడు కేజ్రీవాల్‌ను ఈడీ ప్రశ్నించడానికి పిలిచింది. ఎన్నికల ప్రకటన వెలువడిన మూడు గంటల తర్వాతే తనకు సమన్లు పంపినట్లు ఆప్ నేత అతిషి తెలిపారు. సీబీఐ, ఈడీలు మోడీ గూండాలుగా మారాయి. మోడీ గూండాలు ఒక్కొక్కరుగా విపక్ష నేతలను టార్గెట్ చేస్తున్నారు.లోక్‌సభ ఎన్నికలకు ముందు సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై ఈడీ కొత్త కేసు నమోదు చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడమే ఈడీ లక్ష్యమని ఆ పార్టీ చెబుతోంది. ఇంతకు ముందు కూడా ఆమ్ ఆద్మీ పార్టీ తన కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకే ఈడీ పనిచేస్తోందని చాలాసార్లు చెప్పింది. ఆమె తన అధికారాలను దుర్వినియోగం చేస్తోంది. మార్చి 16, శనివారం రూస్ అవెన్యూ కోర్టు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు రూ. 5,000 పూచీకత్తు, రూ. లక్ష వ్యక్తిగత బాండ్‌పై బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో ఈడీ తరపున హాజరుకావాలని గతంలో కేజ్రీవాల్‌కు 8 సార్లు సమన్లు జారీ చేసినా ఒక్కసారి కూడా హాజరుకాలేదు. మద్యం కుంభకోణం కేసులో ఆయన తొలిసారిగా కోర్టుకు హాజరయ్యారు.కేజ్రీవాల్‌ను రూస్ అవెన్యూ కోర్టుకు హాజరైన సందర్భంగా బీజేపీ నేత బన్సూరీ స్వరాజ్ టార్గెట్ చేశారు. మేజిస్ట్రేట్ ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు కోర్టు నిరాకరించిందని తెలిపారు. ఇప్పుడు సీఎం ఈడీ ఎదుట హాజరుకావాల్సి ఉంటుంది. సమన్ల నుండి కేజ్రీవాల్ పారిపోతున్నారని దేశంలోని న్యాయస్థానాలు కూడా అర్థం చేసుకున్నాయని ఆయన అన్నారు. ఢిల్లీలో మద్యం కుంభకోణం పెద్ద కుంభకోణమని, దీనిపై ఈడీ విచారణ జరుపుతోందని కేంద్ర మంత్రి వీకే సింగ్ అన్నారు. నిజానిజాలు బయటకు వచ్చే వరకు ఈ వ్యవహారం పరిష్కారం కాదన్నారు.

నేడు జగిత్యాలలో ప్రధాని మోదీ సభ..

మొదటిపేజీ తరువాయి..

ఉండగా, సభా ఏర్పాట్లకు సంబంధించి ఎంపీ అరవింద్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. మరోవైపు రేపటి మోదీ సభలో ఏం మాట్లాడబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. పార్లమెంట్ ఎన్నిక

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతిఒక్కరు సహకరించాలి

ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ప్రతి ఒక్కరు తూచా తప్ప కుండా పాటించాలి

ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యా దుల కోసం 24 గంటలు 1950 టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ఏర్పాటు

సి విజిల్ యాప్ ద్వారా ఎన్నిక ల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చు

జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పి గౌస్ అ లాం

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 17, (ప్రజాజ్యోతి)

వచ్చే పార్లమెంటు ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని, ఎ న్నికల ప్రవర్తనా నియమావళి ని ప్రతి ఒక్కరు తూచా తప్ప కుండా పాటించాలని, జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాజ ర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన సం దర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం జిల్లా పా లనాధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పి గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ శ్యామలా దేవిలతో కల సి నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాజర్షి షా మాట్లాడు తూ భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధార ణ పార్లమెంట్ ఎన్నికలను సజా వుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికా రి కోరారు. భారత ఎన్నికల కమిషన్ పా ర్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుద ల చేసిందని, ఎన్నికలకు సం బంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుం దని, ఏప్రిల్ 26 వరకు నామినే షన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వర కు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుం దని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో త మ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేనివారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ కేం ద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నా మని, అవసరమైన మేర బ్యాలె ట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నా యని అన్నారు. ఎన్నికల కమి షన్ సాధారణ ఎన్నికల షెడ్యూ ల్ ప్రకటించిన నాటి నుండి జి ల్లాలో ఎన్నికల ప్రవర్తన నియ మావళి వర్తిస్తుందని అన్నారు.

మతం, కులం, ప్రాంతంపై విద్వే షాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్ల ను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, త ప్పుడు ప్రచారాలు చేయడం పై చట్టప్రకారం చర్యలు తీసుకోవ డం జరుగుతుందని కలెక్టర్ పే ర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతు లు అందిస్తామని, ముందు ఎవ రు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశా లు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పో లింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవ ర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరిం చేందుకు జిల్లాలో ఎం.సి.సి, సర్వేలెన్స్ బృందాలను, ఫ్లై యింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందా లను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యా దులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యా ప్ ద్వారా చేయవచ్చని అన్నా రు. జిల్లా కలెక్టరేట్ లో ఫిర్యా దులు స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి -విజల్ యాప్‌లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువు లోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారని అన్నారు.

రాజకీయ పార్టీలకు సంబంధిం చిన వాల్ రైటిం గ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభు త్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాం డ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రై వేట్ స్థలాలలో 72 గంటల వ్య వధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయం లో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చే యమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని ఆ న్నారు. ఎన్నికల ప్రవర్తన నియ మావ ళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతి నిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహ కరించాలని కోరారు. ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ప్రకటిం చిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగు తుందని తెలిపారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్ట మైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అవసరమై న మేర 6 చెక్ పోస్టులు ఏర్పా టు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపా రు. ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు అవ సరమైన చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లే కుండా 50 వేలకు మించి నగ దు తో ప్రయాణి ంచవద్దని, ప్రతి రోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చే సే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తా మని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు.

ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్

పరిచయ వేదిక సమావేశానికి హాజరైన అదిలాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గెడం నగేష్

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 17, (ప్రజాజ్యోతి)

ప్రపంచ దేశాల్లో బారత దేశం కీర్తి ప్రతిష్టలు తె చ్చిపెట్టిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిం దని, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ కూడా బారతీయ జనతా పార్టీ మాత్రమే నని ఆదిలాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి గోడం నగేష్ అన్నారు. ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో ముందుకు వెళ్లాలని ఆయన కార్యకర్తలకు పిలుపుని చ్చారు .గుడిహత్నూర్ మండలంలోని శివ కళ్యాణ మండపలో ఏర్పాటుచేసిన సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోడం నగేష్ కి ఘన స్వాగతం పలికి శాలువతో స న్మానించిన అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ అనంతరం మండ లంలోని నాయకులను నగేష్ కి పరిచయం చేశారు. జిల్లా అధ్య క్షులు బ్రహ్మానందం మాట్లాడు తూ వచ్చే పార్లమెంట్ ఎన్నిక లలో ప్రతి ఒక్కరూ కష్టపడి మోదీ కి అదిలాబాద్ పార్లమెం ట్ స్థానాన్ని బహుమతిగా ఇ వ్వాలని, మన పార్లమెంట్ అభ్యర్థి గోడం నగేష్ కి భారీ మె జారిటీతో గెలిపించాలని, మన మందరం కలిసి పనిచేసి ఈ విజ యాన్ని ప్రతి ఒక్కరూ గు ర్తుండేలా చేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో జిల్లానాయకులు,మండలనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్‌కు కంది ఘణ స్వాగతం

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 17, (ప్రజాజ్యోతి)

ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఆదివాసీ కోఆర్డినేటర్‌గా నియమితులైన సెడ్మకె ఆనందరావుకు అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జి కంది శ్రీ నివాస రెడ్డి శుభాకాంక్షలు తెలి పారు. పట్టణంలోని ప్రజా సేవా భవన్ కు వచ్చిన ఆయనకు సాదర స్వాగతం పలికి శాలు వా కప్పి పూల బొకేతో సత్క రించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయా నికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రె స్ మహిళా అధ్యక్షురాలు మం చికట్ల ఆశమ్మ, గిమ్మ సంతోష్, డేరా కృష్ణారెడ్డి ,అడ్వకేట్ అఫ్రో జ్,యాల్ల పోతారెడ్డి,మోరేష్, లక్ష్మి, నల్వాల సుమ, సోనియా, మంథని తదితరులు పా ల్గొన్నారు.

కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి జోరుగా వలసలు

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 17, (ప్రజాజ్యోతి)

పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఊ పం దుకుంటున్నాయి. ఆదిలాబాద్ నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఇతర పార్టీల కు చెందిన నాయకులు కార్యకర్త లు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో పార్టీ లో చేరుతున్నారు. ఆదివారం ఆయన క్యాంప్ కార్యాలయం,ప్రజా సేవ భవన్ అభిమానులతో సందడిగా మారింది. పట్టణంలోని 27వ వార్డ్ కోలిపూర్ కాలనీ నుండి బీఆర్ఎస్ కు చెందిన ఓరగంటి రవి తో పాటు భారీ సంఖ్యలో అదే పార్టీకి చెందిన కాలనీ యు వకులు కంది శ్రీనివాస రెడ్డి సవక్షంలో కాంగ్రెస్ పార్టీలో చే రారు. వారందరికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆ హ్వానించారు. వచ్చేపార్లమెంట్ ఎన్నికలలో ఆదిలాబాద్ కాంగ్రె స్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధి క మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న గ్యారెంటీ హామీలతో పేదలకు ఎంతో లబ్ది జరుగుతోందన్నారు. ప్రతీ ఇంటి కీ సంక్షేమ పథకాల గురించి తె లియ చెప్పి రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో సత్తాచాటాలని, అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేలా నా యకులు, కార్యకర్తలు పట్టుదలగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ప్రతిరోజు జరుగుతున్న చేరికలతో పార్టీ మరింత బలోపేతమవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా మహి ళా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, ఖయ్యూమ్, బాయిన్ వార్ గంగా రెడ్డి, సిం గిరెడ్డి రామ్ రెడ్డి, నాగర్కర్ శంకర్, యాల్ల పోతారెడ్డి, తు మ్మల చందు, కందుల సుకేందర్, మోరేష్, పోతరాజు సంతోష్ పలువురు కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అజ్మేర కవిత శంకర్ ల కుమారుని వివాహానికిహాజరైన అంబేద్కర్ సంఘం నాయకులు

నిర్మల్ మార్చ్ 17 (ప్రజాజ్యోతి)



నిర్మల్ జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజు అజ్మేరా కవితా శంకర్ ల కుమారుడు ఉదయ్ కిరణ్ నిహారిక ల వివాహానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి మరియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరోళ్ల పురుషోత్తం లు వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు ఈ వివాహ వేడుకలో ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ ప్రకాష్ రాథోడ్. లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు రోహిదాస్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

బిజెపి అభ్యర్థి నగేష్‌కు ఘన స్వాగతం

ఇచ్చోడ రూరల్ మార్చి 17, (ప్రజాజ్యోతి)

మా గ్రామానికి ఎప్పుడెప్పుడు వస్తాడు అని ఎదురుచూస్తున్న ఇచ్చోడ మండలంలోని నర్సా పూర్ గ్రామ ప్రజలు ఆదివారం నిర్వహించిన సామూహిక వివా హ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజె పి ఆదిలాబాద్ పార్లమెంట్ అ భ్యర్థి గోడం నగేష్ కు ఘన స్వాగతం పలికారు. ఆ గ్రామ స్తులు బాజా భజంత్రులతో నృత్యాలు చేస్తూ గ్రామ పొలి మేర నుండి ఘన స్వాగతం ప లికారు. నగేష్ తో పాటు బోథ్ నియోజకవర్గంలోని సీనియర్ బిజెపి నాయకులు, అభిమాను లు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పాల్సిందే

కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసి సిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి
ఆర్మూర్ రైల్వే లైన్ రిలేదీక్షల వి రమణ

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 17, (ప్రజాజ్యోతి)

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ని యంతృత్వ ధోరణి అవలంబి స్తోందని, వచ్చే పార్లమెంట్ ఎ న్నికల్లో తగిన రీతిలో బుద్ధి చె ప్పాలని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి హాజర య్యారు. శిబిరంలో దీక్షా పరుల కు నిమ్మ రసం ఇచ్చి ఈ దీక్షల ను విరమింజేశారు. ఇటీవల ప్ర ధాని నరేంద్ర మోడీ జిల్లా పర్య టనకు వచ్చి ఆదిలాబాద్ అభి వృద్ధి కోసం ఏం ప్రకటించారం టూ భోజారెడ్డి నిలదీశారు. కేవ లం మతతత్వ రాజకీయాలు చేయడం తప్పా బీజేపీకి ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఏమాత్ర మూ పట్టదని మండిపడ్డారు. స్వయంగా ఆ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీలు ఆర్మూర్-ఆదిలాబాద్ రైల్వే లైన్‌తోపాటు సీసీఐ ఫ్యాక్ట రీ పునరుద్ధరణ అంశాలను బహిరంగ సభవేదిక సాక్షిగా పీఎం మోడీ దృష్టికి తీసుకెళితే ఆయన మాట్లాడకుండా మౌ నం గా వెళ్లిపోయారన్నారు. కనీసం వాటి ఊసే ఎత్తలేదని అన్నారు. కేవలం రాజకీయ వి మర్శలకే పరిమితమయ్యా ర న్నారు. ఇటువంటి పార్టీని రా బోయే ఎన్నికల్లో ఓడించి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. అ టు ఎన్నికల కోడ్ నేపథ్యంలోనే ఈ రిలే దీక్షలను తాత్కాలికం గా విరమణ చేస్తున్నా మని, ఎన్నికలు పూర్తవగానే మళ్లీ యథావిధిగా చేపడతామని రైల్వే లైన్ సాధన సమితి చైర్మన్ సిర్ర దేవేందర్, ప్రధాన కార్యదర్శి ని మ్మల నరేందర్ తెలిపారు. రేప టి నుండి ప్రతి గడపకు వెళ్లి బీ జేపీ చేసిన మోసాలను ప్రజల కు వివరిస్తామని, ఎన్నికల్లో ఓ టు వేయకుండా వారిని చైతన్య పరుస్తామని చెప్పారు. అబ్ కీ బార్ మోడీ సర్కార్ నై అంటూ నినాదాన్ని ఎత్తుకుంటా మన్నా రు. ఇన్నిరోజులు దీక్షలకు సహ కరించిన ప్రతి ఒక్కరికీ పేరు పే రునా ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. కా ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనా యకులు బాయిన్‌వార్ గంగారె డ్డి, మహ్మద్ రఫిక్ తోపాటు రైల్వేలైన్ సాధన సమితి సభ్యు లు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన పలువురు నాయకులు

రామకృష్ణాపూర్, మార్చి 17, (ప్రజాజ్యోతి):

మంచిర్యాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి సమక్షంలో శ్రీరాంపూర్, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ నుండి టీబిజికేస్ నాయకులు చాట్ల అశోక్ (టీబిజికేస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి), కట్ట ఈశ్వర్ చారి (బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి), జీడి ప్రభాకర్, కుమార స్వామి, పలువురు యువకులు ఆదివారం బీజేపీ పార్టీ లో చేరడం జరిగింది. వారికి బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నూర్ అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు వేములఅశోక్, మందమర్రి రూరల్ అధ్యక్షులు సుంకరి రాజేందర్, వైద్య శ్రీనివాస్, ఠాకూర్ ధన్సింగ్, బంగారు వేణుగోపాల్, కళ్యాణపు రమేష్. మాసు సత్యనారాయణ, బంగారి ప్రసాద్, ఓరుగంటి సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగేష్ కు దీవెనలు అందిస్తున్న రిటైర్మెంట్ ఉద్యోగులు

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 17, (ప్రజా జ్యోతి)

ఇటీవలే బిఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపిలో చేరిన అనతి కాలంలోనే ఆది లాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గా టికెట్టు కరారు కా వడం వల్ల గోడం నగేష్ ను ప ఎవురు రిటైర్మెంట్ ఉద్యోగులు, వివిధ కుల సంఘాల నాయకు లు అభినందించారు. మీ గెలుపు ఖాయం అంటూ శుభాభి నం దనలు తెలుపుతున్నారు. రిటైర్మెంట్ తహశీల్దారు కోవ మ నోహర్, రిజిస్ట్రారు సత్యనారాయణ, రీ.వార్డెన్ మనోహర్, లు అదిలాబాద్ లోక సభ్ నియో జకవర్గం ఎంపీ అ భ్యర్థి గోడం నగేష్ ని వారి నివాసం లో కలసి శాలువాతో సత్క రిం చి అభినందనలు తెలిపారు.

నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

అలంపూర్ (ప్రజా జ్యోతి) మార్చి 17:

ఈ రోజు (18-03-2024) నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల విద్యాధికారి ఆర్.అశోక్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు మండలంలో మొత్తం 311 మంది విద్యార్థులు హాజరు కానునట్లు తెలిపారు. ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి, మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు కొనగుతాయి. విద్యార్థులు ఉదయం 8 గంటల 30 నిమిషాలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి.మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.పట్టణంలోని జెడ్పి హెచ్ఎస్ హరిజనవాడలో 170 మంది విద్యార్థులు, పరీక్షా కేంద్రం సిఎస్ గా వై.హేమలత, డిపార్ట్మెంట్ అధికారిగా బి.వేణుగోపాల్ విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ న్యూ ప్లాట్సలో 141 మంది విద్యార్థులు, పరీక్ష కేంద్రం సిఎస్ గా వి.మధు, డిపార్ట్మెంట్ అధికారిగా బి.వెంకట నాయుడు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాల్లో 21 మంది ఇన్విజిలేటర్లు పాల్గొంటున్నట్లు ఎంఈఓ ఆర్.అశోక్ కుమార్ తెలిపారు.

బోయ సవారన్న కనపడటం లేదు

-నాన్న నువ్వు ఎక్కడున్నా మన ఇంటికి చేరుకోవాలి

మానవపాడు, (ప్రజా జ్యోతి) మార్చి 17. జోగులాంబ గద్వాల జిల్లా

అలంపూర్ నియోజకవర్గం.. ఉండవెల్లి మండలం చిన్న అందాలపాడు గ్రా మానికి చెందిన బోయ నారాయణ (55) శుక్రవారం 15-03-2024 నుండి..ఇంటి నుండి మూడు గంటలకు ఎవరికి చెప్పకుండా బయటకి వెళ్లడం జరిగిందని.. ఇతను ఎవరికైనా కనిపిస్తే మాకు సమాచారం ఇవ్వగలరని కుమారుడు బోయ నరేష్ ఆదివారం మీడియాకు తెలిపారు.. ఇట్టి వ్యక్తి ఎవరైనా ఎక్కడైనా చూసిన మా ఫోన్ 6304918960 కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నాడు. ఇట్టి విషయంపై ఉండవెల్లి స్థానిక పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేయించడం జరిగిందని తెలిపారు.. మరియు నరేష్ కుటుంబ సభ్యులు నాన్న నువ్వు ఎక్కడున్నా త్వరగా మన ఇంటికి రావాలని కోరుతున్నాం.

టెన్త్ క్లాస్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ద బెస్ట్

ప్రజాజ్యోతి యజమాన్యం



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)మార్చి 17:

తెలంగాణ స్టేట్ అంతట టెన్త్ క్లాస్ పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థి మీ యొక్క ఎగ్జామ్స్ సెంటర్లకు సమయానికి వెళ్లి ఎలాంటి టెన్షన్లు, ఇబ్బందులు. లేకుండా ప్రశాంతమైనటువంటి మనసుపెట్టి మీ యొక్క జీవితానికి ఇది మొదటి మెట్టుగా భావించి ముందుకు వెళ్లాలంటే ఎగ్జామ్లు మంచిగా రాయాలని ప్రతి విద్యార్థికి పేరుపేరునా ఆల్ ద బెస్ట్ తెలియజేసిన ప్రజాజ్యోతి యజమాన్యం ఎండి,బిక్షపతి రెడ్డి, సీఈవో, శ్రీనివాసరెడ్డి, ఎడిటర్ ,శ్రీనివాసరెడ్డి,గద్వాల్ స్టాఫ్ రిపోర్టర్ భీమ రాయుడు, ఆలంపూర్ కాంసెన్సీ రిపోర్టర్ గోపాల్,మానవపాడు మండలం అశోక్,అల్లంపూర్ మండల్ ఆశన్న,రాజోలు మండలం ఆనందు,

కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి : సి పి యం పార్టీ

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి17:

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని దేశాయిపల్లి లో సీపీఎం గ్రామ శాఖ అధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు రాసే విధ్యార్థుల కు ప్యాడ్ లు పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సి పి ఎం జిల్లా నాయకులు అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ మన గ్రామ విద్యార్థులు పదవ తరగతి లో కష్ట పడి చదివి పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. మీరు భవిష్యత్ లో ఓక లక్ష్యాన్ని నిర్దేశించుకోని లక్ష్య సాధన దిశగా వెళ్ళాలని కొరారు.మన గ్రామ విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించి మన గ్రామ ప్రతిష్టను జిల్లా రాష్ట్ర స్థాయిలో నిలపాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అంజప్ప, భాస్కర్ రెడ్డి, రాములు, హాన్మంతు, గోవిందు, నవీన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లివర్ ప్రాబ్లంతో అల్లాడుతున్న బాలుడు

దాతలు ఆదుకోవాలంటున్న తండ్రి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 17:

అందరికీ చేతులు జోడించి వేడుకుంటున్నాను మా ఊరు గోపాల్ దిన్నే గ్రామము ఇటిక్యాల మండలం,జోగులాంబ గద్వాల్ జిల్లా నాకు నాలుగు సంవత్సరాల క్రితం పెళ్లయింది. గతంలో కూతురు పుట్టి లీవర్ ఫెయిల్ ప్రాబ్లంతో చనిపోయింది,మరల నాకు కుమారుడు పుట్టాడు మా బాబుకి ఇప్పుడు సంవత్సరం మూడు నెలలు ,బాబు కి కూడా లివర్ ఫెలుర్ అని హైదరాబాద్ ఫేస్ హాస్పిటల్ డాక్టర్స్ తెలిపారు.బాబుకి లివర్ అనేది పెరుగుతూ ఉంటుంది లివర్ పెరగడం వల్ల బాబుకి షుగర్ లెవెల్ పడిపోతూ ఉంది షుగర్ లెవెల్ పడిపోవడం వల్ల బాబు స్పృహ

లేకుండా పడిపోతూ ఉంటాడు,రోజుకు రెండు మూడు సార్లు అలా అవుతూనే ఉంటుంది లివర్ మార్పిడి చేస్తే బ్రతికే అవకాశం ఉంది లేకపోతే కష్టం అని తెలిపారు,ఇంతకుముందు కూడా నా కూతురికి చాలామంది సహాయం చేసినారు కానీ ఏ మాత్రం ప్రయోజనం లేకపాయ,కానీ మల్ల నా కుమారుడు నా కూతురు లాగానే అయితదేమో అని ఆవేదన, బాధ ,నాకు నా కుటుంబానికి



ఉంది.నా కుమారుని ఆపరేషన్ కు 15లక్షలు అవుతుంది అని తెలిపారు,ఒక తండ్రిగా నా కుమారుని బ్రతికించోకోవలని నేను చెయ్యని ప్రయత్నం అంటూ లేదు నా కుమారునికి నా వంతు సహాయం చేశాను కానీ నా చేతిలో ఖర్చులకు కూడా లేని పరిస్థితి ఉంది, నాకు ఆస్తులు ఏమి లేవు దయచేసి నా కొడుకు కి ఆపరేషన్ ఖర్చుల కొరకు ఎవరైనా దాతలు ముందుకు వచ్చిసహాయం చేయగలరని మిమ్మల్ని చేతులు జోడించి నా కొడుకుని బ్రతికించగలరని వేడుకుంటున్నాను??నా ఫోన్ పే నంబర్ గూగుల్ పే నంబర్ 9000877030 నా బ్యాంక్ అకౌంట్ నంబర్ 36693428010 హరిజన మల్దకంటి.

దళిత కుటుంబానికి ఆదుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్: మార్చి 17(ప్రజాజ్యోతి):

శ్రీరంగపూర్ మండలం జానంపేట గ్రామానికి చెందిన పేద దళిత కుటుంబానికి చెందిన ఈరపాగ నాగరాజు తండ్రి పేరు మీద ఉన్న ఏకర సాగు భూమితో వారితో జీవనాధారం పొందుతున్నారు. అతనికి ఉన్న ఏకరా పొలంలో ఐదు గుంటల భూమి (సర్వే నం.39/ /1.) గ్రామానికి చెందిన రాఘవ రెడ్డి పేరు మీద ధరణి లో నమోదు అయిందనీ నాగరాజు పేర్కొన్నారు. ఐదు గుంటల భూమిని తన పేరు మీద మార్చుకోవడానికి అధికారుల చుట్టూ నాయకుల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయిం దనీ తెలిపారు. చివరకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని కలసి తమ దీనస్థితి వివరించగా స్పందించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన సొంత డబ్బులు 70వేలు ఇచ్చి ఐదు గుంటల భూమిని ఖరీదు చేసి దళిత కుటుంబానికి అందించారు. ఐదు గుంటల భూమి ధరణిలో తమ పేరిట చేసుకున్న యువకుడు తన తండ్రి నాగేశ్వర రావుతో వనపర్తి లోనీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో ఆదివారం వారు కలిసి కన్నీటితో కృతజ్ఞతలు తెలిపారు. నాగేశ్వర రావు మాట్లాడుతూ.. సొంత అన్న తమ్ములు కూడా సహాయం చేయని ఈ రోజులలో మమ్మలని ఆదుకొన్న నిరంజన్ రెడ్డికి జీవితాంతం ఋణపడి ఉంటామని వారు అన్నారు. మాజీ మంత్రి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, సూర్యవంశం గిరి, జోహేబ్, చిట్యాల రాము, మండ్ల కురుమూర్తి ఉన్నారు.

బీజేపీ మహిళా మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షురాలిగా అశ్విని రాధమ్మ

నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు డి. నారాయణ.

వనపర్తి టౌన్: మార్చి 17(ప్రజా జ్యోతి):

పెద్దమందడి గ్రామానికి చెందిన అశ్విని రాధమ్మ భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా ప్రారంభించి రెండు పర్యాయాలుగా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ ఆదివారం వనపర్తి బీజేపీ జిల్లా కార్యాలయంలో మహిళా మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అశ్విని రాధమ్మ మాట్లాడుతూ.. బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా నన్ను ఎంపిక చేసిన జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్, బి.శ్రీశైలం, జ్యోతి రమణ లకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షురాలుగా పార్టీ విస్తరణకై నిరంతరం శ్రమించి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర సహ కోశాధికారి జ్యోతి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, బండారు కుమారస్వామి, ఏ సీతారాములు, ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారి భాసెట్టి శీను, పార్లమెంట్ కో కన్వీనర్ ప్రవీణ్, మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు కల్పన, జిల్లా కార్యదర్శులు చిత్తారి ప్రభాకర్, ముప్పూరు చెన్నయ్య, బోయెల్ల రాము, మహిళా మోర్చా నాయకురాలు కవిత, సరోజ, జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్ తో ట్రాన్స్ఫార్మర్స్ మరమ్మత్తు కార్మికుడు మృతి

పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి టౌన్: మార్చి 17 (ప్రజాజ్యోతి):

వనపర్తి పట్టణం 16 వార్డు కు చెందిన ఖలీల్ వనపర్తి పట్టణ శివారు లోని విద్యుత్ ఉప కేంద్రాల్లో ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతులు చేసే విభాగంలో గత కొంతకాలంగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సెలవు దినం కావడంతో లైన్మెన్ అనిల్ వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ఒక రైతు ట్రాన్స్ఫార్మర్ పనిచేయడం లేదని బాగు చేయాలని ఖలీల్ ను తీసుకువెళ్లాడు. ట్రాన్స్ఫార్మర్స్ మరమ్మత్తు చేయడానికి వెళ్లిన ఖలీల్ కరెంట్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మృతదేహం జిల్లా ఆస్పత్రికి చేరు కున్నదని తెలుసుకొని వెంటనే జిల్లా ఆస్పత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి జరిగిన కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఖలీల్ కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున అందజేయాల్సిన సహాయ సహకరాలు పూర్తిస్థాయిలో అందించాలని అధికారులకు సూచించారు. మృతుడి కుటుంబానికి తను ఎల్లవేళల అండగా ఉంటారని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. వనపర్తి పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి

- వాల్మీకి బోయ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి

వినతిపత్రం అందజేసిన వాల్మీకి బోయలు

వనపర్తి టౌన్: మార్చి 17(ప్రజాజ్యోతి):

వాల్మీకి బోయ ఫెడరేషన్ ఏర్పాటు చేసి, బోయల ను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఉమ్మల్ల రాములు పేర్కొన్నారు. ఆది వారం వాల్మీకి బోయిలను ఎస్టీ జాబితాలో చేర్చా లని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి వాల్మీకి ఫెడరేషన్ గురించి వాల్మీకుల ఎస్టీ జాబితా చేర్చే విషయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాటాడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల పైచిలుకు బోయలున్నారని, వాల్మీకి బోయలు వెనుకబడి ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన 16 కార్పొరేషన్ ఫెడరేషన్ ప్రకటించిందని, దాంట్లో వాల్మీకి బోయల పేరు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు 2009 సంవత్సరంలో వాల్మీకి ఫెడరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఫెడరేషన్ ఎత్తేశారని, మొన్న తీసుకున్న క్యాబినెట్ నిర్ణయంలో వాల్మీకి ఫెడరేషన్ లేకపోవడం చాలా బాధ కలిగించిందని, వాల్మీకి బోయలను గత ప్రభుత్వంలో కెసిఆర్ మాకు ఎస్టీ హోదా ఖచ్చితంగా కల్పిస్తామని మమ్ములను నట్టేట ముంచారని విమరిస్తించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు రఘుపతి నాయుడు, గొంది నాగార్జున, నరసింహనాయుడు, చిన్న అంజి, సురేష్, శివయ్య నాయుడు, వెంకటేష్, రామచంద్రయ్య, యశ్వంత్, వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితునికి కుటుంబనికి ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి17:

నారాయణపేట జిల్లా మాద్దూర్ మండల ంలోని చేన్వార్ గ్రామంలో గురు వారం గొల్ల అశోక్ మాన స్తపనికి గూరై మార నించాడు స్నేహితు నికి కుటుంబనికి బటసాలుగా తోటి స్నేహితునికి నిల్చరు. 25000 రూ పాయలు భర్య ఆశమ్మకు అంద జేశారు వారు -2007-2008 సంవ త్సరంలో పదవ తరగతి భూనీడు జిల్లా పరిషత్ ఉన్నాత పాఠశాలలో అంద రం కలిసి చదువుకున్నాం అన్ని అన్నారు ఈ కార్యక్రమంలో భూనీడు జిల్లా పరిషత్ పాఠశాలలో 2007-2008 లో చదువుకున్నా పదవ తరగతి విద్యార్థులు.

ప్రజాజ్యోతి ఎఫెక్ట్ న్యూస్

మద్దూర్ లో మురికి నీరుని తొలగించిన అధికారులు

మద్దూర్ సాయిబాబా కాలనీలో మురికి నీరు సమస్యను తీర్చిన అధికారులు

ప్రజాజ్యోతిలో ఈనెల 10 తేదీన ప్రచురించిన వార్తకు స్పందించిన అధికారులు

ప్రజాజ్యోతి యజమాన్యానికి మండల అధికారులకు ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి17:

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
11 Mar 2024 - Page 3

మద్దూర్ సాయిబాబా కాలనీలో మురికి నీరు

- పట్టించుకోని అధికారులు
- ఆయా అధికారులు స్పందించి మురికి నీటి సమస్య తీర్చాలని కాలనీవాసుల ఆవేదన

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి10:నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో ని సాయిబాబా మరియు వివిధ కాలనీలో మురికినీరు నుంచి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు తలెత్తుతున్నాయని ఆయా కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు, పాలకులు డ్రైనేజీని అసంపూర్తిగా నిర్మించడం వలన ఈ మురికి నీరు ఆగి తీవ్ర అనారోగ్యానికి ప్రజలు గురవుతున్నారు. సాయిబాబాకాలనీ వాసి చెన్నప్ప మాట్లాడుతూ మురికి నీటితో దుర్వాసన,దోమలతో చాలా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు.అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలు ఇలాగే కొనసాగితే మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు. జిల్లా అధికారులు, స్పందించి ఇక్కడ ఉన్న మురికినీటి లేకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలోని సాయిబాబా మరియు వివిధ కాలనీలో మురికినీరు నుంచి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు తలెత్తుతున్నాయని ఈ నెల తేదీ10నా ప్రజాజ్యోతి పేపర్ లో వచ్చిన వార్తకు అధికార యంత్రాంగం స్పందించి ఆదివారం రోజు పనులు మొదలుపెట్టారు.అధికారులు,పాలకులు అసంపూర్తి ఉన్న డ్రైనేజిని పూర్తి చేస్తున్నారు. అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రజల సమస్యలను ధైర్యంగా ప్రజాజ్యోతి పేపర్ లో ప్రచురిస్తున్న ప్రజా జ్యోతి యజమాన్యానికి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. అదేవి ధంగా వార్తకు స్పందించి సమస్యను తీరుస్తున్న మద్దూర్ మండల ఎంపీ డీవో జయారాములుకు మరియు వివిధ శాఖ అధికారులకు ప్రజాప్రతి నిధులకు మద్దూర్ సాయిబాబా కాలనీ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

రాబోయే ఎన్నికల్లో కమల వికాసమే మోడీ ధ్యేయం

* పార్లమెంట్ ప్రభారీ వెంకట్ నారాయణ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి 17(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ సమావేశం స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంటు ప్రబారి నూకల వెంకట్ నారాయణరెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కమల వికాసమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని అభ్యర్థి గెలుపు కోసం ప్రతి బూతు లో ప్రతి ఇంటి వరకు ప్రచారం నిర్వహించాలనిఅన్నారు.పన్నా ప్రముఖులను వెంటనే నియమించాలని కార్యకర్తలకు సూచించారు అలాగే ఈరోజు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలిస్తే మనకు అధిక నిధులు వస్తాయని దాని ద్వారా మహబూబాబాద్ పార్లమెంట్ అభివృద్ధి చెందుతుందనిఅన్నారు. దేశంలో నరేంద్ర మోడీ 400 సీట్ల కంటే ఎక్కువ సీట్లతో గెలిచి మూడో సారి ప్రధానమంత్రి అవుతారని భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలబెడతారని ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు అసెంబ్లీ ప్రబారి చింతలపూడి భాస్కర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి పార్లమెంట్ కన్వీనర్ ముసుగు శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్ కో కన్వీనర్ సింగారపు సతీష్ దేవేందర్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామచంద్రరావు రాచకొండ కొమురయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాధవ పెద్ది శశివార్ధనరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ధార ఇందు భారతి అసెంబ్లీ కన్వీనర్ వేముల కొమ్మాల్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్ తోట సంపత్ జిల్లా కార్యదర్శి రామడుగు వెంకట చారి చిట్టిమల్ల శ్రీను ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నాగమణి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి మారగని రాజు గౌడ్ గుండెబోయిన మల్లేష్ పంజాల దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొమరవెల్లి మల్లన్నకు మొక్కలు సమర్పించిన

* బొడ్డుపల్లి కుటుంబ సభ్యులు

మహబూబాబాద్జిల్లా ప్రతినిధి మార్చి17,(ప్రజాజ్యోతి): మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు కమలానగర్ లయన్స్ క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం రజిత, దంపతులు కొమరవెల్లి మల్లిఖార్జున స్వామి దేవస్థానం సన్నిధానంలో ఆదివారం గంగరేగి చెట్టు క్రింద బొడ్డుపల్లి కుటుంబం ఇలవేల్పు అయిన కొమరవెల్లి మల్లన్నకు కళ్యాణ చిన్న పట్నం వేయించి ఒడిబియ్యం మొక్కులు సమర్పించుకున్న బొడ్డుపల్లి కుటుంబ సభ్యులు బొడ్డుపల్లి కొమరమ్మ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ కొమరవెల్లి మల్లన్నకు మొక్కుకున్నారు అనంతరం ఆలయ పూజారి మల్లిఖార్జున స్వామి తీర్థ ప్రసాదాలు ఇచ్చి పట్టుశాలువాలతో సత్కరించారు. మొక్కలు చెల్లించుకున్న వారిలో కొల్లూరి పద్మ, చరణ్ తేజ లక్ష్మి దంపతులు, బొడ్డుపల్లి వెంకట లక్ష్మి, బొడ్డుపల్లి సునీత రమేష్, బొడ్డుపల్లి ధీరజ్ సుహాస్, మెహర్ సుహాస్, కృతి సుహాని, హారీక్ సుహాస్ తథితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన వ్యక్తిని పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగింత

ఎస్సై భవాని సేన్

కాళేశ్వరం మార్చ్ 17(ప్రజా జ్యోతి) : కాళేశ్వరం దైవ దర్శనానికి మహబూబాబాద్ జిల్లా నర్సింహుల పేట కు సంబంధించిన కుటుంబం కాళేశ్వరం రాగా వారి కుటుంబ సభ్యులలో మతిస్థిమితం లేని వృద్ధుడు వయస్సు 72 అను వ్యక్తి తప్పిపోగా కుటుంబ సభ్యులు కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ ను కలిసి తప్పిపోయిన వ్యక్తి ని గూర్చి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి ఎస్సై వృద్ధుని కోసం గాలించి వెతికి పట్టుకున్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు అనంతరం ఎస్సై భవాని సేన్ కు వారి కుటుంబం ఎల్లవేళలా కృతజ్ఞతులమై ఉంటామని తెలిపారు.

రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఐత ప్రకాష్‌రెడ్డి

భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 17: తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా భూపాలపల్లి జిల్లాకు చెందిన, కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయి న అయిత ప్రకాష్ రెడ్డిని నియమించడం జరిగింది. ఈ విషయం తెలి సిన వెంటనే జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతో షాన్ని వ్యక్తపరుస్తూ, ఐత ప్రకాష్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేయ డం జరిగింది. ఈ సందర్భంగా అయిత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నా యొక్క నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ మరియు మున్సిపల్ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు కి ,భూపాలపల్లి శాసనసభ్యులు గంగ సత్యనారాయణ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

జ్ఞాపకశక్తి ఛాన్స్ కాదు.. ఛాయిస్ మాత్రమే

* బేసిక్ మెమొరీ ట్రైనర్ వజ్రం నాగేశ్వరరావు
* ఇది వరం కాదు, పూర్వజన్మ సుకృతం అంతకన్నా కాదు
* పరీక్షలు ప్రగతికి సోపానాలు
* ఆసక్తే జ్ఞాపకశక్తికి మూలం
* జ్ఞాపకశక్తి ఒకటే.. తర్ఫీదు తేడా

గార్ల,మార్చి17(ప్రజా జ్యోతి): గార్ల.. ఆసక్తి,సాధన,తర్ఫీదు, పునచ్చరణ ద్వారా సమకూరే జ్ఞాపకశక్తి వరం కాదని, కేవలం ఛాయిస్ లాంటిదని బేసిక్ మెమొరీ ట్రైనర్ వజ్రం నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ ఉన్నత స్థాయికి దోహదం చేసే పండువ లాంటి పరీక్షలు ప్రగతికి సోపానాలన్నారు. చదివినది, విన్నది, చూసినది, అనుభవించినది, ఏదైనా సరే మళ్లీ తిరిగి గుర్తుకు తెచ్చుకోవడ్డానికి వీల్లుగా మెదడులో (మస్తిష్కం) పదిల పరుచుకునే శక్తినే జ్ఞాపకశక్తి అంటారన్నారు. నెగిటివ్ ఫిలింలో ఫోటో దాగి ఉన్నట్లే, జ్ఞాపక శక్తి లేదు అనుకోవటం తమ శక్తిని తామే తక్కువ అంచనా వేసుకోవడం మాత్రమే అన్నారు. గత అనుభవాలను స్మృతి పదంలో ఉంచుకోవడం ద్వారా వారి అభ్యసన సామర్థ్యం పెరుగుతుంది. 1,రీడ్.. అవగాహనతో అర్థవంతంగా చదవటం, 2 రిమెంబర్.. జ్ఞాపకం ఉంచుకొనుట, 3 రికాల్.. పునఃశ్చరణ ద్వారానే జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయి, 4 రీ- ప్రొడ్యూస్.. తిరిగి పరీక్షలో వ్రాయటం. అభ్యాసన పద్ధతులను వినియోగించుకోవాలన్నారు.విషయము విషయ అవగాహన విశ్లేషణతో అర్థమైతేనే గుర్తుండి పోతుందని, అలాగే జ్ఞాపకశక్తి నేర్చుకోవటం అనే కార్యక్రమానికి ప్రాతిపదికగా నిలుస్తుంది. ఎరికిన్ సన్, ఛేజ్, శాస్త్రవేత్తలు అభిప్రాయం మేరకు పామరుల నుంచి పండితుల వరకు జ్ఞాపకశక్తి ఒక్కటేనని, పూర్వజన్మ సుకృతం కాదని వరం అంతకన్నా కాదని, కేవలం ప్రాక్టీస్ (తర్ఫీదు) ద్వారానే సంక్రమిస్తుందన్నారు. ఎవరికి సూపర్ క్వాలిటీ అంటూ ప్రత్యేకతలు ఉండవని శాస్త్రవేత్తల అభిప్రాయాలను గుర్తు చేశారు. నా ఖర్మని, దురదృష్టమని, నా తలరాత, నా విధిరాత, నా మతిమరుపు అంతే, నా గతి ఇంతే, చదివింది గుర్తుండదని, నాకు జ్ఞాపక శక్తి తక్కువని, తనలో తాను బలహీనతలు సృష్టించుకోద్దని, అర్థం లేని భయాలు వద్దని, న్యూనత భావాలనుకు లోను కాకూడదన్నారు. నేను బాగా చదవగలను, చదివింది పరీక్షలో రాయగలను, నేను అనుకున్న జిపిఏ సాధించగలనని విద్యార్థులు పాజిటివ్ దృక్పథంతో ముందుకు సాగాలన్నారు.చదువులో చేతి రాత సైతం ఒక ముఖ్యమైన భాగమని గ్రాహం అధ్యయనం స్పష్టం చేసిందన్నారు. ప్రశ్నకు సూటిగా రాసే విషయం ప్రధానమని, ప్రశ్నపత్రం చదివాక బాగా రాయగలను అనుకునే ప్రశ్నలకు సెక్షన్ నెంబర్, ప్రశ్న సంఖ్య రాసి చక్కటి చేతిరాతతో సమాధానాలు రాయాలని, తదుపరి మిగతా వాటిని రాయాలని వజ్రం నాగేశ్వరరావు సూచించారు.

నిత్యం ప్రమాదపు అంచున ప్రయాణం

* విష సర్పాలకు నిలయం గా గార్ల రైల్వే అండర్ బ్రిడ్జి
* నిత్యం బురదమయం గా అండర్ బ్రిడ్జి
* రాత్రి సమయం లో మందు బాబులకు అడ్డా ఈ అండర్ బ్రిడ్జి

గార్ల,మార్చి17(ప్రజా జ్యోతి): మహబూబాబాద్జిల్లా, గార్ల మండలంలోని ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం మండల కేంద్రంలో నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గతంలో ఈ అండర్ బ్రిడ్జి నుండి పది ఊరులకి రాకపోకలు సాగిస్తున్నారు.కానీ ఈ అండర్ బ్రిడ్జి నుండి ప్రయాణం చేసిన వారి లో సగం మంది క్రిందపడి ఆసుపత్రి పాలు అయిన ఉన్నవారే ఎక్కువ ! ఈ అండర్ బ్రిడ్జి నిత్యం నీళ్లతో బురద తో నిండి ఉంటుంది నిత్యం దీని నుండి ప్రయాణించిన ఎంత ఖరీదు గల్ల వాహనం అయిన పాక్షికంగా దెబ్బతిన్న వాహనాలు చాలానే ఉన్నాయి. ఇంత వ్యయం చేసి నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి ఇలా అసౌకర్యం గా మారడం అనేది వర్షాకాలం లో అయితే ఈ అండర్ బ్రిడ్జ్ ప్రాంగణంలో నిత్యం మోకాళ్ళ లోతు నీళ్లు నిలిచి ఉండటంతో ప్రజలు ప్రమాదపు అంచున ప్రయాణం చేస్తున్నారు. పిల్లా పాపలతో ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారికి అవస్థలు తప్పడం లేదు.మండల కేంద్రానికి నిత్యం వివిధ గ్రామాల నుండి అనేకమంది ప్రయాణికులు, బాటసారులు వివిధ పనుల కోసం వచ్చి వెళుతుంటారు. వివిధ రకాల వాహనాలు ఈ అండర్ బ్రిడ్జి కింది నుండి వెళ్తుంటాయి. చినుకు పడితే చాలు వివిధ కాలువల ద్వారా, ఇండ్ల ద్వారా ఈ అండర్ బ్రిడ్జిలోకి నీరు చేరి దుర్గంధాన్ని వెదజల్లుతూ అధ్వాన్నంగా తయారైంది. ఈ బ్రిడ్జ్ నిర్మించిన నాటి నుండి నేటి వరకు మురికి నీటి లోనే బాటసారులు ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి. నిత్యం నీళ్ల తాకిడి ఉండటంతో ఈ అండర్ బ్రిడ్జి రోడ్డంతా గుంతలుగా ఏర్పడింది. దీనిగుండా ప్రయాణం చేసిన వాహనాలు, ప్రయాణికులు ప్రమాద బారిన పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కనీసం వీధి దీపాలు కూడా లేకపోవడంతో రాత్రి వేళల్లో అయితే ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును చూసి స్థానికులు మండిపడుతున్నారు. సంబంధిత రైల్వే అధికారులకు రైల్వే అండ్డర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎన్నిసార్లు వినతులు సమర్పించిన ఇదిగో పులి,అదిగో తోక అన్నచందంగా మండల వాసులను ఊరిస్తూనే ఉన్నారు. కాబట్టి ఈ సమస్య జఠిలం కాకముందే స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ రైల్వే అండర్ బ్రిడ్జిని మరమ్మతులు చేయించాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

మరిపెడ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ

మరిపెడ, మార్చి17(ప్రజా జ్యోతి): ఏకగ్రీవంగా మరిపెడ మండలం బిజెపి పార్టీ మండల అధ్యక్షులుగా ఆకుల హరికృష్ణను ఎన్నుకున్నారు. ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు వైవి రావు అధ్యక్షతన ఎన్నుకున్నారని ఒక పర్యటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆకుల హరికృష్ణ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు మండల నాయకులకు బిజెపి కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవి నాకు ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా పార్టీ కోసం అన్ని విధాల కష్టపడి పార్టీ బాగోగులు చూసుకుంటూ పార్టీని నమ్ముకుని ఉన్నానని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చిన ఎదుర్కొంటు పార్టీ సేవలో పాలుపంచు నందున నాకు ఈ అవకాశం వచ్చిందని తెలిపారు. రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం మండలం నాయకత్వం నన్ను గుర్తించి మండల అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో రాబోయే సర్పంచి ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ ముందుకు కొనసాగాలని అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎంపీ గా సీతారాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని వారు అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులు వైవి రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, మోసంగి మురళి, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంబెడ్కర్ జయంతి విజయవంతం చెయాలి

* పూలే,అంబెడ్కర్ సేవా రత్న అవార్డులు పంపిణీ
* అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్

భూపాల్ పల్లి టౌన్, ప్రజాజ్యోతి, మార్చి 17: భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ 133వ జయంతి పురస్కరించుకుని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న అంబెడ్కర్ జయంతి రోజున మహనీయుల ఆశయ సాధనలో కృషి చేస్తున్న వారిని గుర్తించి పూలే-అంబెడ్కర్ సేవా రత్న అవార్డులు ఇవ్వడం జరుగుతుందని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ తెలిపారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో అంబెడ్కర్ జయంతి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను సొసైటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లింగమల్ల మాట్లాడారు మెరుగైన సమాజ నిర్మాణం కోసం,మహనీయుల ఆశయ సాధన కోసం సొసైటీలో ఉన్న వనరుల మేరకు మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలు నిర్వహిస్తూ, వారి జీవిత చరిత్ర గ్రంధాలు,పేద విద్యార్థులకు విద్య ఆర్థిక పరంగా ఆదుకోవడం,సామాజికంగా సేవలందించే వారిని ఘనంగా సన్మానించి,అవార్డులు ఉచితంగా అందజేయడమే. సొసైటీ లక్ష్యమన్నారు.ఈ జయంతి ఉత్సాబాల్లో సొసైటీ సభ్యులు, అంబెడ్కర్ వాదులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు,అంబెడ్కర్, విద్యార్థి సంఘాలు, కుల,మత, వర్గ, తేడా లేకుండా సంబడ వర్ణం ఈ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఏవైయు కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, జోనల్ కోఆరినేటర్ పీక కిరణ్,ఏప్ యు అధికారప్రతినిది లింగమల్ల వెంకట స్వామి,జిల్లా కార్యదర్శి రాంచందర్, ఏవైయు జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్,కార్యదర్శి ఇందారపు రాకేష్,ఎస్సి,ఎస్టీ ఎంప్లాయిస్ జిల్లా నాయకుడు వనపాకల రాజయ్య, సింగరేణి ఎస్సి,ఎస్టీ ఎంప్లాయిస్ నాయకుడు కర్లపల్లి కిష్టస్వామి,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి మండల కమిటీల ఎన్నిక

వెంకటాపురం మార్చి 17 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదివారం ఎస్సీ మరి గూడెం చర్చి ఆవరణలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి మండల ఇన్చార్జి వావిలాల.సాంబశివరావు అద్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి.శ్యాంబాబు మాదిగ,అధికార ప్రతినిధి గజ్జల.ప్రసాద్ మాదిగ హాజరై మాట్లాడుతూ..మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పార్టీ నిర్మాణంలో భాగంగా ప్రతి మాదిగ బిడ్డ పనిచేయాలని అన్నారు.నూతనంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా తోకల.శివ,ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడిగా యాసం.మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాలను అందజేశారు.మండల బాధ్యులుగా ఎన్నిక కాబడిన ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అధ్యక్షులు,అధికార ప్రతినిధులు మందకృష్ణ మాదిగ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి పని చేయాలని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నియమించబడిన తోకల.శివ మాట్లాడుతూ..నా మీద నమ్మకంతో నాకు మండల అధ్యక్షు పదవి కట్టబెట్టిన జిల్లా నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ఎమ్మార్పీఎస్ ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోకల.శివ మాదిగ,ఎంఎస్ పి మండల అధ్యక్షులు యసం.మహేష్ మాదిగ, గుగ్గిల్ల. నరేంద్ర మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు గజ్జల. ప్రశాంత్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధికార ప్రతినిధి ఏంపెల్లి.శంకర్ మాదిగ,ఏటూర్ నాగారం సబ్ డివిజన్ ఇన్చార్జి బొచ్చు.అరవింద్ మాదిగ,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

* ఎస్సై ప్రమోద్ కుమార్

శాయంపేట మార్చి 17 ప్రజాజ్యోతి: ఈనెల 18 నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని స్థానిక ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే, మరియు గర్ల్స్ హై స్కూల్ ఈ రెండు సెంటర్లో పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్ష రాసే విద్యార్థులు సెంటర్ లోపలికి వెళ్ళగానే బయట వ్యక్తులు సెంటర్ వద్ద గుంపులు గుంపులుగా ఉండకూడదని కనీసం 100 మీటర్ల దూరంలో ఉండాలని అన్నారు. ఎవరైనా 144 సెక్షన్ అతిక్రమించినచో వారిపై చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్నటువంటి జిరాక్స్ షాపులను మూసివేయాలని అన్నారు.రాత్రి సమయాల్లో ఎవరు కూడా రోడ్లపై తిరగకూడదని అత్యవసరానికి తప్ప బయటకి రావద్దని హెచ్చరించారు. ఎవరైనా అనుమానస్పదంగా రోడ్డుపై తిరిగినాచో వారిపై చట్ట పరమైన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, వాహనానికి సరైన పత్రాలు తప్పనిసరిగా ఉండాలి లేనిచో వారి యొక్క వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది అన్నారు.

బస్సు ప్రమాద క్షతగాత్రులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

* సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్
* ఎంజియం లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన సిపిఐ పార్టీ

భూపాల్ పల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, మార్చి 17: రెండు రోజుల క్రితం ఆర్టీసీ బస్సు మరియు డీసీఎం వాహన ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఎంజీఎం హాస్పిటల్ కి వెళ్లి సిపిఐ పార్టీ బృందం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బస్సు ప్రమాదంలో గాయపడిన ముగ్గురు మహిళలను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. తీవ్రంగా గాయపడిన వారిలో బొల్లి సమ్మక్క, దుర్గం రాజేశ్వరి, మంతనే లావణ్య ఈ ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. వెంటనే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు,కలెక్టర్ మీశ్రా చొరవ చూపి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అదేవిధంగా వారికి నష్టపరిహారం కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. తీవ్ర గాయాలు అయ్యి విషమంగా వున్నా ఈ ముగ్గురు మహిళలను హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేముల శ్రీకాంత్, బొడ్డు మనోజ్,వాసం రజిత మౌనిక, రాజేష్ తదితరులు పరామర్శించారు.

నూతన ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ ఉద్యమ నాయకులు

శాయంపేట మార్చి 17 ప్రజా జ్యోతి : మండలానికి ఇటీవల నూతనంగా వచ్చినటువంటి ఎస్సై ప్రమోద్ కుమార్ ని ఆదివారం బిఆర్ఎస్ ఉద్యమ నాయకులు, సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసిన పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టి మాజీ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్,శాయంపేట మాజీసర్పంచ్ వల్పాదాసు చంద్రమౌళి, శాయంపేట మాజీ గ్రామ అధ్యక్షుడు పోడెశెట్టి గణేష్, గోవిందాపూర్ మాజీ సర్పంచ్ శ్రీను,పల్లెబోయిన సారయ్య,అడుప ప్రభాకర్,ఎండీ రాజమహ్మద్,మారేపల్లి సదానందం,ఆరికిల్ల విజయ్,బుర్ర విజయ్,కోగిల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం రద్దు

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 17(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో లోక్ సభ ఎన్నికలు నేపథ్యంలో సూర్యాపేట జిల్లాలో కోడ్ అమలులో ఉ

న్నందున,జిల్లా అధికారులు ఎన్నికల విధుల్లో ఉన్నందున సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఇట్టి విషయాన్ని గ్రహించి సహకరించవలసిందిగా ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనెల 20న అన్న ప్రసాద వితరణ

కోదాడ టౌన్ మార్చి 17 (ప్రజా జ్యోతి)

పట్టణంలో పునర్నిర్మాణం గావించుకుని శ్రీ కోదండ రామాలయంలో పలు దేవతా విగ్రహాలను ప్రతిష్టించనున్న నేపథ్యంలో ఈ నెల 20న పట్టణంలోని పలు ప్రాంతాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రతిష్ట నిర్వాహక కమిటీ సభ్యులు పైడిమర్రి నారాయణరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు లోపల టిటిడి కళ్యాణ మండపంలో శ్రీమన్నారాయణ కాలనీలో కట్టకమ్మ గూడెం రోడ్డు లోపల పెరిక హాస్టల్లో సూర్యాపేట రోడ్డు లోపల కాశీనాథం ఫంక్షన్ హాల్ లో ప్రధాన రహదారిపై గల బాలుర ఉన్నత పాఠశాలలో గుడిబండ రోడ్డు లో గల గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్లో నాగు బండి రామ్మూర్తి నగర్ లో గల యాగశాల ఆవరణలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు పట్టణ పరిసర ప్రాంత భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

ఓటు నమోదుకు ఏప్రిల్ 15 వరకే ఛాన్స్

కొండ మల్లేపల్లి మార్చి 17 ప్రజా జ్యోతి:

తెలంగాణ రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు మే 13న జరగనున్న సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు ఏప్రిల్ 15 వరకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది.

ఈలోగా జాబితాలో ఓటు ఉందో ? లేదో ? పరిశీలించుకుని... లేనిపక్షంలో నమోదు చేసుకోవాలి. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చిన వారు లేదా ఇప్పటివరకు ఓటు నమోదు చేసుకొని వారు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం స్పష్టం చేస్తోంది. 18 ఏళ్లు నిండిన వారు వెంటనే ఈ అవకాశాన్ని వినియోగించేకోవాలని ఎలక్షన్ కమిషన్ అధికారులు సూచించారు. కొత్తగా నమోదు చేసుకోవాలనుకునే వారు ఫారం-8 దరఖాస్తును ఆన్‌లైన్‌లో గాని, ఎన్నికల అధికారికి గాని అందజేయవచ్చని తెలిపారు.

వెంకటేశ్వర స్వామికి 108 కలశములతో క్షీరాభిషేకం

అంబరాన్ని అంటిన శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఏకవిశంతి వార్షిక బ్రహ్మోత్సవాలు

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 15 (ప్రజాజ్యోతి)

మండల పరిధిలోని కనుముక్కుల గ్రామంలోని శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ

వెంకటేశ్వర స్వామి ఏకవిశంతి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రోజున ఆలయ నిర్మాణ కర్తలు జడ్పీటీసీ కోట మల్లారెడ్డి పుష్పలత ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిత్యహోమం, శ్రీ సుదర్శన హవనం, 108 కలశములతో క్షిరాభిషేకం, గరుడసేవ, హోమం, బలిహారణం, తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భోగ చంద్రశేఖర్ శైలజ మంగళపల్లి రాజరమేశ్ శ్యామల గంగపురం వెంకటేశం శమంత నుకల శ్రీశైలం శ్రావ్య భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నగారా మోగింది.. అస్త్రం కరువైంది...!!!

నిడమానూరు,మార్చి17(ప్రజాజ్యోతి): లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ నిన్న విడుదల చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ బైపోల్‌కు సైతం మే 13న పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే మెజార్టీ గెలుపు లక్ష్యంగా తెలంగాణలోని ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీజేపీ వ్యూహాలు రచిస్తున్నాయి. అయితే బీఆర్ఎస్ పార్టీలో మాత్రం తాజా రాజకీయల పరిమాణాలు వల్ల ఎన్నికల జోష్ కనిపించడం లేదని చర్చానీయాంశంగా మారింది.

-బీఆర్ఎస్ కు ప్రచారాస్త్రాలేవి??.

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైనా బీఆర్ఎస్ పార్టీకి ఈ లోక్‌సభ ఎన్నికల్లోను మెజార్టీ సీట్లు సాధించదని పలు సర్వేలు చెబుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి అస్త్రాలుగా చేసి ప్రచారం చేసింది. అయిన కూడా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. ఈ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎలాంటి అస్త్రాలు ఉపయోగించాలనే డైలామాలో పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు బీజేపీ పార్టీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను విమర్శిస్తూ.. అనేక అస్త్రాలతో ప్రచారంలో దూసుకుపోతున్నది. ప్రధాని మోడీ తెలంగాణ అభివృద్ధికోసం పాటుపడుతామని తాజాగా జరిగిన నాగర్‌కర్నూల్ సభలో హామీలు ఇచ్చారు. మరోవైపు రామమందిర నిర్మాణం,

మోడీ చరిష్మాతో తెలంగాణ బీజేపీలో జోష్ పెరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా మరోసారి ఆరు గ్యారంటీలతో పాటు కేసీఆర్ అవినీతిపై ప్రచార సాధనాలుగా వాడుకోనుంది. ఇది మాత్రమే కాకుండా ప్రధాని మోడీ పాలన తీరుపై ప్రజల్లో ఎండగట్టనున్నట్లు సమాచారం. అయితే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం ఎంపీ ఎన్నికల్లో ఎలాంటి వ్యూహాలు అనుసరిస్తారనేది వేచి చూడాల్సి ఉంది.

-కేసీఆర్ మౌనం వెనుక వ్యూహమేంటి??

లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, గులాబీ బాస్ కూతురు కవితను ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు మాత్రమే కవిత అరెస్ట్ వ్యవహారం చూసుకుంటున్నారు. కవిత అరెస్ట్‌పై శ్రేణుల్లో అంతగా స్పందన లేనట్లు కన్పిస్తోంది. కేంద్ర ప్రభుత్వంపై అంతంత మాత్రమే బీఆర్ఎస్ పార్టీ నుంచి నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, సొంత కూతురు అరెస్ట్ పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం ఇప్పటికే మౌనంగానే ఉన్నారు. ఈ మౌనం వెనుక వ్యూహమేంటని ఎవరికీ అంతుచిక్కడం లేదు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎన్నికల డ్రామానే అని విమర్శలు చేస్తోంది.

-నేతలు వలసలతో గందరగోళంలో గులాబీ శ్రేణులు

బీఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల ముందు గడ్డు పరిస్థితి ఎదురైనట్లు తెలుస్తోంది. ఒకపక్క ఎమ్మెల్సీ కవిత అరెస్ట్, మరోవైపు బీఆర్ఎస్ కీలక నేతలు బీజేపీ, కాంగ్రెస్‌లోకి జంప్ అవుతున్నారు. తాజాగా చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో గులాబీ శ్రేణులతో పాటు, అధిష్టానం గందరగోళంలో ఉన్నట్లు సమాచారం.

వైభవంగా జలబిందెల గ్రామోత్సవం...

జై శ్రీరామ్ నామస్మరణతో మారుమోగిన యాగశాల...

కోదాడ టౌన్ మార్చి 17 ప్రజా జ్యోతి

పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మితమై పలు దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం

ప్రారంభమైంది. రెండవ రోజైన ఆదివారం సీత లక్ష్మణ సమేత శ్రీ కోదండ రాముడు, అన్నపూర్ణ సమేత బోలాలింగేశ్వర స్వామి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీకృష్ణుడు తదితర దేవతామూర్తుల విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని నాభిశిల బొడ్రాయి నుండి మహిళా భక్తులు నూతన బిందెలతో జలాన్ని తీసుకొని శోభాయాత్రగా రామ్మూర్తి నగర్ లోని యాగశాల వద్ద దేవతా మూర్తుల విగ్రహాలకు జలదివాసం కన్నుల పండుగగా నిర్వహించారు. వేద పండితులు బొడ్ర వాసుదేవా చార్యుల ఆధ్వర్యంలో పుణ్యాహవాచనం, రక్షాబంధన్, అగ్ని మధనం, అగ్నిప్రతిష్టపన, జలాధిహాసనం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. యాగశాలలో ఏర్పాటుచేసిన హోమ గుండాల వద్ద 200కు పైగా జంటలు యాగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిష్ట చేయబోయే విగ్రహాలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరై జలాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు నాగు బండి.రంగా, నాగు బండి. రంగనాథ్, నందగోపాల్, అరవింద్ ప్రతిష్ట నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కోదాడ డివిజన్ లో 17 పరీక్ష కేంద్రాలు

పరీక్షకు హాజరుకానున్న 3285 మంది విద్యార్థులు

విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు...

పరీక్షా కేంద్రంలో సెల్ ఫోన్ నిషిద్ధం.... అనుమతి లేదు ....

కోదాడ,అనంతగిరి,మునగాల, చిలుకూరు, నడిగూడెం మండలాల ఎంఈఓ సలీం షరీఫ్....

కోదాడ డివిజన్ మార్చి 17(ప్రజా జ్యోతి)

కోదాడ డివిజన్ లోని కోదాడ, అనంతగిరి, చిలుకూరు, మునగాల, నడిగూడెం మండలాల్లో నేటి సోమవారం నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆ మండలాల విద్యాధికారి సలీం షరీఫ్ పేర్కొన్నారు. ఐదు మండలాల్లో 17 సెంటర్లలో మొత్తం 3285 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానునట్లు తెలిపారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 1715, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 1570 ఉన్నట్లు పేర్కొన్నారు. మండలాల వారీగా కోదాడ మండలంలో 17 ప్రభుత్వ పాఠశాలలు 26 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల నుండి 656 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి1442 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు.10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో ఏడు ప్రభుత్వ పాఠశాలల నుండి 197 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో ప్రవేట్ పాఠశాలలు లేవని మొత్తం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులేనని వీరిలో సగం మంది త్రిపురవరం సెంటర్ లో మిగతావారు కోదాడ సెంటర్లలో పరీక్షకు హాజరు కానునట్లు తెలిపారు. నడిగూడెం మండలంలో

11 ప్రభుత్వ పాఠశాలలు ఒక ప్రైవేట్ పాఠశాల ఉందని వీటిలో ప్రభుత్వ పాఠశాలల నుండి 310 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు.

1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆలేరు, మార్చి 17, (ప్రజాజ్యోతి):

24 సంవత్సరాల క్రితం విడిపోయిన తమ సహచరులను కలుసుకొని ఎంతో సంతోషంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఆదివారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో కెసిఆర్ ఫంక్షన్ హాల్ లో 1999-2000 విద్యా సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి తీపి జ్ఞాపకాలను

గుర్తు చేసుకుంటూ, పరిచయం చేసుకుంటూ ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. ఇప్పుడు తాము చేస్తున్న విధుల గురించి, ఉద్యోగ బాధ్యతలు, తమ పిల్లల చదువుల గురించి తెలియజేశారు. 24 సంవత్సరాల క్రితం తాము విడిపోయి పలు ప్రాంతాలలో ఉన్న ఈరోజు ఒకే వేదిక ద్వారా తిరిగి కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాదానం చేసిన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గంగరాజుల రామకృష్ణ, రాజు, అబ్దుల్, కృష్ణ, రమేష్, విజయ్, రాజు, కాటమయ్య పాషా, ఉమా, దయాకర్, రాణి, ఉమారాణి, స్రవంతి, మహేశ్వరి, మహేందర్ తదితరులు ఉన్నారు.

విజేతలకు బహుమతులు ప్రధానం

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 17 (ప్రజాజ్యోతి)

ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో గౌతమి హై స్కూల్ విద్యార్థులు ఆకుల విశాల్ తేజ, ఆర్ మనోహర్ మొదటి రెండవ స్థానాలు

సాధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రావుల జంగయ్య చేతుల మీద బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్షుడు పరమేష్ మండల కార్యదర్శి గంగదేవి సాయినాథ్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కలప అక్రమ రవాణాకు అడ్డేది??

-యథేచ్ఛగా ఇటుక బట్టీలకు తరలింపు..!

-వాల్టా చట్టానికి తూట్లు..!

-అధికారుల కన్ను సన్నలలోనే కలప అక్రమ రవాణా

నిడమానూరు,మార్చి17 (ప్రజాజ్యోతి):

అధికారుల అలసత్వం, దళారులకు వరంగా మారింది. నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని పెదవూర, తిరుమలగిరి (సాగర్), నిడమనూరు,అనుముల మండలాలల్లో కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. టన్నుల కొద్దీ కలప ఇటుక బట్టీలకు తరలుతోంది. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి, గుట్టలలో ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా చెట్లను నరికి ఏ మాత్రం భయం లేకుండా ట్రాక్టర్లు, బొలెరో వాహనాలు, లారీల్లో తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడిచి కలపను తరలిస్తున్నారంటే అధికారులు ఏ మేరకు వ్యాపారులతో లాలూచి పడ్డారో అర్థం చేసుకోవచ్చునని అన్నారు.

-ప్రతిరోజూ రోడ్ల ప్రక్కనే..

ప్రతి రోజు రోడ్ల ప్రక్కనే, రోడ్డు మార్గాల్లో కలప తరలుతోంది. అధికారుల చేయి తడిపితే ఎటువంటి ఇబ్బంది ఉండదని, లేని పక్షంలో వేలకు వేలు అపరాధ రుసుం వేసి చేస్తున్నారని అంటున్నారు. విపరీతంగా చెట్లు నరికివేయడంతో వాతావరణ సమతుల్యం దెబ్బతిని వర్షాలు కురవక కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంటుందని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు. అడవులు కనుమరుగు అవడంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చెట్ల నరికివేతను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు.

-అధికారుల అలసత్వం..

మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది. అడవులను రక్షించడంతో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వాల్టా చట్టం రూపొందించింది. చెట్లను నరికి వేయాలంటే అటవీశాఖ,రెవెన్యూ సంబంధిత గ్రామ పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. కానీ ఇది ఎక్కడా అమలు కావడం లేదు. దీంతో అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను, గుట్టలను, అడవులలో ఉన్నటువంటి చెట్లను నరికి వేస్తూ పెద్దవూర మండలంలో 05, తిరుమలగిరి (సాగర్) మండలంలో 06, నిడమానూరు మండలంలో 03అనుముల మండలంలో 05 ఇటుక బట్టీలకు యథేచ్ఛగా తరలిస్తున్నారు.

-మృత్యువాత పడుతున్న జింకలు

చెట్లను నరికివేయడం, అడవులను ధ్వంసం చేస్తుండటంతో జంతువులు ఆసరా కోల్పోయి కోతులు, జింకలు ఊళ్లలోకి వస్తున్నాయి. గత కొద్దీ రోజుల క్రితం చలకుర్తి సమీపంలో జింక మృత్యువాత పడింది. ఇవి ప్రతి నిత్యం ఊళ్లలో సంచరిస్తున్న విషయాలు పత్రికల్లో చూస్తూనే ఉన్నాం.జింకలు, దుప్పిలు, నెమళ్లు మేత కోసం

పంటపొలాలవైపు వస్తున్నాయి. అడవులు నాశనం చేయడంతోనే ఈ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఆధునిక యంత్రాలను వినియోగించి గుట్టుచప్పుడు కాకుండా చెట్లను నరికి వేస్తూ వాహనాల్లోతరలిస్తున్నారు.

-కాసులు కురిపిస్తున్న కలప దందా

వేప,తుమ్మ చెట్లను సైతం అక్రమార్కులు వదలడం లేదు. పంట చేలు, గుట్టల ప్రాంతాలోని చెట్లు, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలు నేలకూలుస్తున్నారు. కలప వ్యాపారులు తక్కువ ధరకు చెట్లను కొనుగోలు చేస్తున్నారు. వాటిని నరికి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ క్వింటాళ్ల చొప్పున అమ్ముకుంటున్నారు. చెట్ల నరికివేత పై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కలపను అధిక ధరలకు విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

-దళారులపై చర్యలు ఏవి..?

మొక్కలను పెంచడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయిలు కేటాయిస్తూ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. అయితే కొంత మంది దళారులు చెట్లు నరికి వాటిని అమ్ముకుంటున్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజలకు చెట్ల ఆవశ్యకతను గురించి వివరించాలని చెట్లను నరికివేసిన కారణంగా భవిష్యత్తులో మరిన్ని కరువు కాటకాలు వచ్చే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా చెట్లను సంరక్షించాలని అధికారులు అవగాహన కల్పించాలి. చెట్లనునరికి ఇటుక బట్టీలకు అమ్ముకుంటున్న దళారుల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.

-కలప అక్రమ రవాణాపై చర్యలు తీసుకుంటాం - సాగర్ ఫారెస్ట్ అధికారి-సర్వేశ్వర్

ప్రతిరోజూ ట్రాక్టర్లు, లారీల ద్వారా కలప తరలుతోందనే విషయం తెలియదు. నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం కలప నరికివేయకుండా చర్యలు తీసుకుంటాం. అనుమతులు లేకుండా అక్రమంగా కలప నరకడం, తరలించడం వంటివాటిని అరికడతాం. పట్టుబడిన వారిపై చర్యలు తీసుకుంటాం. సంబంధిత ప్రాంతాలలో నిఘా ఉంచుతాం. ఇటుక బట్టీల్లో దాడులు చేసి చర్యలు చేపడతాం.

కష్టపడే వాళ్ళకి తప్పక ఫలితాలు ఉంటాయి

– రుద్రూర్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

రుద్రూర్, మార్చ్ 17 (ప్రజా జ్యోతి) : పార్టీ కోసం కష్టపడే వాళ్ళకి తప్పక ఫలితాలు ఉంటాయని రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాన్సువాడ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు కాసుల బాలరాజ్ ను తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడ్డ వాళ్ళకి తప్పక ఫలితం లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా పట్టడానికి భయపడే ఆ రోజుల్లో బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కాసుల బాలరాజ్ కు ఇలాంటి హోదాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, పార్వతి ప్రవీణ్, నిస్సార్, కుర్మాజీ సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మండలాధ్యక్షుడుగా లచ్చవార్ నితిన్

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 17 : రెంజల్ మండల ఓబీసీ అధ్యక్షులుగా లచ్చవార్ నితిన్ ను నియమకం చేపట్టినట్లు ఓబిసి జిల్లా చైర్మన్ రాజ నరేందర్ గౌడ్ తెలిపారు. ఆదివారం నిజామాబాదులోని మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఓబిసి మండల అధ్యక్షుడు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రెంజల్ మండలంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఉంచి, తనపై నమ్మకాన్ని ఉంచి బాధ్యతల అప్పగించిన ఎమ్మెల్యేకు, జిల్లా కాంగ్రెస్ నాయకులకు,మండల కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతిరెడ్డి రాజిరెడ్డి, పులి శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ సాయ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

రుద్రూర్ బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదొడ్లు కరువు

– ప్రయాణికులకు తప్పని తిప్పళ్ళు – పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

రుద్రూర్, మార్చ్ 17 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదొడ్లు కరువయ్యాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆదివారం బస్టాండ్ ప్రాంగణాన్ని బోధన్ ఆర్టీసీ అధికారులు పరిశీలించారు. స్థానిక బిజెపి నాయకులు మాట్లాడుతూ.. ఇంత పెద్ద మండలంగా పెరుగాంచిన రుద్రూర్ బస్టాండ్ ప్రాంగణంలో కనీస వసతులు కరువయ్యాయని అన్నారు. ముఖ్యంగా ప్రయాణికులకు మరుగుదొడ్లు లేవని, ఉన్న మరుగుదొడ్లు అస్తవ్యస్థంగా ఉన్నాయని అన్నారు. ఆర్టీసీ అధికారులు నామ మాత్రంగా వచ్చి చూసి వెళ్తుంటారన్నారు. కానీ ఈ విషయం పై పలుమార్లు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలనీ వారు కోరారు.

ఆంజనేయ స్వామికి హనుమాన్ స్వాముల ప్రత్యేక పూజలు

రుద్రూర్, మార్చ్ 17 (ప్రజా జ్యోతి) : నసురుల్లాబాద్ లోని ప్రధాన రహదారి ప్రక్కన గల సారాపురం హనుమాన్ ఆలయంలో రుద్రూర్ గ్రామానికి చెందిన హనుమాన్ మాలధారణ స్వాములు ఆంజనేయ స్వామి వారికీ సిందూర పూజ, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రహదారి గుండా ఉన్న వానర సైన్యం (కొతి)లకు పండ్లు పెట్టారు. ఈ పూజా కార్యక్రమంలో ఉమాకాంత్ స్వామి, శ్రావణ్ స్వామి, శ్రీకాంత్ స్వామి, దమ్మ సాయి స్వామి, శ్రీను స్వామి, గోపి స్వామి, రవి స్వామి, శివ స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన దుపల్లి కాంగ్రెస్ నాయకులు

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 17 : మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డిని రెంజల్ మండలంలోని దుపల్లి కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సన్మానం చేపట్టారు. ఆదివారం నిజామాబాద్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శిగా ఎండి హైమద్ నియమకం చేయడంతో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని, తోడ్పాటును అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీల్ల పథకాలు ప్రజలకు అందేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సిహెచ్ రాములు, తాజా మాజీ సర్పంచ్ శనిగరం సాయ రెడ్డి, బాబన్న, గంగాదర్, నాయకులు తదితరులు ఉన్నారు.

రెంజల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరణ

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 17 : రెంజల్ మండల పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా ఈ.సాయన్న ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. అదిలాబాద్ ఠాణా ఒకటి నుండి బదిలీపై రెంజల్ ఎస్ హెచ్ వో గా వచ్చారు. గత నెలరోజుల కింద నుండి విధులు నిర్వహించినటువంటి ఎస్సై ఉదయ్ కుమార్ బదిలీపై వెళ్లిన నాటినుండి ఇంచార్జ్ ఏఎస్ఐలతో కొనసాగించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బదిలీపై వచ్చి బాధ్యతను స్వీకరించినట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్రస్థాయి భగవద్గీత పోటీలకు మదర్ తెరిసా హైస్కూల్ విద్యార్థిని

బాల్కొండ,ప్రజా జ్యోతి వరంగల్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి భగవద్గీత పోటీలో బాల్కొండ మండల కేంద్రంలోని మదర్ తెరిసా హై స్కూల్ కు చెందిన కుమారి వినూహ్య హాజరై నిర్వాహకుల ప్రశంసలు అందుకున్నారు. మదర్ తెరిసా హై స్కూల్ ఐదవ తరగతి కి చెందిన వినూహ్య పోటీలో పాల్గొని భగవద్గీత శ్లోకాలను ఆలపించి రాష్ట్రస్థాయి లో నాలుగవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు , పాఠశాల కరస్పాండెంట్ కె రామలక్ష్మి, డైరెక్టర్ కె సుబ్బారెడ్డి హెడ్మాస్టర్ కె నరసింహారెడ్డిలు అభినందించారు.

వన్నెల్ బి శ్రీ వెంకటేశ్వర స్వామి 25 వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

బాల్కొండ, ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం వన్నెల్ (బి) గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి 25వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభమయ్యాయి. ఆది,సోమ మంగళవారం ఈ ఉత్సవాలు ఘనంగా దేవాదాయ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభం జరుగుతున్నాయి. దీనిలో భాగంగ ఆదివారం నాడు ఘనంగా శ్రీవారి కల్యాణోత్సవం జరిగింది. ఈ మూడు రోజుల ఉత్సవాలు ఘనంగా జరపడం గ్రామ భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. భక్తుల కొరకు అన్ని సౌకర్యాలను అందించుటకు గ్రామ అభివృద్ధి కమిటీ నిమగ్నమయ్యారు. చివరి రోజు అయిన మంగళవారం రోజున స్వామివారి కల్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం 6 గంటలకు రథోత్సవం జరపడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామ ప్రజలందరూ భక్తులు అందరూ స్వామివారి కల్యాణోత్సవం మరియు స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకోవాలని గ్రామ వృద్ధికమిటీ తెలపడం జరిగింది.

వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 17. కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ మండలం గొట్టిముక్కుల భిక్నూర్ మండలం లక్ష్మి దేవనపల్లి అంతంపల్లి రామేశ్వరం పల్లి.జంగంపల్లి రాజంపేట మండలం తలమడ్ల. ఆరేపల్లి. పెద్దయిపల్లి. రాజంపేట. కామారెడ్డి మండలం పాత రాజంపేట. నరసన్న పల్లి గ్రామంలో వడగళ్ల వానతో నష్టపోయిన పంటలను పరిశీలించి నష్ట పోయిన రైతులకు భరోసా కల్పించిన ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ అకాల వర్షాలు వడగళ్ల వాన తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది రైతులు పండించిన వరి, మొక్కజొన్న. పసుపు, మిర్చి, మామిడి, పంటలు నేలపాలైపోయినాయి రైతులు అధైర్య పడవద్దు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం పంట నష్టపోయిన ప్రాంతాలలో అధికారులను పంపించి నష్టపోయిన పంటల నివేదికలు తెప్పించుకొని రైతులందరికీ ఆదుకుంటాం వారికి న్యాయం చేస్తాం ప్రభుత్వం బాధ్యతాయితంగా వ్యవహరించి ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చూసుకుంటాం తెలంగాణ వచ్చాక గత ప్రభుత్వం రైతులకు ఏలాంటి పంట నష్టం అందించలేదు గత ప్రభుత్వాలు రైతులకు రైతు బీమా అందించి వారి ఆత్మహత్యలకు పురిగొల్పింది రైతులకు కావలసింది పంట బీమా అది అందించే ప్రయత్నం చేస్తాం పంట నష్టం అంచనా వేసి.. ప్రతి ఎకరాకు నష్టపరిహారం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తాను అన్నారు ఆదివారం గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి కాంగ్రెస్ నేతలు క్షేత్ర స్థాయిలో పర్యటించి అధికారులతో కలసిపంట నష్టం పై నివేదికలు అందించాలి రైతులకు మనో ధైర్యం కల్పించాలి ఈ కార్యక్రమంలో కైలాస్ శ్రీనివాసరావు, భీమ్ రెడ్డి. గాల్ రెడ్డి .ఇంద్రకరణ్ రెడ్డి.తిరుమల గౌడ్. చంద్రకాంత్ రెడ్డి. కుంట లింగారెడ్డి. యాదవ రెడ్డి. కృష్ణారావు.అంకం రాజు గూడెం శ్రీనివాస్ రెడ్డి.గణేష్ నాయక్. సుతారి రమేష్. నౌసి లాల్ నాయక్. అనంత రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారులను మర్యాదపూర్వకంగా కలిసిన కాసుల బాలరాజు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 17 ఆదివారం కామారెడ్డి లో తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు యస్ సి, యస్ టి,బీసీ, మైనారిటీ, సలహాదారులు మాజీ మంత్రివర్యులు మహమ్మద్ అలీ షబ్బీర్ ని మరియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసిన టీపీసీసీ సభ్యులు తెలంగాణ స్టేట్ అగ్రో ఇండ్రస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మెన్ కాసుల బాల్ రాజ్ చందూర్ మండల జెడ్పీటీసీ నిజామాబాద్ జిల్లా ఫ్లోర్ లీడర్ రమావత్ అంబర్ సింగ్,కామారెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ ఖలీక్, కోటగిరి ఎంపీటీసీ కొట్టం మనోహర్ గారు, మైనార్టీ నాయకులు అజీమ్, శహబ్, మన్నాన్, రైస్, బీర్కుర్ మండల యువజన అధ్యక్షులు దంతురం కషిరం, కొట్టంల గంగాధర్, కొండా గంగాధర్, తరుణ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటింగ్ శాతం పెంపునకు కృషి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చ్ 17. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయడానికి ఓటర్లు 12 రకాల కార్డులను ఉపయోగించుకోవచ్చని సూచించారు. వీటిపై రాజకీయ పార్టీల ప్రతినిధులు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని కోరారు. ఆధార్ కార్డు, ఉపాధి హామీ కార్డు, పాన్ కార్డు, పాస్పోర్ట్, ఎంప్లాయ్ ఐడి కార్డ్, సదరం కార్డు, బ్యాంక్ పాస్ బుక్, ఈశ్రమ కార్డు వంటి వాటిని చూపి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని సూచించారు. ఏప్రిల్ 18న ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేస్తుందని తెలిపారు. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని చెప్పారు. ఏప్రిల్ 26వ తేదీన నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని పేర్కొన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వాక్యాలు చేయడం నిషేధం అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు సభలు, సమావేశాలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని కోరారు. లౌడ్ స్పీకర్ల కోసం అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికలకు 72 గంటల ముందు రాజకీయ పార్టీల నాయకులు ఎలాంటి ప్రచారం చేయకూడదని సూచించారు. అభ్యర్థుల ఖర్చు బ్యాంక్ అకౌంట్ ఆన్లైన్ ద్వారా చేపట్టాలని చెప్పారు. కరపత్రాలు దినపత్రికలో పెడితే ఎంసిఎంసి అనుమతి తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. కరపత్రంపై ఎన్ని కరపత్రాలు పంపిణీ చేస్తారో, వాటి వివరాలు, కరపత్రాలు ముద్రించిన ప్రెస్ పేరు నమోదు చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు నరేందర్, ప్రభాకర్ రెడ్డి, కాశీంఅలీ, మదన్ లాల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఇప్పపూల సంబురం (ఇక్కీం పండు) ఆదివాసీల కల్పవృక్షం ఇప్పచెట్టు..!

– గుమ్మడి లక్ష్మీనారాయణ ఆదివాసీల రచయిత వేదిక

కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మార్చ్ 17 ఆదివాసీలలో కోయగిరిజనుల కల్పవృక్షమైన ఇప్పచెట్టు గురించి తెలుసుకోవాలంటే పాత తరం గిరిజన పెద్దలకే సాధ్యం. ఇప్పచెట్టు, దాని ఉత్పత్తులు గిరిజనుల జీవితాల్లో ఒక ముఖ్య భాగం. అది లేకుంటే సాంస్కృతిక జీవనం కొనసాగే పరిస్థితి లేదు. ఇప్పచెట్టు కేవలం గిరిజనులకే కాదు, సకల జనులకు ఉపయోగపడే ఆయుర్వేద చెట్టు అనడం సమంజసం. మాఘ మాసం ప్రవేశించిందంటే గ్రామస్తులు గూడెం పూజారిని కలిసి ఇప్ప పువ్వుల పండుగ చేయడానికి నిర్ణయించుకుంటారు. పూజారి ముందుగా మట్టి బొమ్మను చేసి ఒక మట్టితో పూసిన వెదురుగంపలో పెడతాడు. గంపకు పసుపు, కుంకుమ పూస్తాడు. గంపలోని బొమ్మకు నెమలి ఈకలు పెడతాడు. దానికి తుర్రం గింజలు కళ్ళుగా పెడతాడు. గంప మీద చీపురు పుల్లలతో చుట్టూ గుచ్చుతాడు. వండిన అన్నం, గంజి ఆ గంపలో పెడతాడు. ఈ విధంగా తయారు చేసిన వస్తువును " గంప దేవర " గా పిలుస్తారు. ఈ గంప దేవరను ఇప్పచెట్టు వద్దకు తీసుకెళ్ళి పూజ చేస్తాడు గ్రామ పూజారి. ఆ తర్వాత ఇప్పచెట్టు మొగ్గల్ని పసుపు నీళ్ళతో కడుగుతారు. కోడి గుడ్డును పైకి విసురుతారు. అది క్రింద పడి పగిలితే ఆ సంవత్సరం ఇప్ప పువ్వులు బాగా రాలుతాయని నమ్ముతారు. ఎండిపోయి రాలిన ఇప్పచెట్టు ఆకుల మీద (గర్భోం అంజటం) తేళ్ళు, పాములు, ఇతర క్రిమిలేవి ఉండకుండా ఈ గంప దేవర తమని కాపాడుతుందని గిరిజనుల విశ్వాసం. అలాగే ఇప్ప పువ్వులకు పసుపు కుంకుమలు రాసి పూజలు చేసి ఒక పాత్రలో నీరు తీసుకొని పుల్లలకు ఆ ఇప్ప పువ్వులు కుచ్చి ఒక్కొక్క ఇప్పపువ్వు పుల్లను కార్తెలు చదువుతుండగా ఆ నీటిలో వేస్తాడు. ఆ విధంగా వేసినప్పుడు ఇప్పపువ్వు కలిగిన పుల్ల మునిగితే ఆ కార్తె లో వర్షాలు కురిసి మంచిగా కాలమయితదని, ఆ పుల్ల తేలితే వర్షాలు ఆ కార్తెలో వర్షాలు పడవని వారు పంటల భవిష్యత్ కాలం తెలుసుకుంటారు. దాన్ని బట్టి వ్యవసాయ కార్యక్రమాలు మొదలు పెడతారు, ఈ పండుగ చేసిన తర్వాత నుండి ఇప్పపూలు ఏరుకుంటారు. ఇప్పపువ్వులు చెట్లనుండి రాలడం అగిపోయిన తరువాత పువ్వులు బాగా ఎండిన తదుపరి మరొకసారి పండుగ చేసుకుంటారు. ఒక రోజు గ్రామస్తులంతా కలిసి ముత్యాలమ్మ గుడికి సాలు పట్టి ప్రతి ఇంటి నుండి తలా కొన్ని ఎండిన ఇప్ప పువ్వులను తీసుకొని వెళతారు. వాటిని అక్కడే కొంత మంది మగవాళ్ళు వేపుడు చేస్తారు. ముత్యాలమ్మకు సేవ ఇచ్చిన కోడి పుంజును కోసి అక్కడే వండి వేయించిన ఇప్పపువ్వులు, ఉడకబెట్టిన మాంసం వేరువేరుగా పొట్లాలుగా కడతారు. మిగిలిన పొట్లాలను మట్టిపెడ్డలతో కట్టి వాటిలో కలుపుతారు. అలా అన్ని సిద్ధంచేసి తరువాత చెట్టుకు ఒక తాడు కట్టి పిల్లలు పెద్దలు అందరూ కలిసి సరదాగా అడుకుంటుండగా, కట్టిన పొట్లాలను కొంత మంది పెద్దవాళ్ళు ఆటాడే వాళ్ళపై విసురుతారు. అలా విసిరినప్పుడు వాళ్ళు వాటిని ఏరుకొని తింటారు. కొంత మందికి మట్టిపెడ్డలతో కట్టిన పొట్లాలు దొరుకుతాయి. అలా సరదాగా పండుగను జరుపుకుంటారు. మరలా ఇద్దరు వరసైన వ్యక్తులు (వదిన మరదళ్ళు)ఆడ మగ వేషం వేసి, మగ వేషంలో ఉన్న వ్యక్తి పోడు కొట్టడానికి వెళ్ళితే, ఆడ వేషంలో ఉన్న వ్యక్తి ఇంటి దగ్గర నుండి అన్నం, కూర వండి దానితోపాటు అంబలి కూడా తీసుకొని వెళ్తుంది. అప్పుడు మగవాడు పెళ్ళాన్ని తిట్టి అలస్యం ఎందుకు అయిందని అడుగుతాడు. అప్పుడు6 కొంత మంది పిల్లలు వచ్చి "అమ్మ నాకు అన్నం, నాకు అంబలి కావాలి" అని అడుగుతుంటే తెచ్చిన వాటిని తల్లిదండ్రులు, పిల్లలు సర్దుకొని తింటారు. ఈ విధంగా సరదాగా కొన్ని సన్నివేశాలతో ఈ యొక్క పండుగ సంబరం ముగుస్తుంది. ఇలా ఇప్పపూల పండుగను కోయవారు సంస్కృతిలో ఒక భాగంగా జరుపుకుంటారు. కానీ ఈ పాత తరం పండుగ కొన్ని గిరిజన ప్రాంతాల్లో మాత్రమే కన్పించడం కొసమెరుపు! కాగా అనేక పోషక విలువలు, ఔషద గుణాలున్న ఇప్ప చెట్ల గురించి అందరికి తెలియాలంటే అవి భవిష్యత్తులో అంతరించిపోకుండా ఉండాలంటే ప్రభుత్వం పునరాలోచించి తెలంగాణ రాష్ట్ర వృక్షంగా ఇప్పచెట్టును గుర్తించవలసిన అవసరం ఉంది.

అక్రమ మద్యం పట్టివేత

కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రజా జ్యోతి మార్చ్ 17 కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో దాత్రిక ప్రభాకర్(48)తన ఇంటిలో అక్రమంగా మద్యాన్ని నిల్వ ఉంచి ఎక్కువ రేటుకు మద్యాన్ని అమ్ముతున్నారని సమాచారం మేరకు ఎస్సై ఇంద్రసేనారెడ్డి వారి సిబ్బంది వెళ్లి దాత్రిక ప్రభాకర్ యొక్క కిరాణా షాపు నందు తనిఖీ చేయగా షాపులో 29 బాటిల్ల మద్యం లభ్యం తదుపరి పంచనామా చేసి సదరు దాత్రిక ప్రభాకరపై కేసు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా అక్రమంగా పట్టణంలో అనుమతి లేకుండా మధ్యాన్ని అమ్మకూడదు ఒకవేళ అలా చేసినచో వారిపైన చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.

అలా ది బెస్ట్...

- ఆత్మవిశ్వాసం తో పరీక్ష వ్రాయండి
- మీరు చదువుకున్న పాఠశాలకు, సిద్దిపేట జిల్లా కు మంచి పేరు తేవాలి
- పదిఫలితాల్లో అగ్రస్థానాన్ని నిలబెట్టాలి
- 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు శుభాశీస్సులు
- మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : నేటి నుండి ప్రారంభం అయ్యే పదవతరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థిని,విద్యార్థులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే, హరీష్ రావు శుభాశీస్సులు తెలిపారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నా. సిద్దిపేట నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించామని.. ఇందుకు విద్యాశాఖ యంత్రాంగం తో కలసి సమీక్ష నిర్వహించి, అన్ని వసతులు కలిపించామని చెప్పారు.మీరు కూడా కష్టపడి చదివారు..మీ కష్టం వృధా కాదు. మీ భవిష్యత్తు పునాది పదవ తరగతే అని. ఇష్టపడి. ఆత్మవిశ్వాసం తో పరీక్షలు వ్రాయండి. ఉత్తమ ఫలితాలు సాధించి సిద్దిపేట నియోజక వర్గం 100శాతం ఉత్తిర్ణత సాధించాలని ఆకాంక్షించారు. మీ అమ్మ నాన్నల ఆశయాలను నెరవేరుస్తారని ఆశిస్తున్నాను. మీరు విజేతలుగా నిలవాలని ఆశీర్వాధిస్తూ నేను ఉత్తరాలు పంపించాను. వాటికి మీ నుంచి, మీ తల్లిదండ్రుల నుంచి విశేషమైన స్పందన రావడం నాకు ఆనందాన్ని కలిగించింది.అదేవిదంగా మీకు ప్రతి రోజు సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహించి ఆల్పాహారం ఏర్పాటు చేసాను, మంచి మార్కులు సాధించిన వారికి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు పొంది ఉన్నత విద్య చదువుతున్నారు. గత రెండేళ్లలో ఉత్తీర్ణత లోనూ, ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడంలో మన జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ఈ స్థానాన్ని నిలబెట్టుకొని ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలి. అన్నారు

పలు గ్రామాల్లో మోస్తారు వర్షానికి సాగులో ఉన్న పంటల నష్టం

ఝరాసంగం, మార్చ్ 17(ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లాలో శనివారం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. కొద్దిరోజుల నుంచి ఎండలు దంచి కొడుతున్నాయి. ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం తో ప్రజలుకు ఉక్కపోత నుండి ఉపశమనం లభించినట్లు అయింది. ఝరాసంగం మండలంలోని పలు గ్రామాల్లో మోస్తారుగా రాత్రి భారీ వర్షం కురిసింది. మండలం పరిధిలోని బర్దిపూర్, పొట్టి పల్లి, కుప్పా నగర్, మచునూర్, ఝరాసంగం గ్రామంలో వర్షం కురిసింది. పలు గ్రామాల్లో సాగులో ఉన్న జొన్న, గోధుమ, శనిగ, మామిడి పూత, నేలరాలింది. ఝరాసంగం వ్యాప్తంగా 4.8 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదయింది. చిలేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని చిలేపల్లి, చిలేపల్లి తండా, ఎల్గోయి, బర్దిపూర్ రాత్రంతా కరెంటు లేక ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారు.

అశోక్ కుమార్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తరపున విద్యార్థినీలకు ప్యాడ్ల పంపిణీ

శివంపేట, ప్రజాజ్యోతి: శివంపేట మండలం గూడూరు గ్రామంలో గల కస్తూర్బా గురుకుల పాఠశాలలో అశోక్ కుమార్ ఎడ్యుకేషనల్ సొసైటీ తరపున సూర్య కుమార్ గౌడ్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను పంపించడం జరిగింది.ఈ సందర్భంగా సూర్యకుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలపై దృష్టి పెట్టాలని,సాధించాలని కోరారు.

కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : కురుమలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సిద్దిపేట జిల్లా కురుమ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలుపుల రాములు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో సిద్దిపేట జిల్లా కురుమ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కురుమ మహిళా దినోత్సవం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులతో కలిసి కాకుండా మెజారిటీ జనాభా ఉన్న కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్వామి, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కోరే ఎల్లయ్య, నాయకులు జిందం రాజమల్లయ్య, కంతుల రమేష్, ఉద్యోగ సంఘం నాయకులు కంతుల లక్ష్మణ్, వెంకట్, కంతుల రాములు, కోరే రాములు, ఆలేటి రమేష్ పాల్గొన్నారు.

జహీరాబాద్ పార్లమెంట్ టిపిసీసీ ఎస్టి సెల్‌కో ఆర్డినేటర్‌గా బానోత్ రాజు నాయక్

జహీరాబాద్, మార్చ్ 17(ప్రజా జ్యోతి న్యూస్) జరుగబోయే పార్ల మెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేస్తాను. నను నియమించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వైద్య ఆరో గ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కీ తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్తే జావత్ బేల్లయ్య నాయక్ కి నా హృదయ పూర్వక ప్రత్యేక ధన్య వాదాలు నాపై నమ్మకంతో జహీరాబాద్ పార్ల మెంట్ ఎస్టి సెల్ కో ఆర్డినేటర్ గా బానోత్ రాజు నాయక్ ను నియ మించడంతో హర్షం వ్యక్తం చేశారు. నాకు ఇంకా బాధ్యతలు పెరిగాయ ని పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం ప్ర తి మండలం, ప్రతి గ్రామంలో తిరిగి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కార్ గెలుపు కోసం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యిన వంద రోజుల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి లోటు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని ఆదాయాన్ని పెంచి దుబారా ఖర్చులు తగ్గించి వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్న తీరును ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేసారు.

పోలీస్ చెక్ పోస్ట్ కేంద్రాలను ప్రారంభించిన డిఎస్పి వెంకట్ రెడ్డి

ఎలక్షన్ దృశ్య ప్రతిష్టంగా వాహనాల తనిఖీలు తస్మాత్ జాగ్రత్త

నాగల్గిద్ద మార్చ్ 17(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా నాగల్గిద్ద మండల పరిధిలోని కరస్గుత్తి బార్డర్ సరిహద్దుల్లో పోలీస్ చెక్ పోస్ట్ కేంద్రాన్ని ఆదివారం డిఎస్పి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వాహనాలను డిఎస్పి నేతృత్వంలో తనఖీ నిర్వహించారు. రెడ్డి. డిఎస్పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా తెలంగాణ కర్ణాటక సరిహద్దులో ఉన్న మండల పరిధిలోని మోర్గి కరస్గుత్తి గ్రామాల సమీపంలో పోలీస్ చెక్ పోస్ట్ ఎలక్షన్ పూర్తయ్యే వరకు సిబ్బంది చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం పలు వాహనాలను తనకఖీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో నాగల్గిద్ద ఎస్సై సిద్ధిరాములు, ఏఎస్ఐ అంజిరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- రైతు వ్యతిరేక ద్రోహికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతాం

నారాయణ్ ఖేడ్ మార్చ్ 17(ప్రజజ్యోతి): సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక పేద మధ్యతరగతి మరియు దళితులకు ఎలాంటి న్యాయం చేయకుండా,నల్లధనం వెలికి తీస్తామని గొప్పలు చెప్పి నేడు బడా బాబులకు అండగా నిలిచిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. యువత విషయంలో ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీఇచ్చి యువతకు అన్యాయం చేశారన్నారు. రైతులకు వ్యతిరేక చట్టాలు అమలు చేసి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన బుద్ధి రైతులే చెప్తారని ది మావ్యక్తం చేశారు. ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తామని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎలక్షన్లు ఒక సీటు ఏ విధంగా అయితే ఇచ్చారు అదేవిధంగా నేడు పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ పార్టీకి ఒక స్థానాన్ని కేటాయించలని వారు పేర్కొన్నారు. జైరాబాద్ పార్లమెంటు స్థానానికి ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థికి గెలుపుకు కృషి చేస్తామన్నారు. సిపిఐ కార్యదర్శి ఆనంద్ నాయకులు చిరంజీవి అజార్ మైబు అశోక్ ఇసాక్ ప్రేమ్ నర్సింలు సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావు పేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తోగుట మార్చ్ 17 (ప్రజాజ్యోతి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకట్రావుపేట 1993నుండి1998వరకు బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటరావుపేట లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేము వెంకట్రావు పేటలో 6వ తరగతి నుండి పదవ తరగతి 26 పూర్తయిన తర్వాత మళ్లీ సంవత్సరాల తరువాత ఈ విధంగా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మేము ఈ రోజు ఇంత గొప్ప స్థాయికి రావడానికి మా గురువులే కారణమని తల్లి, తండ్రి తరువాత ఎవరైనా గురువులను గౌరవించాలన్నారు. త్రిమూర్తులు అంటే తల్లి, తండ్రి, గురువు అన్నారు. మేము గురుదక్షణ కింద వారికి ఏమిచ్చినా కాని వారు రుణం తీర్చుకోలేమని తెలిపారు. ప్రతి వ్యక్తి తన జీవితంలో కత్తిపోటు తప్పిన గాని కలంపోటు తప్పదన్నారు. ఒక చిన్న అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ దేశ అత్యున్నత పదవి అయిన ప్రధాని, రాష్ట్రపతి వరకు ఎవరైనా పాఠశాలకు వెళ్లకుండా గురువుల చేత విద్య బుద్ధులు అభ్యసించకుండా సాధించలేమన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని అలాంటి గొప్ప ఉపాధ్యాయులు మాకు దొరకడం ఎంతో అదృష్టమని అన్నారు. మాకు తల్లిదండ్రులు జన్మనిచ్చి ఈ ప్రపంచానికి పరిచయం చేస్తే మేము ఇంత గొప్ప స్థాయికి ఎదగడానికి మా గురువులే కారణమన్నారు. జీవితాంతం మా గురువులకు రుణపడి ఉంటామని వారిని ఎల్లవేళలా గుర్తించుకుంటామని తెలియజేశారు. అలాగే గురువులు నాగరాజు. రామ్ రెడ్డి మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులందరినీ కలుసుకోవడం చాలా సంతోషకరం అన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు తమ కంటే ఉన్నత స్థాయికి ఎదిగితే దానికి మించిన గురుదక్షిణ లేదన్నారు. విద్యార్థులదరూ గొప్ప స్థాయికి ఎదిగి సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు.

మెగా వైద్య శిబిరం విజయవంతం

తొగుట మార్చ్ 17 (ప్రజా జ్యోతి) తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామంలో విశ్వ హాస్పిటల్ సిద్దిపేట వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఉచితం మెగా వైద్య శిబిరం విజయవంతమైంది వెంకటరావుపేట గ్రామం తో పాటు మంతూరు, జప్తిలింగారెడ్డిపల్లి,లింగాపూర్, యల్ బంజరపల్లి, రాంపూర్, చందాపూర్ గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవడం జరిగింది. దాదాపు 800 మందికి ఓపి జనరల్ లో చూడడం జరిగింది. కార్డియాలజీ, న్యూరో సర్జరీ, యూరాలజీ ,ఇన్ ఫెర్టిలిటీ మరియు గైనకాలజీ, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్,డెంటల్ మరియు ఓరల్ అండ్ మ్యాక్సీనో ఫేషియల్ సర్జరీ సంబంధించిన నిపుణులైన డాక్టర్లచే పలువురికి ట్రీట్మెంట్ చేయడం జరిగింది. అవసరమైన మెడిసిన్లు కూడా ఇవ్వడం జరిగింది. కొంతమందిని మెరుగైన వైద్యం కోసం వివిధ ఆస్పత్రికి రిఫర్ చేయడం జరిగింది. వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాటర్,పండ్లు సదుపాయాలు చేయడం జరిగింది.మిత్ర వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల విశ్వ ఆసుపత్రి అధినేత డాక్టర్ సంపత్ కుమార్ ని అభినందించడం జరిగింది పలువురు నాయకులు ఆయనను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కాకుండా జిల్లాలో కూడా విశ్వ హాస్పటల్ ఆధ్వర్యంలో మెగా శిబిరాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజలంతా దాని వినియోగించుకొని అవసరమైన ఆరోగ్య సదుపాయాలు పొందుతూ బాగుంటుంది అని సూచించారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, యువకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

- పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న
- మండల విద్యాధికారి బండి నరసమ్మ

రాయపోల్ మార్చి 18 (ప్రజా జ్యోతి): దౌల్తాబాద్ మండలంలోని పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని మండల విద్యాధికారి బండి నరసమ్మ సూచించారు దౌల్తాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల దౌల్తాబాద్ మరియు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల లింగరాజు పల్లి రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల నిర్వహణకు కావలసిన సిబ్బందిని చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ ని నిర్వహణకు సరిపడా ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కావలసిన ఫర్నిచర్ ను, త్రాగునీరు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల దౌల్తాబాద్ నందు 220 మంది విద్యార్థులు అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల యందు 212 మంది విద్యార్థులు మొత్తం రెండు పరీక్ష కేంద్రాలలో 432 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులు ఎటువంటి మానసిక ఆందోళన చెందకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో సూపరిండెంట్లు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ రాజగోపాల్ రెడ్డి,వెంకట లక్ష్మి,చంద్రయ్య, లక్ష్మయ్య స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సి ఆర్ పి గాడి రాజుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

పదోవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

- ఎస్సై మహిపాల్ రెడ్డి
- ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు

సిర్గాపూర్ మార్చ్ 17(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో, పరిధిలోని 10వ తరగతి పరీక్ష కేంద్రాలు సిర్గాపూర్, కడ్పల్ సెంటర్ల వద్ద ఈ నెల సోమవారం 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగే పదోవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నాయని సిర్గాపూర్ ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపారు. సిర్గాపూర్, కడ్పల్ పరీక్ష సెంటర్లకు పరీక్ష రాసే విద్యార్థులు తప్ప ఎవ్వరు సమీపంలో ఉండరాదు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్ష సెంటర్ల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

భద్రాచల కల్యాణానికి గోటి తలంబ్రాలు తయారుచేస్తున్న భక్తులు

- తలంబ్రాల్లో పాల్గొన్న భక్తకోటి రామరాజు

రాయపోల్ మార్చి 17 (ప్రజా జ్యోతి): శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని వడ్లను ఒలిచి తలంబ్రాలుగా వాటిని తయారుచేసి భద్రాచల సీతారాముల కల్యాణానికి అందించాలనే సంకల్పంతో ఆదివారం నాడు గజ్వేల్ కృష్ణాలయంలో భక్తులు గోటితో తలంబ్రాలను తయారుచేసి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారికి అందజేశారు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు గారు మాట్లాడుతూ భకులందరూ రామనామ స్మరణ చేస్తూ గోటితో తలంబ్రాలు భక్తితో ఒలిచి అందించడం వారి రామభక్తికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మేము ఒలిచిన తలంబ్రాలు భద్రాచల కల్యాణానికి వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. రామకోటి రామరాజు వల్ల ఈ అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాలయంలో అధ్యక్షులు ఎలగందుల రాంచంద్రం, దూభకుంట మెట్రాములు, బండి శ్రీను, జైహింద్, దశరథం, దూభకుంట నాగమణి, ఎలగందుల బాలమని పాల్గొన్నారు.

శిరిడీలో భవాని క్లాసికల్ డాన్స్ అకాడమీ కళా ప్రదర్శన

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : షిరిడి సాయిబాబా శతాబ్ది మండపంలో జరిగిన కళ వైభవంలో సిద్దిపేటకు చెందినటువంటి శ్రీ భవాని క్లాసికల్ డాన్స్ అకాడమీ. సిద్దిపేట పట్టణానికి చెందిన డాక్టర్ జి.భవాని విజయ్ వారి శిష్య బృందం 24 మంది విద్యార్థులతో కలిసి శిరిడి సాయిబాబా మహారాష్ట్రలో కళ ప్రదర్శన చేయడం జరిగింది అందులో భాగంగాఓం నమశ్శివాయ సూత్రం.అమ్మవారిశృతి.ఐగిరి నందిని .వినాయక కౌతమ్. పుష్పాంజలి.ఘననాయక దశావతారాలు. ముద్దుగారే యశోద . శివశృతి.లింగాష్టకం గంగాధర, సాయిబాబా గీతాలపై మరియు పేరిని నృత్యం. కూచిపూడి అంశాల పైన. ప్రదర్శించారు ప్రదర్శనలో డాక్టర్ జి భవాని విజయ్ వారి శిష్య బృందం ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థులతో కళా ప్రదర్శన చేయించడం అలాగే రాబోయే కాలంలో ఇలాంటి ప్రదర్శనలు చాలా అవసరమని విద్యార్థులు ఇలాంటి ప్రదర్శనలకు మొగ్గుచూపాలన్నారు ఎంతగానో అలరించిన భవాని శిష్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సునీల్ జాదే, కాశి అన్నదాన ఆర్యవైశ్య సత్రం సభ్యులు చల్ల ప్రకాష్, భూమా నాగేశ్వరరావు, జిల్లా ప్రకాష్, అల్లాడి ఈశ్వర్, సైకిల్ స్వామీజీ ఆశ్రమం శ్రీమతి పావని, నవనాథ్ , సిద్దిపేట శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం చైర్మన్ కొండ కృష్ణమూర్తి, పాల్గొని అనంతరం నృత్య కళాకారులను సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టు సరి కాదు

చిన్నకోడూర్ ,మార్చి 17(ప్రజా జ్యోతి): బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు సరికాదు ఎన్నికల నోటిఫికేషన్ ఒక రోజు ముందే కావాలని మాజీ సీఎం కేసీఆర్ ను ఇబ్బందు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత ను అక్రమంగా అరెస్టు చేశారని ఆరో పించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గు జ్జ రాజు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అరెస్టు ప్రజాస్వామ్య కం,అక్రమం నైతికమంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల కుట్రలు, ఎన్ని అరెస్టులు, చేసిన ఎంత మంది ఈడీలు, మోడీలు వచ్చిన భయపడే లేదని అన్నారు. ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలి లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ ఎస్వి ఆందోళనకార్యక్రమాలుచేపడతామని అన్నారు.

ప్రధాని మోడిని కలిసిన బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు సదానంద్ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 17(ప్రజాజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు, నారాయణ పేట ప్రభారీ టి. సదానంద్ రెడ్డి కలిశారు. దేశం మెచ్చిన నాయకుడు,140 కోట్ల జనాభాను

తన కుటుంబంలో భాగంగా భావించి పరిపాలిస్తున్న ప్రపంచ నాయకుడు నరేంద్ర మోడీ తాకిన ఆ క్షణం ఎంతో అపురూపమైందని అన్నారు. ఒక ఛాయ్ వాలాగా మొదలై ప్రపంచ నాయకుడుగా ఎదిగిన మీరే మాకు స్ఫూర్తి , ఆదర్శప్రాయమన్నారు. నరేంద్ర మోడీని నాగర్ కర్నూల్ విజయ సంకల్పం బహిరంగ సభకు ముఖ్య నాయకులతో కలిసి స్వాగతం పలకడం జరుగుతుందని చెప్పారు.

ఒత్తిడి లేకుండా 10వ తరగతి వార్షిక పరీక్షలు రాయాలి

- ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురైతే డయల్ 100 కి కాల్ చేయాలి
- పరీక్ష రాస్తున్న విద్యార్థులందరికి అల్ ది బెస్ట్ తెలిపిన
- జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి17 (ప్రజాజ్యోతి): జిల్లాలో నేటి నుండి మొదలవుతున్న10 వతరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికి జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా

ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 10 వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్ష కేంద్రాల దగ్గర ఎవ్వరు గుంపులు గుంపులుగా గుమికూడి ఉండవద్దని అమ్నారు, పరీక్ష కేంద్రాల లోపలికి సెల్ ఫోన్ తీసుకోని వెళ్ళడానికి ఎవరికీ అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉన్న జిరాక్స్ కేంద్రాలు పరీక్ష సమయం లో ముసివేసుకోవాలని. ఎవరైనా పరీక్ష కేంద్రాల దగ్గర చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతమైన వాతావరణం లో పరీక్షలు రాయాలని, ఎలాంటి భయందోళనలకు లోనుకకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసుకోవాలని సూచించారు, విద్యార్థులందరు సమయపాలన పాటిస్తూ ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని, ఎక్కడ ఎవరికైనా ట్రాఫిక్ ఇబ్బందులు కల్గితే డైల్ 100 కి కాల్ చేసి పోలీస్ అధికారులకు తెలియజేయాలనీ ఎస్పీ సూచించారు.

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజా ప్రతినిధులు సహకరించాలి

– జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ ప్రతినిధి, మార్చి17 (ప్రజా జ్యోతి):
వికారాబాద్ జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా రాజకీయ ప్రజా ప్రతినిధులు సహకరించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. కలెక్టరేట్లోని తన చాంబర్లో

ఎన్నికల నియామవళి అమలు, విధివిధానాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆదివారం అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు వీలుగా సహకరించాలన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఎన్నికలు సాఫీగా, సజావుగా జరిగేలా సహకరించాలన్నారు. ఎన్నికల నియమావళి ని ఉల్లంఘన పాల్పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటా మని ఆయన అన్నారు. పార్టీలు గానీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, పార్టీలు గాని అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనను పాల్పడకూడదని ఆయన సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సౌకర్యాలను సమకూర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు.
ఈ సమావేశంలో వికారాబాద్ డిప్యూటీ తాహాసిల్దార్ రాజేందర్, బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఎం ప్రతి నిధులతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకోని వ్యక్తి మృతి

పరిగి, మార్చి 17 : (ప్రజా జ్యోతి)
పూడూరు మండలం సోమన్గుర్తి గ్రామ శివారులో షికార స్టీల్ ఫ్యాక్టరీ దగ్గర గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. పరిగి మండలం సైదుపల్లి గ్రామానికి చెందిన చాకలి మొగులయ్య (40)

శనివారం రాత్రి 8 గంటల సమయంలో తన అత్త మామ దగ్గర సిగిగాయి పల్లి గ్రామంలో ఉన్న తన భార్య ఆరోగ్యం బాగా లేనందున చూడడానికి వెళ్ళాడు అదే రోజు తన ద్విచక్ర వాహనంపై తిరిగి పరిగి వైపు వస్తుండగా సోమన్గుర్తి శివారులో గల షికారా స్టీల్ ఫ్యాక్టరీ దగ్గర గుర్తు తెలియని వాహనం చాకలి మొగులయ్య ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అతనికి తలకు ముఖానికి, కాలుకు బలమైన గాయాలు కావడంతో అతడు సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మాదాపూర్ లో హెడ్ కానిస్టేబుల్ గా వున్న మృతుడి అన్న చాకలి సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెన్గోముల్ ఎస్సై ఎస్. మధుసూదన్ రెడ్డి తెలిపారు.

100 రోజుల కాంగ్రెస్ పార్టీ పాలనలో పారదర్శకమైన మార్పులు తెచ్చాం...

పరిగి, మార్చి 17 : (ప్రజా జ్యోతి)
పరిగి పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలన సందర్భంగా ఆదివారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతు గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం పాలనలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది అని.. వికారాబాద్ జిల్లా కి సాగునీరు అందించడానికి ప్రభుత్వము తరపున కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్ట్ ల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 100 రోజుల్లో పరిగి నియోజకవర్గం లో 4770 కోట్ల నిధులు మంజూరు చేయించి అభివృధి పథంలో ముందుకు సాగుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో అభివృధి పథకాలు తెచ్చామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచినటువంటి 6 గ్యారెంటీ లలో 80% హామీలు నెరవేచ్చాం

అని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత అభివృది చేస్తమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ మోడల్ స్కూల్ లో పేరుకుపోతున్న చెత్త.

– పరిశుభ్రత లేకపోతే అనారోగ్య సమస్యలు తప్పవు అంటున్న ప్రజలు.

నవాబు పేట్ మార్చి 17 (ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల వెనక భాగంలో చెత్త రోజు రోజుకు పేరుకు పోతుందని మండల కేంద్రంలోని ప్రజలు తెలిపారు. స్కూలు వెనుక భాగంలో ఉన్న చెత్త వలన విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రంగా ఉంచవలసిన తెలంగాణ మోడల్ స్కూల్ ని మరి అధికారులు ఎందుకు ఆ చెత్తను గుర్తించలేకపోతున్నారని చెత్త అదే విధంగా పేరుకు పోతే అందులో నుండి దోమలు ఎక్కువగా వచ్చి విద్యార్థులు అనేక అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉందని విద్యార్థి తల్లిదండ్రులు మండల కేంద్రంలోని ప్రజలు తెలిపారు. ఆదర్శంగా ఉండవలసిన మోడల్ స్కూల్ లోనే ఈ విధంగా చెత్త పేరుకు పోతే మరి ఉన్నత స్థాయి అధికారులు స్పందించకపోవడం విడ్డూరమన్నారు. మోడల్ స్కూల్ చుట్టూ పరిసర ప్రాంతాలను కూడా ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షించి పరిశుభ్రత లేని చోట పరిశుభ్రపరచే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు అనారోగ్యం పాలైన తర్వాత హుటాహుటి ప్రయత్నాలు చేయడం కంటే ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రపరుచుకోవాలని తెలిపారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు అక్కడ ఉన్న పరిసర ప్రాంతాలను పర్యవేక్షించి పరిశుభ్రపరిచే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామాల్లో ఐక్యమత్యం వెల్లివిరియాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

కాంగ్రెస్ పార్టీలో చేరిన యువ నాయకుడు "జి. గోపాల్ రెడ్డి"

అయ్యవారిపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నుండి 50 మంది కాంగ్రెస్ లో చేరిక

పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని పిలుపు

కొత్తూరు మార్చి 17 (ప్రజా జ్యోతి)
గ్రామ సీమలో ప్రజల మధ్య నాయకుల మధ్య ఐక్యమత్యం వెల్లివిరియాలని అందరూ సంఘటితమై గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" పిలుపునిచ్చారు. ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ యువనాయకుడు గోటిక గోపాల్ రెడ్డి మరో 50 మందికి పైగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రాతి బాలరాజ్ గౌడ్,

గ్రామ నాయకుడు భరత్ సింహారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో పెద్ద ఎత్తున చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి గోపాల్ రెడ్డి తదితరులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలు అందరూ కలిసిమెలిసి గ్రామాల్లో శాంతి వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. గత పది ఏళ్లుగా అభివృద్ధికి నోచుకొని గ్రామాలను సంఘటితంగా అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.
తన శక్తివంచన లేకుండా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అదేవిధంగా దేశంలో కూడా ప్రజా ప్రభుత్వం రాబోతుందని యువ నాయకుడు రాహుల్ గాంధీ కీలకపాత్ర పోషిస్తారని గ్రామాల్లో ప్రతి కుటుంబంలో అందరూ కాంగ్రెస్ పార్టీని బలపరిచి మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యునిగా వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వంశి చంద్ రెడ్డి నిరాడంబరుడు అని అతను గెలిస్తే పాలమూరు జిల్లాకు ప్రగతి వన్నెలు అద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. యువతకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రభంజనం గ్రామాల్లో సృష్టించాలని సూచించారు. ఆయా గ్రామాలలో ప్రజలతో మమేకమై రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఒక సంచలనం సృష్టించాలని యువతను కోరారు.
నా శక్తివంచన లేకుండా కృషి చేస్తా – యువనేత గోపాల్ రెడ్డి
నా శక్తివంచన లేకుండా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అడుగుజాడల్లో గ్రామాల అభివృద్ధికి పార్టీ ప్రతిష్టతకు కృషి చేస్తానని కాంగ్రెస్ యువ నాయకుడు గుటిక గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే శంకర్ దిశా నిర్దేశంతో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలం పెంచేందుకు యువత దోహదపడుతుందని అన్నారు. ప్రజాపాలనతో ప్రజల మనసును రంజింపజేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై ఈ పార్టీలో తన అనుచరులతో చేరినట్లు చెప్పారు వందలాదిమంది కాంగ్రెస్ పార్టీలో త్వరలో చేరబోతున్నారని గోపాల్ రెడ్డి ప్రకటించారు. వంశీచంద్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
పార్టీలో చేరిన వారు వీరే..
ఫరూక్ నగర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంద్రతి బాలరాజు గౌడ్, గ్రామ నాయకులు భరత సింహారెడ్డి అంజన్ రెడ్డి మాధవరెడ్డి పురుషోత్తం రెడ్డి రఘుపతి రెడ్డి, ఎస్టీ సెల్ నాయకులు గణేష్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు తిక్కన్న తదితరుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గోపాల్ రెడ్డితో పాటు రాజ్ కుమార్ లింగమయ్య బాలరాజ్ రాములు చందు రామస్వామి రాజేష్ పవన్ వెంకటేష్ శ్రీధర్ విజయ్ వీరేష్ అరుణ్ కుమార్ శేఖర్ శివకుమార్ రాజశేఖర్ హరీష్ రెడ్డి ఆంజనేయులు, పెంటయ్య శ్రీను తిరుపతి రాజు రమేష్ శీను రవి నరసింహ కుమార్ వినోద్ యాదయ్య వెంకటయ్య బీరయ్య దశరథ్ పవన్ చరన్ ఉదయ వర్ధన్, యాదయ్య నరసింహులు శివకుమార్ యాదయ్య గొల్ల నరసింహులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

హిందుత్వం' అంటే అన్ని వర్గాలను కలిపే వారధి

బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి

శేరిలింగంపల్లి,మార్చి17(ప్రజాజ్యోతి):
'హిందుత్వం'అనేది ఒక మతం కాదని,దేశంలోని అన్ని వర్గాలను కలిపే ఒక వారధి అని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి స్పష్టం చేశారు.గచ్చిబౌలిలోని విస్పర్ వ్యాలీలో ఆదివారం అల్పాహార సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందుత్వం కోసం ఒక్కొక్కరు ఒక్కొక్కటి చెప్తారని,అవేమీ సరైనవి కావని,ఆర్ఎస్ఎస్, బీజెపీ చెప్పేవే సరైనవన్నారు.రామ మందిర నిర్మాణం కోట్లాది మంది భారతీయుల కల అన్నారు.ఆ కలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సాకారం చేశారన్నారు.ఈ మందిర నిర్మాణానికి దేశంలోని కోట్లాది మంది ప్రజలు తమవంతుగా విరాళాలు అందించారన్నారు.ధనిక, పేద, పట్టణం,గ్రామం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ మహత్తర ఘట్టంలో పాలుపంచుకున్నారని తెలిపారు.పది, ఇరవై,వంద ఇలా తమకు తోచిన కాడిన ఆ శ్రీరామచంద్రుడి ఆలయ నిర్మాణానికి విరాళాల రూపంలో అందజేశారన్నారు.కోట్లాది మంది భారతీయుల కల సాక్షాత్కారం అయిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న భక్తులు ఆ శ్రీరామచంద్రుడి దర్శనం కోసం వెల్లువలా తరలి వెళ్తున్నారని చెప్పారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని

తెలిపారు. దేశం మరింత ముందుకు పోవడానికి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు.జాతీయ స్థాయిలో స్థిరమైన ప్రభుత్వం ఉంటే దృఢమైన నిర్ణయాలు తీసుకుంటారనడానికి బీజేపీ ప్రభుత్వ పదేళ్ల పాలనే నిదర్శనమన్నారు.తెలంగాణలో అత్యధిక లోక్‌సభ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు.చేవెళ్లలో ప్రతి ఒక్కరూ బీజేపీకి ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

రాజకీయాలు శాశ్వత్వం కాదు

ఎన్నికలు వస్తాయి–పోతాయి
బంధుత్వం స్నేహాన్ని దూరం చేసుకోకండి
మాజీ సర్పంచ్ రవీందర్

బషీరాబాద్ మార్చి 17 ప్రజా జ్యోతి
రాజకీయాలు శాశ్వతం కాదు ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి, బంధుత్వాలలు, స్నేహాన్ని, పార్టీలు ఏవైనా సరే రాజకీయాల కోసం దూరం చేసుకోకండి, బషీరాబాద్ మండల్ కొత్లాపూర్ గ్రామం ,మాజీ సర్పంచ్ రవీందర్ ప్రస్తుత ఎన్నికల సమయంలో ఇది అందరం పాటిద్దాం అని అన్నారు. ఇప్పటి పరిస్థితుల్లో నువ్వు నమ్ముకున్న నాయకుడు రేపు నువ్వు ద్వేషించే పార్టీలో చేరొచ్చు అప్పుడు నీ పరిస్థితి ఏంటి అందుకే మన స్నేహితులు ఎదురుపడినప్పుడు, నీ బంధుమిత్రులు, మీ చిరునవ్వే శాశ్వతం

అవ్వాలి, ఇప్పుడు జరిగే పరిస్థితిలో రాజకీయాలను ఎవరు కూడా అంత వ్యక్తిగతంగా సీరియస్ గా తీసుకోకండి, స్నేహాలు, కుటుంబాలు, బంధాలు, బంధుత్వాలు, చాలా గొప్పవి విలువైనవి, అనవసరంగా రాజకీయాల కోసం మంచి స్నేహితులను బంధుత్వాలను వదులుకోవద్దు, రేపు నీకు ఏదైనా సమస్య వస్తే రాజకీయ నాయకులు వస్తారో లేదో తెలియదు కానీ, అదే కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు నీ వెంట నిలుస్తారు. మనం రామాయణంలో కథ విన్నాం, రావణ రాజ్యంలో ఉండి కూడా విభేషునుడు చెడిపోలేదు, రామరాజ్యంలో ఉండి కూడా మన వాళ్ళందరూ సత్యవంతులు కాదు, అందుకే మనం ఎక్కడున్నామ్ అన్నది ముఖ్యం కాదు మన స్వభావాన్ని, మన పద్ధతులను, ఎలా ఉంచుకున్నాం అన్నది ముఖ్యం. మీ ఆలోచనలను చంపే ఆవేశం కంటే నీలో ఉన్న అహంకారాన్ని అనిచివేసే సహనం నీలో ఉంటే చాలు, కోపంలో మౌనాన్ని, కష్టాల్లో నిజాయితీని అంటిపెట్టుకొని ఉంటేనే మన భవిష్యత్తు అన్ని విధాలుగా మంచిగా ఉంటుందని, ప్రస్తుత ఎన్నికల సమయంలో ఇట్టి విషయాలను అందరం పాటిద్దాం, మనమందరం బాగుందా, అని కొత్లాపూర్ మాజీ సర్పంచ్ రవీందర్ పేర్కొన్నారు.

కమీషనర్ హెచ్ఎండిఏ కలెక్టర్, రంగారెడ్డి ఆర్డీవో రాజేంద్రనగర్ కు ఫిర్యాదు చేసిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి

శేరిలింగంపల్లి, మార్చ్ 17 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని సర్వే నంబర్ 100 మియాపూర్ స్టెటస్కో ఉన్న ప్రభుత్వ భూమి కాపాడాలని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. 5,6 అంతస్తుల నిర్మాణాలపై, దాదాపు 10 కోట్ల విలువైన ప్రజల ఆస్తిని కాపాడి నిర్మాణాలు కూల్చివేయాలనీ జనం

కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారులకు డిమాండ్ చేశారు. మియాపూర్ స.నెం. 100, ప్రభుత్వ భూమి హైకోర్టు ప్రభుత్వ భూమిగా తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు స్టెటస్కో తీర్పు ఇచ్చింది. హెచ్ఎండీఏ ఆధీనంలో ఉన్న ఈ భూమిని అధికారులు కాపాడ్డంలో వైఫల్యం చెందారు. లోకాయుక్త మెట్టికాయలు వేసినా అధికారులు నిద్రమత్తు వీడడం లేదు అని ఆయన అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తుంటే ఫిర్యాదు వచ్చాక కూడా చర్యలు తీసుకోని అధికారులను ఏమనాలి. ప్రలోభపడ్డారనే అనుమానాలు రాక తప్పడం లేదు. మియాపూర్, ప్రశాంత్ నగర్ లో నిర్మిస్తున్న పై నిర్మాణంపై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని 'జనం కోసం' అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం..!

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
కొత్తూరు మున్సిపాలిటీలో స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్
విజేతలకు మొదటి బహుమతిగా రూ.50,000 అందజేసిన "ఎమ్మెల్యే శంకర్"

కొత్తూరు మార్చి 17 (ప్రజా జ్యోతి)
క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కార్యకర్తలకు సూచించారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఎమ్మెల్యే శంకర్ తో పాటు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి మాజీ సర్పంచ్ జండాగూడెం సుదర్శన్ గౌడ్, జగన్, కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్, ఎస్సీ సెల్ నాయకులు

సురేందర్,ఎంపీటీసీ ఇందూరి శ్రీనివాస్ రవీందర్ తుప్పర రమేష్,గోవింద నాయక్,నవీన్ చారి,అంజి నాయక్,జంగ నరసింహ,కుమారస్వామి, చిలకమర్రి నరసింహ,తేజేశ్వర్, పెంటయ్య,విక్రం,రామకృష్ణ పలువురు మండల నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరాక దారుఢ్యం లభిస్తుందని తెలిపారు.షాద్ నగర్ నియోజకవర్గంలో క్రీడా పోటీల నిర్వహణకు సంపూర్ణ సహకారం అందించడంతో పాటు ప్రభుత్వం తరపున క్రీడా పోటీలో నిర్వహిస్తున్నామని తెలిపారు.రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనబోయే నియోజకవర్గ క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. యువత ఆవేశాలకు పోకుండా సమన్వయంతో ఆలోచించి పార్లమెంటు సభ్యుడు వంశీచందర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. వంశీచంద్ రెడ్డిని గెలిపిస్తే పార్లమెంట్ పరిధి ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ నిర్వాహకులకు 50వేల రూపాయలు మొదటి బహుమతిగా ఎమ్మెల్యే ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిటిసి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. నిర్వాహకులు ఇప్పల వెంకటేష్, సిద్ధాంత్ కుమార్, వెంకట్, మామిళ్ళ సురేష్ తదితరులు ఎమ్మెల్యే తదితర ఆహ్వానితులను అభినందించారు.

మటన్, చికెన్ షాప్‌లపై దాడులు నిర్వహించిన మున్సిపల్ అధికారులు

– పలువురు వద్ద ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్న అధికారులు

మెట్‌పల్లి ప్రతినిధి మార్చ్ 17 (ప్రజా జ్యోతి) : మెట్పల్లి పట్టణంలో మటన్, చికెన్,ఫిష్ షాప్ లపై మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ఆధ్వర్యంలో మటన్ షాపులు చికెన్ షాపులు, ఫిష్ షాపులపై దాడులు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అపరిశుభ్ర ప్రదేశంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అనారోగ్య స్థితిలో ఉన్న మేకలను, గొర్రెలను, కోళ్లను, ఫిష్ లను కోసి అమ్మినచో మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన మటన్, చికెన్, ఫిష్ లను అందించాలని ఈ సందర్భంగా నిర్వాహకులను హెచ్చరించారు. మటన్ చికెన్ ఫిష్ యజమానులు డిజిటల్ కాంటాను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడి నట్లయితే భారీగా జరిమానా విధిస్తామన్నారు. జూట్ బ్యాగులు వాడాలన్నారు. మటన్, చికెన్, ఫిష్ అమ్మే నిర్వాహకులు మంచి స్థలంలో పెట్టుకొని అమ్మాలని, డ్రైనేజీ నీరు దగ్గర పెట్టి అమ్మినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు ప్రజలు కూడా ఇంటి వద్ద నుండి టిఫిన్ బాక్స్ తెచ్చుకోవాలని కోరారు. మటన్, చికెన్, ఫిష్‌ల వేస్టేజ్‌ను మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని పలువురికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ముజీబ్, నరేష్, అశోక్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

కరాటే ప్రతిభలో బెల్టులు

సాధించిన మెట్‌పల్లి కరాటే విద్యార్థులు

మెట్‌పల్లి ప్రతినిధి మార్చ్ 17 (ప్రజా జ్యోతి) : జె.కె.ఎ.ఐ షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల ప్రధాన శిక్షకులు పి. వంశినాయుడు అధ్వర్యంలో బెల్ట్ ప్రశంసా పత్రాల ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం మెట్ పల్లి కుబ్సింగ్ కుంట పార్క్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్, అల్ రౌండర్ గంగాధర్, శివ చేతుల మీదుగా కరాటే విద్యార్థులకు బెల్టులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఎంతో ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన శిక్షకులు పి. వంశినాయుడు, అల్ రౌండర్ గంగాధర్, శివ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎఫ్‌సీఎల్ కార్మికులకు చట్టబద్ధ హక్కులు కల్పించాలి

– ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఐఎఫ్‌టియు) పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కృష్ణ

గోదావరిఖని, మార్చి 17 (ప్రజా జ్యోతి) ఆర్ఎఫ్సిఎల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (ఐ ఎఫ్ టి యు)పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఐ .కృష్ణ డిమాండ్ చేశారు.ఆదివారం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు కార్మికుల సంఘం బ్రాంచి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ రామగుండం ఎరువుల కర్మాగారంలో సుమారు మూడు సంవత్సరాల నుండి కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని,కంపెనీలో కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఎరువుల ఉత్పత్తి చేస్తున్నారని, దేశంలోని రైతాంగానికి సప్లై చేస్తూ వందల కోట్ల రూపాయలు లాభాలు గడిస్తున్నారని, బ్యాగర్స్ అండ్ స్టిచ్చర్స్ కార్మికులకు ప్లాంట్ లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.ప్రభుత్వ జీవోల ప్రకారం కనీస వేతనాలు, చట్టబద్ధ హక్కులు అమలు కావడం లేదన్నారు. 26 రోజులు పని దొరకడం లేదని చేసిన పనికి సరైన వేతనాలు రావడం లేదని అవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఈ సమస్యలపై అనేకసార్లు కంపెనీ యాజమాన్యాలకు, కాంట్రాక్టర్లకు, లేబర్ అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోకుండా ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం, కాంట్రాక్టర్స్ కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం, కాంట్రాక్టర్స్ ఈ కార్మికుల సమస్యలను పట్టించుకోవాలని ,కార్మికులకు 26 రోజుల పని దినాలు కల్పించాలని ,కనీస వేతనాల జీవో లను మౌలిక సదుపాయాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.యాజమాన్యం కాంట్రాక్టర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని కార్మికులు సమ్మె చేయడానికైన సిద్ధంగా ఉన్నారని, జరగబోయే పరిణామాలకు యాజమాన్యం కాంట్రాక్టర్లే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ఆర్ ఎఫ్ సి ఎల్. ఐ ఎఫ్ టి యు బ్రాంచి నాయకులు అయిత శ్రావణ్, పయ్యావుల శ్రీకాంత్, మల్యాల సతీష్, సారం సంజీవ్, ఆకుల రాకేష్, నల్గొండ సతీష్, వెంగళ శ్రీనివాస్, తాడూరు శ్రీకాంత్,వేణు,బైరీ రాకేష్,ఆకుల రమేష్,పల్లె శ్రావణ్,మారం తిరుపతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

సిరిసిల్ల, మార్చి 17, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పరిధిలోని చంద్రంపేట 12వ వార్డు సీనియర్ నాయకులు, టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు రోడ్ల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు సుంకోజు రాజు, రోడ్ల గోపాల్ రెడ్డిలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలియజేశారు. అనంతరం కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 200 యూనిటీ వరకు కరెంటు బిల్లు, 500 రూపాయలకు సిలిండర్, మహిళలకు ఉచితంగా బస్సు, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంపు పథకాలను వంద రోజులలో అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలందరూ అభివృద్ధి చెందుతారని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నూనె శ్రీనివాస్ కత్తెరపాక ఎల్లయ్య తడక వెంకటేశం మ్యాన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భూ విషయంలో ఎంపీటీసీ కోడె అంతయ్య రిమాండ్

– సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

సిరిసిల్ల, మార్చి 17, (ప్రజాజ్యోతి): భూమి అక్రమ పట్టా చేసుకొని ఆక్రమించే ప్రయత్నం చేసి, కులం పేరుతో దూషించిన ఎంపీటీసీ కోడె అంతయ్యను రిమాండ్ చేసినట్లు సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. తంగళ్ళపల్లి మండలంలోని గట్టుపల్లి భీముని మహిళా పేరుతో ఉన్నటువంటి భూమిని ధరణి సమయంలో తంగలపల్లి ఎంపిటిసి కోడి అంతయ్య అనే వ్యక్తి తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకుని, భూమిని ఖాళీ చేయాలని భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, కులం పేరుతో దూషించాడని ఫిర్యాదురాలు భూమవై ఇచ్చిన ఫిర్యాదు మేరకు తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో అంతయ్య పై కేసు నమోదు చేసి, కోడి అంతయ్య రిమాండుకు తరలించినట్టు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఇలంటి చర్యలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని, ఎవరైనా బాధితులు ఉంటే పోలీసులు నేరుగా సంప్రదించాలని ఆయన కోరారు. భూ కబ్జాలకు సంబంధించిన సమస్యలపై, జిల్లాలో భూ కబ్జాలకు పాల్పడుతు ప్రజలని భయభ్రాంతులకు గురి చేస్తూ, డబ్బులు డిమాండ్ చేసే వారి నేర ప్రవృత్తిని ప్రజలు ధైర్యంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో,డిఎస్పీ కార్యాలయంలో లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేయవచ్చని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో జాతీయస్థాయిలో

బంగారు పతకం సాధించిన దళిత బిడ్డ శ్రీజ

మంథని. మార్చి 17 (ప్రజా జ్యోతి) హిమాచల్ ప్రదేశ్ లో శనివారం జరిగిన ఖే లో ఇండియా ఉమెన్స్ వెయిట్ లిఫ్టింగ్ లీగ్ నేషనల్స్ లో తెలంగాణ రాష్ట్రం పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి గ్రామానికి చెందిన పులి శ్రీజ బంగారు పతకం సాధించారు. పులి బ్రహ్మం – లక్ష్మి ల కనిష్ట పుత్రిక శ్రీజ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల మంథని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రీడాభిమానులు ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నారు. శ్రీజ స్వగ్రామం గంగాపురిలో ఆనందోత్సవాలు వెల్లి విరిశాయి.

మంథని - ముత్తారం రోడ్డుకు అడ్డంగా

పడిపోయిన చెట్టు రాకపోకలకు తీవ్ర అంతరాయం

మంథని మార్చి 17 (ప్రజా జ్యోతి) మంథని – ముత్తారం ప్రధాన రహదారి గుమ్మనూరు సమీపంలో ప్రధాన రహదారికి అడ్డంగా చెట్టు విరిగిపడిపోయింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు వాహనదారులకు తీవ్ర ఆటంకం కలుగుతున్నది. రోడ్డు పక్కన గల చెట్టుకు నిప్పు అంటుకొని విరిగిపడిపోయినట్లు తెలుస్తున్నది. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే చెట్టును తొలగించి రాకపోకలకు అంతరాయం జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచే టెన్త్ పరీక్షలు

– పరీక్ష సమయం తర్వాత 5 నిమిషాల వరకు విద్యార్థులకు అనుమతి

– ప్రైవేట్ స్కూల్లో యాజమాన్యాలు హాల్ టికెట్లు

ఇవ్వకుంటే నెట్ నుంచి నేరుగా డౌన్లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరుకావాలి: ఎంఈఓ

మంథని, మార్చి 17 (ప్రజా జ్యోతి) మంథని డివిజన్ కేంద్రంలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. మంథని డివిజన్ కేంద్రంలో జెడ్పి హెచ్ఎస్ బాలికల పాఠశాలలో 179 మంది, గురుకుల రెసిడెన్షియల్ లో 220 మంది, ప్రభుత్వ హై స్కూల్ బాలురులో 117 మంది విద్యార్థులు, మొత్తం 516 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష రాయనున్నారు. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం హాల్ టికెట్లు ఇవ్వని పక్షంలో నెట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు: ఎంఈఓ దాసరి లక్ష్మి ప్రైవేట్ స్కూల్స్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫీజులు చెల్లించలేదనే నెపంతో యాజమాన్యం హాల్ టికెట్ లు ఇవ్వని పక్షంలో నేరుగా నెట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని పరీక్షకు హాజరుకావాలని మండల ఎంఈఓ దాసరి లక్ష్మి తెలియజేశారు.

ఐదు నిమిషాల వరకు అవకాశం

పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 8:30 గంటలకల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని పరీక్షల విభాగం స్పష్టం చేసింది. 9: 30 పరీక్ష ప్రారంభమవుతుందని మరో ఐదు నిమిషాల వరకు విద్యార్థులను అనుమతిస్తామని తెలిపింది. ఆ తర్వాత అనుమతించబోరని తెలిపింది.

భూ విషయంలో బెదిరింపులకు పాల్పడితే చర్యలు తప్పవు

– వ్యక్తి అరెస్ట్, రిమాండ్ తరలింపు – వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి

వేములవాడ, మార్చి 17, (ప్రజాజ్యోతి): భూ విషయంలో బెదిరింపులకు పాల్పడ్డ సిరిసిల్లకు చెందిన రెడ్డవెని గోపి అనే వ్యక్తిని ఆదివారం రిమాండ్ చేసినట్లు వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకరారమ సిరిసిల్ల పట్టణానికి చెందిన రెడ్డవెని గోపి అనే వ్యక్తి వోతరికారి సాయిలు అనే వ్యక్తికి 2019 సంవత్సరంలో సంకేపల్లి శివారుల్లోని 43 గుంటల భూమిని అమ్ముతానని డబ్బులు తీసుకొని 23.1/2 గుంటల భూమిని మాత్రమే సాయిలుకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. మిగతా 19.1/2 గుంటలు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో, సాయిలు రెడ్డవెని గోపిని మిగిలిన భుమీ రిజిస్ట్రేషన్ చేయాలని లేదా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడుగడం జరిగింది. దీంతో రెడ్డవెని గోపి సాయిలుపై బెదిరింపులకు పాల్పడగా, వేములవాడ పోలీస్ స్టేషన్ లో సాయి పిర్యాదు చేశాడు. దీనిపై వేములవాడ పోలీసులు గోపిపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ డిఎస్పీ తెలిపారు. భూ కబ్జాలకు సంబంధించిన సమస్యలపై, జిల్లాలో భూ కబ్జాలకు పాల్పడుతు ప్రజలని బయభ్రాంతులకు గురి చేస్తూ డబ్బులు డిమాండ్ చేసే వారి నేర ప్రవృత్తిని ప్రజలు ధైర్యంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో, డిఎస్పీ కార్యాలయంలో లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేయవచ్చని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు.

ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

– నాగయ్యపల్లిలో కేక్ కట్ చేసి సంబరాలు

వేములవాడ, మార్చి 17, (ప్రజాజ్యోతి): వేములవాడ అర్బన్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను గ్రామ శాఖ అధ్యక్షులు కచ్చు పరశురాములు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఏనుగు మనోహర్ రెడ్డి భవిష్యత్తులో మంచి పేరు ప్రతిష్టలు,ఆయురారోగ్యాలతో జీవించాలని, ఆ రాజరాజేశ్వరస్వామి ఆశీస్సులు ఆయనపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ తంపుల సుమన్, టిఆర్ఎస్ యువ నాయకులు చెట్టిపల్లి నరేష్ పటేల్, చంద్రమౌళి, గోపు సంజీవ్, మ్యాకల తిరుపతి, గుంట బాలయ్య, గ్రామ యువకులు గుంట శ్రీను, మ్యాకల నాగరాజు, అనీల్, రొండి నవీన్, శెట్టిపల్లి నాగయ్య, సాయిల పరశురాములు, గుంట శ్రీరామ్, వేణు, గ్రామ ప్రజలు గుంట మల్లయ్య, బండి శంకరయ్య, శేట్టిపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజన్నకు జిల్లా అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీలేఖ ప్రత్యేక పూజలు

వేములవాడ, మార్చి 17, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజారాజేశ్వర స్వామిని ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీలేఖ దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ పరివేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు.

రాజన్న సేవలో వికలాంగుల, వృద్ధుల శాఖ సంచాలకులు బొడ్ల శైలజ

వేములవాడ, మార్చి 17, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర వికలాంగుల, వృద్ధుల శాఖ సంచాలకులు బొడ్ల శైలజ దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరము నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సీరిగిరి శ్రీరాములు శేషవస్త్రం అందించి, లడ్డు ప్రసాదం అందజేశారు.

బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

– రాజన్నకు ప్రత్యేక పూజలు, కేక్ కట్ చేసి సంబరాలు

వేములవాడ, మార్చి 17, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మనోహర్ రెడ్డి మిత్రమండలి సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడే ముక్కులు చెల్లించారు. మనోహర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం రాజన్న ఆలయం ముందు టపాసులు పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దీవెనలు నేను మనోహర్ రెడ్డి పై ఉండి, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో బాగుండాలని, రాజకీయంగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి ఆపద ఉన్న మంచి మనసుతో స్పందించే వ్యక్తి ఏనుగు మనోహర్ రెడ్డి అని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, మిత్రమండలి సభ్యులు, యూత్ నాయకులు, తదితరులు ఉన్నారు.

డబల్ రోడ్డు నిర్మించి, సెంట్రింగ్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

– జిల్లా సీపీఎం పార్టీ డిమాండ్

వేములవాడ, మార్చి 17, (ప్రజాజ్యోతి): వేములవాడ మున్సిపాలిటీలో విలీనమైన అయ్యోరుపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మించి, సెంట్రింగ్ లైటింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గ్రామాన్ని గత ప్రభుత్వం రోడ్ల విషయంలో పూర్తిగా విస్మరించిందని, వేములవాడ చుట్టుపక్కల కొనాయిపల్లి, నాంపల్లి రోడ్డు, శాత్రాజుపల్లి రోడ్డు బాగు చేసుకున్నారు కానీ అయ్యర్పల్లి గ్రామానికి వెళ్లే రోడ్డును గత ప్రభుత్వ పాలకులు చిన్నచూపు చూడడం వల్ల ఇక్కడున్న రైతాంగం, సామాన్య ప్రజానీకం, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు అధ్వాన స్థితిలో తయారైనందున నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ రోడ్డుపై దృష్టి కరించాలన్నారు. బడ్జెట్ లో నిధులు కేటాయించి, సాధ్యమైనంత త్వరలో డబల్ రోడ్డు నిర్మించి, మధ్యలో సెంట్రింగ్ లైట్స్ సిస్టం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్, రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మరి గ్రామస్తులు రాజు, మల్లయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి

– సోషల్ మీడియా కొ–ఆర్డినేటర్ గడ్డం మధుకర్‌కు సూచన

సిరిసిల్ల, మార్చి 17, (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ గా రెండవ సారి ఎన్నికైన గడ్డం మధుకర్ (చోటు) ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డిని మర్యాదా పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలను గడ్డం మధుకర్ శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలు గడ్డం మధుకర్ కు సూచించారు.

రైతుల ఖాతాల్లో రైతుబంధు వేయాలి

బూర్గంపహాడ్,,మార్చి17, ప్రజాజ్యోతి

ప్రభుత్వం ఏర్పాటు చేసి పంద రోజులు దాటిన రైతుబంధు వేయలేదని దీనితో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే రైతుబంధు ప్రభుత్వం రైతుల ఖాతాలో వేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నాయకులు డి పున్నం చంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే సమస్యలు తీరుతాయని గత పాలనకు చరమగీతం పాడి కొత్త ప్రభుత్వాన్ని ఎంచుకుంటే ఇప్పటివరకు రైతుల ఊసే లేదన్నారు. ఎకరం ఉన్నవారికి రైతుబంధు వేశారని,ఐదు ఎకరాలు, పది ఎకరాలకు అంటూ కాలయాపన చేస్తూ రైతుబంధు వేయలేదని వారన్నారు. బ్యాంక్ అధికారులు రైతులు తీసుకున్న రుణం తిరిగి కట్టమని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల వచ్చిన తుఫానులతో నష్టపోయిన రైతులు రుణాలు కట్టే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ఏదైతే ఉందో హామీ నిలబెట్టుకోవాలని రుణమాఫీ చేయాలన్నారు. గతంలో రైతులు ఇచ్చిన సబ్సిడీ ఏదైతే ఉందో సబ్సిడీ పరంగానే ఎరువులు, వ్యవసాయ సామాగ్రిని ఇవ్వాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించని యెడల దశల వారి పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి
పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు

బూర్గంపహాడ్,,మార్చి17, ప్రజాజ్యోతి

బూర్గం పహాడ్ మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

చేశారు. మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం 4పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 175 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 175 మంది విద్యార్థులు, టి ఎస్ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలు 170 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉప్పుసాళ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు150 మంది విద్యార్థులు అదే పాఠశాలలో పరీక్ష రాయనున్నారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య తెలిపారు. ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. 4 సూపరిండెంట్లు 4డి ఓ లు 36 మంది ఇన్విజిలేటర్లు ఆయా సెంటర్లలో సిట్టింగ్ స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు పర్యవేక్షించనున్నారని తెలియజేశారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు తెలంగాణ ప్రభుత్వం 5 నిమిషాలు ఆలస్యం అయినా అనుమతి ఇవ్వడంతో విద్యార్థులు కు 9:35 నిమిషాల వరకు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం..

సెంటర్ల వద్ద అత్యవసర వైద్య సేవలు, మంచినీటి సదుపాయం ఏర్పాటు
సెల్ ఫోన్లు, ఎలక్ట్రికల్ వస్తువులు తీసుకురావడం నిషేధం
పరీక్షా కేంద్రానికి వచ్చేందుకు అదనపు బస్సులు ఏర్పాటు
పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు..
విద్యార్థులు మంచి గ్రేడింగ్ ఉత్తీర్ణత సాధించాలి..
విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 17, ప్రజాజ్యోతి :

పదవ తరగతి విద్యార్థులు మీకు అభినందనలు అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం 10 వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపారు. సంవత్సర కాలం పాటు ఎంతో కృషి, పట్టుదలతో 10 తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారని, విద్యార్థి దశకు ఎంతో కీలక మైనటువంటి పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని ఆశీర్వదించారు. ఎలాంటి వత్తిడి, ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆమె సూచించారు. పరీక్ష రాసేనందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవడానికి అదనపు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యార్థులతో పాటు పర్యవేక్షణ అధికారులకు కూడా అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం ఉండేవిధంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. అత్యవసర వైద్య కేంద్రాలు, సురక్షిత మంచినీరు, నిరంతర విద్యుత్ సరఫరా తదితర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, మీరందరూ ఎలాంటి అక్రమాలకు, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా నిశ్చింతగా పరీక్షలు రాసి మంచి గ్రేడింగ్ తో ఉత్తీర్ణత సాధించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆకాంక్షించారు.

కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన కాపా సుధాకర్

తల్లాడ, మార్చి 16 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల

అధ్యక్షులు కాపా సుధాకర్ ఆదివారం ప్రారంభించారు. సత్యమార్గం సర్వీసెస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ కేంద్రాన్ని ఎంపీటీసీ చల్లా తిరుమలదేవితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేము రజిత, ఇమాంబి,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కటికి కిరణ్ కుమార్, మండల నాయకులు చల్లా నాగులు, కాపా మహేష్, జమాల్ శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.

పుచ్చ సాగుతో అధిక దిగుబడులు

-3నెలల్లో పంట చేతికి -పెట్టుబడి తక్కువ.. -దిగుబడి ఎక్కువ

-వేసవి తాపానికి ఎంతో శ్రేయస్కరం...!

ఇల్లందు, మార్చి 17, ప్రజాజ్యోతి:

ఎండాకాలం సమీపించడంతో బయటకు వెళితే ఎండ వేడిమి అధికంగా ఉంటుంది.. ఈ వేడిమితో అతి దాహం, చెమట ద్వారా ఖనిజ లవణాల లోపాలను

పుచ్చకాయ తగ్గిస్తుందని వైద్యులు తెలుపుతున్నారు.. ఇల్లందు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నలుపు, తెలుపు పుచ్చకాయల విక్రయాలు జరుగుతున్నాయి. కేజీల చొప్పున కాయలను బట్టి అమ్మకాలు జరుగుతున్నాయి. తెలుపు పుచ్చకాయ కేజీ రూ. 40, నలుపు పుచ్చకాయ కేజీ రూ. 50 చొప్పున అమ్ముతున్నారు. పుచ్చకాయలను ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ నుంచి రవాణా చేసుకోవడం

జరుగుతుంది. పుచ్చకాయల వలన ప్రజలు ఉపశమనం పొందవచ్చు. ఈకాయల సాగు రైతాంగానికి ఎక్కువ దిగుబడినిస్తూ పెట్టుబడి తక్కువగా ఉంటుందని, ఎక్కువ శ్రమ ఉండదని రైతులు పేర్కొంటున్నారు. 3నెలల్లో పంట చేతికి వస్తుండడంతో ఎక్కువ మంది రైతులు దీనిపై దృష్టి సారిస్తున్నారు. అతి తక్కువ కాలంలో చేతికి వచ్చే పంట పుచ్చకాయే. జ్వరంతో బాధపడుతున్న వారు పుచ్చకాయ రసంలో తేనే కలిపి సేవిస్తే శారీరక నీరసం తగ్గి శక్తినిస్తుంది. మలబద్ధకం ఉన్నవారు ప్రతిరోజూ పుచ్చకాయలను తింటే మలబద్ధకం అంతరించిపోతుంది. ఎండిపోయే పెదాలను తడిగా ఉంచుతుందని, పుచ్చకాయలో ఉన్నంత నీటి శాతం మరే ఇతర కాయ, పండ్లలో ఉండవు. మూత్ర విసర్జనలో మంట ఉన్నవారికి పుచ్చకాయ చక్కని ఔషధంగా పని చేస్తుంది. ఎండ వేడిమి ఉపశమనం పొందడానికి కొబ్బరి బొండాలు, చెరుకు రసాలను విక్రయించే వారు పెరిగిపోతున్నారు. నీరు ఎక్కువగా ఉండే పుచ్చకాయలో పొటాషియం, ఎలక్ట్రోరల్ వంటి పోషకాలు అధికంగా లభిస్తాయి. శరీరాన్ని చల్లబరుచుకోవడానికి ఈకాయ ఎంతగానో ఉపయోగపడుతుంది. పుచ్చకాయలో విటమిన్ బి అధికంగా ఉండడం వలన గుండెజబ్బులు వచ్చే అవకాశం ఉండదని వైద్యులు తెలుపుతున్నారు. పుచ్చగింజలను నీటిలో వేసి మరిగించి తేనీరుగా సేవించడం వలన కిడ్నీ సంబంధ వ్యాధులు దూరమవుతాయి. జ్ఞాపక శక్తి ఏకాగ్రత పెరగడానికి పుచ్చగింజలు ఎంతగానో దోహదపడుతాయని వైద్యులు పేర్కొంటున్నారు.

లోక్సభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలి :జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మార్చి 17 ప్రజా జ్యోతి.

భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ లోకసభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ కోరారు. ఆదివారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి జిల్లాలో సాధారణ లోకసభ ఎన్నికల నిర్వహణపై పాత్రికేయులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఓటరు జాబితా ప్రకారం 15 మార్చి నాటికి 16 లక్షల 23 వేల 814 మంది ఓటర్లు, 886 మంది సర్వీస్ ఓటర్లు, 222 ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నారని ఆయన అన్నారు. ఇందులో 10318 మంది 85 సంవత్సరాల వయస్సుకు పైబడిన వారు, 30389 మంది దివ్యాంగులు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరిలో కావాల్సిన వారికి ఫారం-12డి ద్వారా హోం ఓటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు.

జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 1083 లోకేషన్లలో, 1896 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. బఫర్, రిజర్వ్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నాటి నుండే జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం సువిధ యాప్ ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి., సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ. కమిటీ, వ్యయ పర్యవేక్షణ, తదితర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. నూతన జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు, సి - విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ స్థలాల్లో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని, ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సమాచారం అందించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల వరకు దరఖాస్తు చేసిన వారందరికీ ఎపిక్ కార్డులు అందజేశామని, 35837 ఎపిక్ కార్డులు పంపిణీ కి పోస్టల్ శాఖకు అందజేసినట్లు, 41013 ఎపిక్ కార్డులు ముద్రణకు వెండర్ దగ్గర ఉన్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 27 ఎంసిసి టీములు, 141 సెక్టార్ అధికారుల ను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. 50 వేల పైబడి నగదు కు ఆధారాలు వెంట వుండాలన్నారు. పెట్రోల్ బంక్, జ్యూవెల్లరి, షాపింగ్ మాల్ నుండి ప్రతిరోజూ నగదు తరలింపు, బ్యాంక్ డిపాజిట్ వివరాలు, డబ్బు రవాణా చేసే ఏజెంట్ వివరాలు అందజేస్తే, ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ట్రైనీ ఐపీఎస్ మౌనిక, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, బిజెపి పార్టీ ప్రతినిధి గంటేల విద్యాసాగర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ ప్రతినిధి ప్రకాష్, టిడిపి పార్టీ ప్రతినిధి రాజేశ్వరి, పాత్రికేయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా 2024 డైరీ ఆవిష్కరణ

ఖమ్మం మార్చి 17 ప్రజా జ్యోతి.

ఈ రోజు తెలంగాణ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా డైరీ- 2024 ఆవిష్కరణ

కార్యక్రమం జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ యూనియన్ ఆఫీస్ నందు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు టీజీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి మరియు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు %జీ%.పుష్పరాజ్ %ఒ%.రామకృష్ణ రాష్ట్ర బాధ్యులు వేల్పుల శ్రీనివాస్ వి నవీన్. వై సురేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది..

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ సంఘాలు విధివిధానాలు సభ్యుల కర్తవ్యాలు సంఘం ఆవశ్యకత తెలియజేస్తూ మనమందరం సంఘటితముగా ఉండాలి అని అప్పుడే మనము ఏదైనా సాధించగలుతమాని తెలియజేసినారు.. ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్ర అధ్యక్షులు నీ ఘనంగా సన్మానించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో %ఒ+హ%'%హ% అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్, ట్రెజరర్ శేష ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి శ్రీనివాస్ అదేవిధంగా నాగులపాటి శంకర్ వై సురేందర్ రెడ్డి నవీన్ కుమార్ నవీన్ కుమార్ మౌనిక భవాని దేవి రాధాకృష్ణ శంకరాచార్యులు నాగరాజు పుల్లారావు విజయ్ కుమారి విజయలక్ష్మి ప్రమీల ఎం సతీష్ జాన్ పాటిల్ జాన్ పాటిల్ జయ ప్రకాష్ యశోద తదితర గజిటెడ్ అధికారులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

వారసత్వ భూమిని అక్రమంగా విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విలేకరుల సమావేశంలో బాధితుడు సిద్ధి శ్రీనివాసరావు :

ఖమ్మం మార్చి 17 ప్రజా జ్యోతి.

తాతతండ్రుల నాటి నుండి వారసత్వంగా వస్తూ హద్దులు ఏర్పరచుకున్నటువంటి 07-28 ఎకరాల పట్టాభూమి పాస్ బుక్ లోకి ఎక్కింది. ఇంకా హద్దులు కలిగి స్వాధీనంలో ఉన్న 33 కుంటల భూమి పాస్ బుక్ లోకి ఎంటర్ కాలేదని, తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయించి ఇతరులకు విక్రయించిన మొరిమేకల వెంకటనారాయణపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం అర్బన్ మండలం, కొత్తగూడెం గ్రామం, 14వ డివిజన్ కు చెందిన సిద్ధి శ్రీనివాసరావు అధికారులను వేడుకున్నాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిద్ధి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఖమ్మం అర్బన్ మండలం, కొత్తగూడెం గ్రామం, ధంసలాపురం పరిధిలోని మా తాత తండ్రుల నుండి వారసత్వంగా వస్తున్నటువంటి సర్వే నెంబర్ 230లో ఎ. 07-28 కుంటల పట్టాభూమి ఉన్నది.

సరిహద్దులు కలిగి స్వాధీనంలో ఉన్నటువంటి 33 కుంటల భూమి పాస్ బుక్ లోకి ఎక్కని కారణంగా ఆ భూమిని కబ్జా చేసేందుకు మొరిమేకల వెంకటనారాయణ తప్పుడు దృపత్రాలతో మండల అధికారులను తప్పుదోవ పట్టించి, ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేయించాడని ఆరోపించారు. ఇట్టి విషయమై వారిపై కేసు నమోదు అయ్యిందన్నారు. వారి ద్వారా నాకు ప్రాణహాని ఉంది అనుక్షణం భయపడుతున్నామన్నారు. మా దగ్గర ఉన్న వారసత్వ భూపత్రాలను పరిశీలించి, అట్టి భూమిని సర్వే చేయించి, మాకు న్యాయం చేయాలని సిద్ధి శ్రీనివాసరావు జిల్లా అధికారులను వేడుకున్నాడు.

ప్రభుత్వానికి దన్నుగా నిలిచిన ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.

బకాయిపడ్డ డిఏ విడుదల చేయాలి- ఫిట్మెంట్ పెంచాలి : ఏఐటియుసి రాష్ట్ర నాయకులు విఎస్ బోస్ :

ఖమ్మం మార్చి 17 ప్రజా జ్యోతి.

ఖమ్మం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు దన్నుగా నిలిచారని మూడు నెలల్లో 22 కోట్ల మందిని గమ్య స్థానాలకు చేర్చారని ఏఐటియుసి రాష్ట్ర నాయకులు విఎస్ బోస్ తెలిపారు. ప్రభుత్వానికి దన్నుగా నిలిచిన కార్మికుల పట్ల ఫిట్మెంట్, హెచ్ఎస్ఏ బకాయిపడ్డ డిఏ చెల్లింపులలో వివక్ష తగదని ఆయన అన్నారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలలో భాగంగా రెండవ రోజు ఆదివారం ఎస్. బాబు అధ్యక్షతన జరిగిన మహాసభలో బోస్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ అపాయింట్మెంట్ డేట్ ఫిక్స్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30 శాతం ఫిట్మెంట్ ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు కేవలం 21 శాతం ఫిట్మెంట్ ఇవ్వడం -శోచనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ కార్మికులకు ఫిట్మెంట్ ఇవ్వాలన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన తర్వాత కార్మికులకు పని భారం విపరీతంగా

పెరిగిందని సిబ్బంది. బస్సుల సంఖ్యను పెంచకుండానే ప్రయాణికుల సంఖ్య రెండు రేట్లు పెరిగిందని ఇది కార్మికుల -పట్ల శాపంగా మారి విధి నిర్వహణ ప్రాణ సంకటంగా మారిందన్నారు. ఓవర్ లోడ్తో పాటు సమయపాలన -లోపించిందని ఏ బస్సు ఎప్పుడు గమ్య స్థానం చేరుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏ రంగంలోనైనా పోరాడేది కార్మికులకు అండగా నిలిచేది ఏఐటియుసి అనుబంధ సంఘాలేనని సింగరేణి, ఆర్టీసీ, బ్యాంకింగ్, బిఎస్ఎన్ఎల్ సహా ప్రభుత్వ రంగ సంస్థల్లో ఏఐటియుసి పోరాటాలు చారిత్రాత్మకమన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికు -వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని కార్మిక చట్టాలను సవరించిందని ఆయన తెలిపారు. కార్మిక పోరాటాలకు తలొగ్గి చట్ట అమలును తాత్కాలికంగా వాయిదా వేసింది కానీ లేకపోతే భారతీయ న్యాయ సంహిత చట్టం డ్రైవర్ల - పాలిట శాపంగా మారేదని, భవిష్యత్తులో ఏ డ్రైవర్ కూడా తన వృత్తిని కొనసాగించలేని పరిస్థితి ఏర్పడేదన్నారు. -అధికారం కోల్పోయాక బిఆర్ఎస్కు కార్మికులు, కార్మిక చట్టాలు గుర్తుకు వస్తున్నాయని అంతకు ముందు కార్మిక సంఘాలంటేనే మండిపడ్డ నేతలకు ఇప్పుడు గుర్తుకు రావడం శోచనీయమన్నారు. మహాసభలలో 21 తీర్మానాలపై ప్రతినిధులు చర్చించి ఆమోదించారు. తీర్మానాల అమలుకు సంబంధించి తొలుత ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని పరిష్కారం కాని పక్షంలో ఆందోళన బాట పట్టాలని తీర్మానించారు. రెండవ రోజు మహాసభలలో యూనియన్ సీనియర్ నాయకులు కె. పద్మాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, ఏఐటియుసి నాయకులు -నర్

కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యం..

కూకట్ పల్లి, మార్చి 17 (ప్రజా జ్యోతి) :
కమ్మ సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుక బడిన పేద మధ్యతరగతుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆదివారం మియపూర్ డివిజన్ అల్విన్ కాలనీ చౌరస్తా నందు శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు మనెపల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, శేరిలింగంపల్లి

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, నియోజకవర్గ నాయకులు,ప్రజలతో కలిసి తెలుగు ప్రజల ఆరాధ్యదైవం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కేబినెట్ మంత్రివర్గ సమావేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డల కోసం 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఈరోజు కమ్మ కార్పొరేషన్ కు ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం అని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్, నాయకులు ఇలియస్ షరీఫ్,నాగేశ్వరరావు, కావూరి ప్రసాద్, కొతారి వెంకటేష్, సత్యనారాయణ, డివి ప్రసాద్, రాజేష్,ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ గౌడ్, శేఖర్, సాయి, శ్రీకాంత్, రాంబాబు, వీరంజనేయులు, సాంబశివరావు, పోలిన సుబ్బా రావు చౌదరి, సుంకావల్లి భగవాన్, శ్రీకాంత్, పట్వారీ శశికాంత్, మాజర్, బ్రమయ్య, శ్రీనివాసరావు, రవి, అమర్, కె.ఎల్ నారాయణ, వేమూరి సాంబశివరావు, రవి కుమార్, నాయుడు, శ్రీను, వెంకట్ రెడ్డి, లోకేశ్వ రావు, వెంకట్ రెడ్డి, అశోక్,నరేష్, మహిళలు పార్వతి, శాంతా తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కారోబార్ బిల్ కలెక్టర్ ల సమావేశంలో జిల్లా అధ్యక్షులు దాసరి చెన్నారావు డిమాండ్

ముదిగొండ మార్చి 17 (ప్రజా జ్యోతి)
గ్రామపంచాయతీలలో పని చేస్తున్న కారోబార్ బిల్ కలెక్టర్ లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్,బిల్

కలెక్టర్ ల సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి చెన్నారావు ప్రభుత్వం డిమాండ్ చేశారు.మండలపరిధిలో చిరుమర్రి రైతు వేదికలో గ్రామపంచాయతీ కారోబార్,బిల్ కలెక్టర్ ల సమావేశం ఆదివారం జరిగింది.ఈసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవో నెంబర్ 51 ను తొలగించి,జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. అనంతరం కారోబార్,బిల్ కలెక్టర్ ల నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.
నూతన మండల కమిటీ ఎన్నిక.
ముదిగొండ మండల కారోబార్,బిల్ కలెక్టర్ ల సంఘం మండల నూతన అధ్యక్షులుగా పల్లపాటి శ్రీకాంత్(చిరుమర్రి),ప్రధాన కార్యదర్శిగా బంక నాగరాజు (వెంకటాపురం) ఉపాధ్యక్షులుగా నెల్లూరి ప్రదీప్ కుమార్ (అమ్మపేట), కోశాధికారిగా జిల్లా నాగరాజు (ముత్తారం),గౌరవ అధ్యక్షులుగా జాల రామయ్య(కమలాపురం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా కారోబార్,బిల్ కలెక్టర్ ల సంఘం మండల అధ్యక్షుకార్యదర్శి ఎన్నికైన పల్లపాటి శ్రీకాంత్,బంక నాగరాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పని చేస్తున్న బిల్ కలెక్టర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని,బిల్ కలెక్టర్ లను,పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

లోక్ సభ ఎన్నికల్లో... -అవినీతి,హింస నిర్మూలనకు పాత్రికేయులు కృషి చేయాలి

-పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ ఆనంద బోస్
-కోల్ కతాలో ప్రారంభమై ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు.

హైదరాబాద్ మార్చి 17, (ప్రజా జ్యోతి)
లోక్ సభ ఎన్నికల్లో జర్నలిస్టులు బాధ్యతగా వ్యవహరించి, అవినీతి, హింసలను అరికట్టేందుకు కృషి చేయాలని పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సీవీ ఆనంద బోస్ పిలుపునిచ్చారు. మీడియా వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం

నిలబడిందని, రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు, అవినీతి నిర్మూలనకు పాత్రికేయులు మరింత కృషి చేయాలని కోరారు. ఆదివారం కోల్ కతా లోని ఇండీ స్మార్ట్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో రెండు రోజుల ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) వర్కింగ్ కమిటీ సమావేశాలు, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశాలను గవర్నర్ ఆనంద బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా పీపుల్స్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాగా ప్రజల పక్షాన నిలబడిందని అభివర్ణించారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ జనరల్ బలరాం సింగ్ దహియా, ఇందుకాంత్ దీక్షిత్, ఎన్ యుజే శర్మ సాహు,ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం(తెలంగాణ), వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, తెలంగాణ ప్రతినిధులు కుడితాడు బాపురావు, బండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రతినిధులు గవర్నర్ ఆనంద బోస్ ను సన్మానించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన తాడిపోయిన రామస్వామి

శేరిలింగంపల్లి,మార్చ్17 (ప్రజాజ్యోతి):
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని చందానగర్ డివిజన్ పరిధిలో గల సరస్వతీ విద్యా మందిర్ నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎం.వి.ఆర్ గ్రూపు సంయుక్తంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మి (హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ) మూలా వెంకటేష్ గౌడ్ (ఛైర్మన్ ఎం వి ఆర్ గ్రూపు) విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షత వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ శేకిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలోని 40 కాలనీలలో మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించి, ప్రతి కాలనీలో మూడు రకాల క్రీడలు నిర్వహించి,ప్రతి పోటీలో ప్రథమ, ద్వితీయ బహుమతులు చొప్పున ప్రతి కాలనీకి 6 బహుమతులు అందజేయడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా శేకిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో

గల 80 మంది మహిళా నాయకురాళ్ళను శాలువా,బహుమతితో ముఖ్య అతిథులు సత్కరించారు. తదనంతరం ఆచార్య విజయలక్ష్మి ప్రసంగిస్తూ ఎదుగుతున్న మహిళా ప్రపంచాన్ని వేనోళ్ల కొనియాడారు. కాలానుగుణంగా స్త్రీ సమూహంలో

చైతన్యం కన్పిస్తుంది.అబల అనే అర్థానికి సబల అనే అర్థానికి మధ్యస్తంగా నేటి స్త్రీ తనను తాను నిర్మించుకుంటుంది. ఉద్యోగరంగంలోను, వ్యాపార రంగంలోను,పారిశ్రామిక రంగంలోను,రాజకీయ రంగంలోను తన శక్తి సామర్థ్యాలను నిర్భయంగా ప్రదర్శించుకో గలుగుతుంది. అయినప్పటికీ మహిళలపై జరుగుతున్న అకృత్యాలు అన్నీ ఇన్నీ కావు.ప్రతిరోజు న్యూస్ లో ఇదే గోల.ఒక పక్క ఎదుగుదల మరోపక్క దిగుదల స్త్రీలు స్వయం శక్తులుగా ఎదుగుతూ సమాజం దర్శనం చేస్తూ సమస్యలకు పరిష్కారాలను వెతుక్కోవాలి అని తెలియజేశారు.ఈ సంవత్సరం మహిళా దినోత్సవంకై యునెస్కో వారు మహిళల్లో పెట్టుబడి పురోగతిని వేగవంతం చేయండి అన్న నినాదంతో 2004 మహిళా దినోత్సవాలను ప్రారంభించిందని ప్రసంగించారు.వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ స్త్రీలలో ఇంకా వెనుకబాటుతనం ఉందని దానిని అధిగమించాలని, స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని,స్త్రీల అక్షరాస్యత ఇంకా ఎక్కువ కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గొట్టిముక్కల బ్రహ్మానందం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీమతులు విజయలక్ష్మి, వరలక్ష్మి,సుభద్ర, కల్పన, అమ్మయ్య చౌదరి, వెంకటేశ్వర్లు,పాలం శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీకి చేవెళ్ల పార్లమెంట్ స్థానం గ్యారంటీ

- చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిజెపికి పోటీ లేదు
- బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- చరిత్ర హీనులకు ఓటు వెయ్యొద్దు
- రంజిత్ రెడ్డి అంటేనే దాన స్కాం భూకుంభకోణం గుడ్ల కుంభకోణం
- దేశ నిర్మాణంలో మోడీ నాయకత్వంలో అందరూ భాగ్యస్వాములు కావాలి
- మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం

చేవెళ్ల లో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

చేవెళ్ల మార్చి 17(ప్రజా జ్యోతి):
చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిజెపి పార్టీ గెలుపు తథ్యం అని చేవెళ్ల బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో సి హెచ్ ఆర్ గార్డెన్ లో చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన చేవెళ్ల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... దేశ ప్రజల గుండెల్లో మోడి ఉన్నారన్నారు. దేశ ఔన్నత్యాన్ని పెంచిన నాయకుడు మోడీ అని దేశంలో ప్రపంచంలోనే ఆయన తిరుగులేని లీడర్ అని అన్నారు.చేవెళ్లలో అత్యధిక మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్లలో

బిజెపికి పోటీ లేదన్నారు. రాష్ట్రంలో చేవెళ్ల పార్లమెంట్ బిజెపికి మల్కాజ్గిరి పార్లమెంట్ కి మధ్య పోటీ జరుగుతుందన్నారు. చేవెళ్లలో బిజెపి కార్యకర్తలు సమిష్టి కృషితో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బూత్ అధ్యక్షులు ప్రజలతో ఓటు వేయించడంలో పోటీ పడాలన్నారు. బిజెపి కార్యకర్తలకు తోడుగా మేమందరం ఉన్నామని అన్నారు. గత ప్రభుత్వం సీతారాంపూర్ లో 1400 ఎకరాల రాముని భూమిని కార్పొరేట్లకు అమ్మేసిందన్నారు. బిజెపి పార్టీ మైనారిటీలకు వ్యతిరేక కాదని మైనార్టీలకు పెద్దపీట వేసింది బిజెపి పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ ఎంఐఎంకు ముస్లింలకు భయపడుతుందన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బిజెపి జెండా ఎగురవేస్తామని కార్యకర్తలు అంతా కలిసికట్టుగా బిజెపిని గెలిపించాలని కోరారు. 1000 కోట్ల హైదరాబాద్ బీజాపూర్ హైవే మంజూరుకు కృషి చేసింది నేనే అన్నారు. కానీ గత ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంలో విఫలం చెందారన్నారు. శంకర్పల్లి కి ఎంఎంటిఎస్ తెస్తానని మాట ఇచ్చారు. పార్లమెంట్ స్థానంలో గెలిచిన ఓడిన చెవెళ్లలోనే ఉంటానని ప్రజలకు సేవ చేస్తానని అన్నారు.
మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ... మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి చేవెళ్లలో స్థానిక నాయకులను వాడుకొని భూములు కొన్నాడు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి స్థానికుడని జిల్లా ఏర్పాటులో వాళ్ల తాత కొండా వెంకట రంగారెడ్డి ఎంతో పోరాటం చేశారన్నారు. వాళ్ల తాత పోరాట ఫలితంగా జిల్లా ఏర్పడిందని ఆ జిల్లాకు వాళ్ళ తాత పేరు రంగారెడ్డి జిల్లా గా పచ్చిందన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి జె కె ఎమ్ ఆర్, కె.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ స్కూల్ శానిటేషన్ ట్రక్కు ఏర్పాటు చేసి పార్లమెంట్ లో అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ క్లీనింగ్ ప్రక్రియను చేపడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో యువతను దృష్టిలో పెట్టుకుని స్పోర్ట్స్ క్లబ్లో ఏర్పాటు చేశారన్నారు. నా ఆఖరి రక్తం బొట్టు ఉన్నంతవరకు చేవెళ్లగడ్డకు సేవ చేస్తానని రత్నం అన్నారు. దేశం కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న మోడీ నెత్రుత్వంలో బిజెపి పార్టీలోనే కొనసాగుతాను అన్నారు. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి అబద్ధాలకు కొరత లేదన్నారు. హైదరాబాద్ బీజాపూర్ రోడ్డు చేస్తున్నామని ఇప్పటికీ కాలేదు అన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి గ్రామాలలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. దేశ నిర్మాణంలో మోడీ నాయకత్వంలో అందరం భాగ్య స్వాములు కావాలన్నారు. రంజిత్ రెడ్డి అంటేనే ధన స్కాం భూకబ్జాలు గుడ్ల కుంభకోణం ఇలా అనేక అక్రమాలు చేశారన్నారు. మళ్లీ చేవెళ్ల పార్లమెంటుకు నిలబడతానని చేవెళ్ల పార్లమెంటుకు ఏం చేశావో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు చరిత్రహీనులకు ఓటు వేయొద్దన్నారు. చేవెళ్ల గడ్డపై కాషాయ జండా ఎగర వెయ్యాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంజర్ల ప్రకాష్, చేవెళ్ల ఎంపీపీ మల్గారి రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అంజన్ కుమార్ గౌడ్, జ్ఞానేశ్వర్, చేవెళ్ల మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ మాణిక్య రెడ్డి, నాగార్జున రెడ్డి, కిరణ్, మధుసూదన్ రెడ్డి, విజయవయ్య మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ, జిల్లా నాయకులు నితీష్ రెడ్డి, బండారు శేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, ఓబిసి మండల అధ్యక్షుడు శ్రీనివాస్, రాజు, కృష్ణమోహన్, చేవెళ్ల నియోజకవర్గం బిజెపి నాయకులు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు ప్రశ్నించినప్పుడే మెరుగైన సమాజం

50మందికి ఉమెన్ ఎంఫవర్ మెంట్ అవార్డులు బహుకరణ

సేవ్ ద గర్ల్ చైల్డ్, ముందడుగు పౌండేషన్ ఆధ్వర్యంలో మహిళ లకు సత్కారం

హైదరాబాద్ మార్చి 17, (ప్రజా జ్యోతి)
సమాజంలో వివిధ రంగాల్లో ప నిచేస్తూ, తమకంటూ ఒక ప్ర త్యేక గుర్తింపుతో ముందుకు న డుస్తూ, ఎంతోమంది నేటి తరం మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తు న్న తెలంగాణకు చెందిన 50 మంది మహిళలను సేవ్ ద గ ర్ల్ చైల్డ్, ముందడుగు పౌండే షన్ సంయుక్తంగా అదివారం హరిత

ప్లాజాలో జరిగిన కార్య క్రమంలో ఎంపవర్డ్ ఉమెన్ అ వార్డ్స్ -2024 పేరుతో సత్క రించారు.
మాజీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ %డ% రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా, చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకు మార్ గౌడ్, ప్రముఖ సంగీత ద ర్శకులు ఆర్పీ పట్నాయక్, ముందడుగు పౌండేషన్ పౌండ ర్ రాజేంద్ర, సలహదారులు క ళింగకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాషిణీ, ముందడుగు డైరెక్ట ర్ జయరాం మహిళమణులను అవార్డులతో ఘనంగా సత్కరిం చారు.
ఈ కార్యక్రమంలో కొమ టి రమేశ్ బాబు, బత్తిని రాజేశ్, వరికుప్పల గంగాధర్, కొక్కుల ప్రశాంత్, నూలి గుప్తా, హరి ప్ర కాశ్, హరి, లక్ష్మికళ, గీత తది తరులు పాల్గొన్నారు. స్వాతి శర్మ, జర్నలిస్టు దక్కన్ క్రానికల్, రేష్మి చక్రర్తి జర్నలిస్టు న్యూ ఇండియన్ ఎక్స్ ప్రెస్, హేమ జర్నలిస్టు ఎబిఎన్, మానిక రెడ్డి జర్నలిస్టు వి6, శ్రద్దా విజయలక్ష్మి జర్నలిస్టు హిందీ మిలాప్, ఆస్కరి జఫ్ఫర్ జర్న లిస్టు ద హన్స్ ఇండియా, రేష్మి ఎఆర్ జర్నలిస్టు దక్కన్ క్రాని కల్, శిఖా దుగ్గల్ జర్నలిస్టు ది పయనీర్, నేహా

సోని జర్నలి స్టు, అన్నపూర్ణ గాడెపల్లి లైఫ్ స్కిల్స్ ట్రైనర్, సత్య శ్రీ గుప్తా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, నూలి వనిత గుప్తా డిజైనర్, జ్యోతి ర్మయి జంధ్యం, అరుణ్మయి జం ధ్యం, అమీనా నిలోఫర్ హుస్సే న్, తమ్మ తేజస్విని జర్నలిస్టు 10టివి, కిరణ్మయి వరిగొండ, డెబి డెబ్రో మోడల్ యాక్టర్, నేహా అడ్వకేట్, లోరా యాక్టర్, ఆర్తి అడ్కె, నిఖిని వర్మ, ట్రైబల్ అక్టివిస్ట్, కృష్ణవేణి కల్చరల్ టీ చర్, హిమబిందు ఉడుతనేని ఆర్జే, పద్మతేజ కేక్ మేకర్, భార తీ రెడ్డి మహిళ రైతు, హేమ న ళిని అర్టిస్ట్, నిర్మల హరిప్రియ దేవదాసీ యోగ ట్రైనర్, స్వాతి బుస్స, సౌజన్య నల్ల ఎంటర్ ప్రూనర్, దీపికాదేవి తుర్రం, రా ధిక పులి, పిడమర్తి స్నిగ్ధ ఇతర రంగాలకు చెందిన అవార్డు గ్రహీ తలు పాల్గొన్నారు.

నాలుగో వార్డులో శిథిలావస్థకు చేరుకున్న మురికి కాలువలు

మురుగునీటితో నిండిన కాలువలను చూపిస్తున్న సిపిఎం నాయకులు.

ఆలేరు, మార్చి 17,(ప్రజా జ్యోతి):
నాలుగు సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన ఆలేరు పట్టణంలో పలు వార్డులలో అండర్ డ్రైనేజీ పూర్తిస్థాయిలో నిర్మించకపోవడంతో మురికినీటి కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్ అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని పలు వార్డులలో నెలకొన్న ప్రజా సమస్యల కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాలుగో వార్డులోని పలు వార్డులలో మురుగునీటి వ్యవస్థను పరిశీలించారు. సుభాష్ నగర్ కాలనీ నుండి మహాలక్ష్మి రైస్ ద్వారా శివాలయం వరకు ఉన్న మురికి కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో దుర్వాసనతో ప్రజలు అసౌకర్యానికి గురి అవుతున్నారని, మురికి కాలువలో పూడిక తీయకపోవడంతో నీరు నిల్వ ఉండి దోమలకు ఆవాసంగా మారి ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్నాయని, రోడ్డు మీదికి మురికి నీరు వ్యాపించి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారుతున్న మున్సిపాల్ సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. 20 సంవత్సరాల క్రితం నిర్మించిన మురుగునీటి వ్యవస్థ సక్రమంగా నిర్వహణ చేయకపోవడంతో కాలువలు శిథిలావస్థకు చేరుకొని కూలిపోతున్నాయని అన్నారు. ఈ విషయంలో మున్సిపల్ పాలకవర్గం ప్రజల సమస్యలు పట్టించుకోక రియల్ ఎస్టేట్, పంచాయతీలు చెబుతూ ప్రజలకు అందుబాటులో ఉండక, ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించక

నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు సుభాష్ నగర్ లో వెనుకబడిన తరగతులకు చెందినవారు, దళితులు నివసించడంతో దీన్ని పాలకవర్గం నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇటీవల నూతనంగా వెలసిన రియల్ ఎస్టేట్ వెంచర్లలో ప్లాట్లు చేయకమునుపే సిసి రోడ్లు, మురికి కాలువలు నిర్మిస్తున్నారని వెనుకబడిన వర్గాలు నివసిస్తున్న కాలనీలలో కాలువలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఇటీవల మున్సిపల్ అధికారులు ఇంటి టాక్స్ ల కోసం కాలనీలకు వస్తే మురుగ కాలువ నిర్వహణ గురించి ప్రశ్నిస్తే ట్యాక్సు చెల్లించకపోతే ఇంటిలోని వస్తువులను తీసుకువెళ్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. ప్రజలకు అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పించి, ప్రజలతో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు తీరు మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. యుద్ధ ప్రాతిపదికన మహాలక్ష్మి రైస్ మిల్, సుభాష్ నగర్, శివాలయం వరకు ఉన్న మురికి కాలువ ను యుద్ధ ప్రాతిపదికన అండర్ గ్రౌండ్ గా నిర్మించాలని, ఈ విషయంలో పాలకవర్గం నిర్లక్ష్యం వహిస్తే ప్రజల సమస్యలపై జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మొరిగాడి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జూకంటి పౌలు, తాళ్లపల్లి గణేష్, చింతల నాగరాజు, బోనగిరి గణేష్, మొగిలి పాక కృష్ణ, దండు నాగరాజు, బొడ్డు కుమార్, బొడ్డు శివ, వినోద్, చింతల చింటూ, మొగిలి పాక నరసింహులు, విజయేందర్, నరసింహులు, ముక్క నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా మల్లన్న కళ్యాణం

జనగామ, మార్చి 17, (ప్రజా జ్యోతి)
జనగామ జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని నాగారం

గ్రామంలో ఘనంగా మల్లన్న, రేణుక ఎల్లమ్మల కళ్యాణం జరిగింది. ఒగ్గు కథలతో, డప్పు సప్పుళ్ళతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. గ్రామంలోని మోటికె శ్రీశైలం కురుమ ఇంట్లో నిర్వహించిన ఈ దేవుని పట్నాలకు గ్రామప్రజలు, కుల పెద్దలు, బంధు మిత్రులు పెద్ద ఎత్తున విచ్చేసి దేవుని కళ్యాణాన్ని కన్నుల పండుగగా వీక్షించారు.

గోల్డెన్ బేకరీ ని ప్రారంభించిన దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్

కొండ మల్లేపల్లి మార్చి 17 ప్రజా జ్యోతి:
కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో హైదరాబాదు రోడ్డులో ఉడిపి హోటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డెన్ బేకరి నీ స్థానిక ప్రజా ప్రతినిదులు మరియు నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు.ఈ

సందర్భంగా దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణంలో చక్కటి నాణ్యతతో కూడిన బేకరి పెట్టడం చాలా సంతోషంగా ఉందని ఈ బేకరినీ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించడం సంతోషంగా ఉందనీ వ్యాపార అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, టీపీసీసీ నాయకులు సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్, మాజీ సర్పంచ్ లు అందుగుల ముత్యాలు, రవి నాయక్ మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, కైసర్ ఖాన్,కోట్ల జగదీష్, వరికుప్పల శ్రీను, నీలం శ్రీను, మధు నాయక్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు ఎండీ ఖదీర్,యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు, అంబేద్కర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967